ఆంధ్రజ్యోతి
కర్నూలు
ఆదివారం 6 ఆగస్టు 2017
16
ఆదివారం ప్రత్యేకం
Sunday Special



కేఎంసీ ఫస్ట్ బ్యాచ్ స్నేహితులు

60 వసంతాల స్నేహం

- వైద్య కళాశాల చరిత్రతో పెనవేసుకున్న మైత్రీబంధం
- ఇప్పటికీ వారంలో మూడు రోజులు కలవాల్సిందే
- కేఎంసీ తొలి బ్యాచ్ వైద్య విద్యార్థుల స్నేహ పరిమళం
- నేడు స్నేహ దినోత్సవం

హంద్రీ పరవళ్లలో ఈదులాడారు. గట్టున ఇసుక తిన్నెల్లో చదువుకున్నారు. క్లాసులు ఎగ్గొట్టి చాంద్, విక్టరీ, సాయిబాబా, రాధాకృష్ణ థియేటర్లలో అభిమాన కథానాయకులు ఎన్టీయార్, ఏఎన్నార్ సినిమాలు చూశారు. పరీక్షలు దగ్గర పడే కొద్దీ పోటీ పడి రాత్రిళ్లు నిద్రపోకుండా చదివారు. ఇలా చెబుతూ పోతే ఎన్నో. ఇప్పటికీ తాజా అనుభవాలు. వారిది స్నేహం చుట్టూ అల్లుకున్న జీవితం. అరవై వసంతాలు దాటినా జీవితమంతా ఆవరించిన స్నేహం. అది స్నేహం గొప్పదనం. కర్నూలు మెడికల్ కళాశాల తొలి బ్యాచ్ విద్యార్థుల స్నేహం ఇప్పటికీ శ్రావణ పున్నమి వెలుగులు విరజిమ్ముతోంది. 1957లో ఈ కళాశాల ఏర్పడింది. ఎక్కడెక్కడి నుంచో వీళ్లు ఇక్కడికి వచ్చారు. వారిని స్నేహం ఒక్కటి చేసింది. వృద్ధాప్యంలో కూడా మురిపెంగా ఆనాటి ముచ్చట్లు, స్నేహాలు గుర్తు చేసుకుంటున్నారు. జీవితపు తొలి రోజుల జ్ఞాపకాలను పదిలంగా దాచుకున్నారు. స్నేహ దినోత్సవం పురస్కరించుకుని కేఎంసీ తొలి బ్యాచ్ విద్యార్థుల అనుభూతులు ఈ వారం ప్రత్యేకం.. 9

సామాజిక సమీక'రణం'

నంద్యాల ఉప ఎన్నిక అధికార, ప్రతిపక్షాలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారింది. 2019 ఎన్నికల విజయానికి ఇది ట్రయల్‌గా భావిస్తున్న టీడీపీ, వైసీపీ నాయకులు నంద్యాలలో గెలిచేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఎవరి వ్యూహాలు వారు పన్నుతున్నారు. ఇందులో భాగంగా సామాజికవర్గాల పరంగా ఓటర్ల సంఖ్య, వారి సమస్యలు, కోర్కెల జాబితాను తయారుచేసుకుని తమవైపు తిప్పుకునేందుకు యత్నిస్తున్నారు. ఏఏ సామజికవర్గ ఓటర్లు ఎంతమంది ఉన్నారు..? వారు ఎటువైపు మొగ్గు చూపుతున్నారు..? అందుకు కారణాలు ఏమిటి..? ఏం చేస్తే తమవైపు వస్తారు..? అన్న అంశాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. రోజూ అర్ధరాత్రిదాకా ఎన్నికల వ్యూహాల్లో నిమగ్నమౌతున్నారు. ప్రణాళిక ప్రకారం ఆయా సామాజికవర్గాల నాయకులను కలిసి ఎంతటి హామీ ఇచ్చేందుకైనా సిద్ధపడుతున్నారు. 7

- కుల, మత పరంగా ఓట్ల వేటలో పార్టీలు
- అడిగిన క్షణమే కోర్కెలు తీరుస్తున్న వైనం
- ఎన్నికల నిఘాకు దొరక్కుండా వ్యూహాలు
- ఉప సమరంలో గెలుపే లక్ష్యంగా పావులు

ముగిసిన నామినేషన్ల పర్వం 7





కర్నూలులో రకుల్

సినీ హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ శనివారం నగరంలో సందడి చేశారు. బిగ్-సి షోరూం ప్రారంభోత్సవానికి ఆమె హాజరయ్యారు. ఆమెను చూడడానికి అభిమానులు ఎగబడ్డారు.



కాంగ్రెస్ భారీ ర్యాలీ



కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

ప్రత్యేక హోదా కోసం రాజీలేని పోరాటం

- నిజాయితీ గల కాంగ్రెస్ పార్టీని ఆదరించండి
- టీడీపీ, వైసీపీలు బీజేపీ ముందు మోకరిల్లాయి
- పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి

16

రాఘవేంద్రాయనమః

- నేటి నుంచి 346వ సప్త రాత్రోత్సవాలు
- ముస్తాబైన మంత్రాలయం
- తరలివస్తున్న భక్తులు

8లో



మూల బృందావనం

క్యాజువాల్టీలో త్వరలో ఈఎండీ విభాగం

ఆరుగురు వైద్యుల నియామకం

కర్నూలు(హాస్పటల్): క్యాజువాల్టీలో ఎమర్జెన్సీ మెడికల్ డిపార్టు మెంటు(ఈఎండీ)ను త్వరలో ప్రారంభిస్తున్నట్లు కర్నూలు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.పి.చంద్రశేఖర్ స్పష్టం చేశారు. శనివారం చాంబర్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డా.సి.రాంప్రసాద్ హాజరుకాగా సూపరింటెండెంట్ మాట్లాడారు. ఇక నుంచి ప్రతి వారాంతపు సమీక్ష గురువారం కాకుండా శనివారంఉంటుందని తెలిపారు. ఆసుపత్రిలో రోగుల రద్దీని నవారించటానికి రెండు రివ్వాలింగ్ గేట్లను కలెక్టర్ అనుమతి ఇచ్చారని తెలిపారు. క్యాజువాల్టీ విభాగంలో ఈఎండీ విభాగాన్ని ఏర్పాటు చేసి అదనంగా మరో ఆరుగురు వైద్యులను నియమించనున్నట్లు ఆయన వెల్లడించారు. 5 మంది ఎలక్ట్రీషియన్ల నియామయం కొరకు కలెక్టర్ అనుమతి ఇచ్చారని తెలిపారు.

డిప్యూటీ సూపరింటెండెంట్‌గా డా.నరసింహులు

డిప్యూటి సూపరింటెండెంట్‌గా మెడిసిన్ హెచ్‌ఓడి డా.నరసింహులును నియమించినట్లు సూపరింటెండెంట్ విలేఖరులకు తెలిపారు. అలాగే విద్యుత్ విభాగానికి ఆసుపత్రిలో ఓ అసిస్టెంట్ ఇంజనీర్ నియామకం కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. బైపాస్ సర్జరీ, బీటింగ్ హట్ సర్జరీలు చేస్తున్న డా.ప్రభాకర్‌రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు.

జగన్ పదజాలం హేయం: మంత్రి శిద్ధా



శ్రీశైలంలో మంత్రి శిద్ధా

శ్రీశైలం: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై నంద్యాల బహిరంగ సభలో జగన్ వాడిన పదజాలం హేయమని అటవీశాఖ మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. శనివారం శ్రీశైలంలో మల్లన్నను సందర్శించుకున్న ఆయన అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షనేతగా జగన్ ఉప ఎన్నిక సభలో సీఏం చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను ప్రజలు అస్యహించుకుంటున్నారన్నారు.

మల్లన్న సేవలో: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించిన రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్ధారాఘవరావు శనివారం ఉదయం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్ల దర్శనార్థం వచ్చిన మంత్రికి కృష్ణదేవరాయ గోపురం వద్ద దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. స్వామిఅమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.

ఆ రోజు జగన్‌ను సైకో అన్నారే

● అఖిలా నీకు సంస్కారం ఉందా? ● బీచ్‌లలో బికినీ షో, బీరు పార్టీలకు అనుమతా? ● నగరి ఎమ్మెల్యే ఆర్‌కే. రోజా



నంద్యాల టౌన్: జగన్‌ను ఆరోజు టీడీపీ నాయకులు సైకో అనలేదా? పిచ్చి కుక్క, ఉన్మాది అనలేదా? నంద్యాల బహిరంగ సభలో జగన్ మాటలను వక్రీకరించి దిష్టిబొమ్మలు, ధర్నాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని నగిరి ఎమ్మెల్యే రోజా విమర్శించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి అఖిలప్రియా..? నీకు సంస్కారం ఉందా.. తండ్రి చనిపోయిన 24 గంటలకు మంత్రి పదవి కోసం అసెంబ్లీకి వచ్చావు. మహిళా మంత్రిగా ఉండి బీచ్‌లో బికినీ షోలకు, బీర్ల పార్టీలకు అనుమతి ఇవ్వలేదా? అని విమర్శించారు. తండ్రి చితి ఆరకముందే అమరావతికి వచ్చి జగన్‌పై విమర్శలు చేశావు అని ఆరోపించారు. కట్టుబొట్టు లేకుండా చుడీదార్లు వేసుకొని తిరిగే నువ్వా మహిళా సంప్రదాయం గురించి మాట్లాడేదని మండి పడ్డారు. ఒక సారిఅద్దంలో ముఖం చూసుకొనినీకు నువ్వు ఆలోచించుకుంటే నిజాలేంటో తెలుస్తాయని అఖిలప్రియకు సూచించారు. టీడీపీలో అనవసర ఆరోపణలు చేసే వారు అధికమయ్యారన్నారు. ఎవరేమన్నా ప్రజలు తమ వైపే ఉన్నారని ఆమె పేర్కొన్నారు. నంద్యాలలో వైసీపీ గెలుస్తుందని, భారీ మెజార్టీ వస్తుందన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి: కేఈ ప్రభాకర్



ఎన్నికల ప్రచారం కేఈ ప్రభాకర్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల నందన వనానికి కృషి చేస్తున్న టీడీపీకి పట్టం కట్టండని మైనర్ ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ కేఈ ప్రభాకర్ అన్నారు. శనివారం నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా క్రాంతినగర్‌లో కేఈ ప్రభాకర్, నంది గ్రూపు సంస్థల ఎండీలు శ్రీధర్‌రెడ్డి, సుజల, క్రాంతినగర్ సర్పంచ్ కొండారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి నంద్యాల అభివృద్ధిని విస్మరించిన శిల్పాకు ఓటు వేస్తే మళ్లీ అదే పరిస్థితి ఎదురవుతుందన్నారు. నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న టీడీపీకి ఓటు వేసి అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి నిరోధకులను తరిమికొట్టండని పిలుపునిచ్చారు. అభివృద్ధి చేయని వాళ్లు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడిగేందుకు వస్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ డిమాండ్

కర్నూలు (రూరల్): రాష్ట్రంలోని సాంప్రదాయ మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కర్నూలు మండల పరిషత్ సమావేశ భవనంలో శనివారం కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాల మత్స్యకారుల కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల పిల్లలకు ప్రతి జిల్లాలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. రాయలసీమలోని చెరువుల్లో చేపట్టే హక్కు మత్స్యకారులకే కల్పించాలన్నారు. అప్పటి ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి హయాంలో మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతున్నట్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపారన్నారు. ఇటీవల విశాఖపట్టణానికి వచ్చిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా కూడా మత్స్యకారులను ఎస్టీలో చేర్చేందుకు కేంద్ర సుముఖంగా ఉన్నట్టు చెప్పారన్నారు. కేవీఐసీ చైర్మన్ జీ చంద్రమౌళి మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో బీజేపీ ప్రభుత్వం తమకే సానుకూలంగా స్పందించిందన్నారు. అందుకు ఏపీ నుంచిర అసెంబ్లీ తీర్మానం చేసి పంపాలని సూచించిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఈ రెండేళ్లలో మత్స్యకారలును ఎస్టీలో చేర్చుతూ తీర్మానం చేసి ఢిల్లీకి పంపాలని ఆయన కోరారు. రాష్ట్ర సలహాదారుడు భరత్ మాట్లాడుతూ మత్స్యకారులు సంస్కృతిని నదీతీర ప్రాంతాలో కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్లమెంటులో బిల్లు పెట్టించేందుకు ఆర్‌ఎస్‌ఎస్ కూడా సహకారం అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫిషరీస్ అధికారి ఖలీల్, సాంప్రదాయ మత్స్యకార సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ వేదప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలయ్య, జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, రమేష్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వెంకటరమణ

2018 మార్చి నాటికి స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దాలి


అవగాహన సదస్సులో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ. మురళిధర్‌రెడ్డి

కర్నూలు(న్యూసిటీ): రాష్ట్రాన్ని మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని స్వచ్ఛ ఆంధ్రాకార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.మురళీధర్‌రెడి సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీవో, ఈవోఆర్డీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ 2018 మార్చి నాటికి కర్నూలును స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. మలవిసర్జన రహిత జిల్లాగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఇందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విజయవాడ నుంచి వచ్చిన యునిసెఫ్ కో ఆర్డినేటర్ రవికాంత్ పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారన్నారు. స్వచ్ఛర్యాంకింగ్‌లో జిల్లా దేశంతో 452 స్థానంలో ఉండగా రాష్ట్రంలో 6వ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో సర్వే ప్రకారం 5,92,231 ఇళ్లు ఉన్నాయన్నారు. అందులో 2,93,232 ఇళ్లకే మరుగుదొడ్లు ఉన్నాయని.. మిగతి 2,98,999 ఇళ్లకు మరుగుదొడ్లు లేవని గణాంకాలు చెబుతున్నాయన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకన్న వెంటనే వాటిని జియోట్యాగింగ్ చేసి కంప్యూటర్‌లో డేటాను అప్‌డేట్ చేయాలన్నారు. ఓడీఎఫ్‌గ్రామాలను చేయాలనే దశంలో ముఖ్యంగా జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా పంచాయితీ అధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈలే కీలక భాగస్వామ్యులుగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతోనే జబ్బులు వస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 64 శాతం మరుగుదొడ్లను నిర్మించామన్నారు. మండల స్థాయిలో ఒక అధికారిని నియమించి వీటి పర్యవేక్షణ తీసుకునే భాత్యలను కల్పించాలని అధికారులకు సూచించారు. 2017 డిసెంబర్ నాటికి 667 గ్రామాలను స్వచ్ఛపంచాయితీలుగా చేయాలని ఆయన అన్నారు. అంతే కాకుండా అక్టోబర్ 2 నాటికి 159 గ్రామాలను స్వచ్ఛపంచాయితీలుగా తీర్చిదిద్దాలని ఆయన అధికారులను ఆదేశించారు. 2017 ఏప్రిల్ నుంచి జులై 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా కేవలం 5 వేల మరుగుదొడ్లు మాత్ర మే పూర్తి చేశారన్నారు. మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా 889 గ్రామ పంచాయితీలకు గాను 107 పంచాయితీలలో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిఅయ్యాయని అన్నారు.మిగతా 602 పంచాయితీలలో త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఈశ్వర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ.హరిబాబు, డ్వామా, డీఆర్డీఏ పీడీలు పుల్లారెడ్డి, రామకృష్ణ, డీపీఓ పార్వతిదేవి, ఎంపీడీవోలు, ఈవోఆర్డీలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ

ఎద్దు పొడిచి రైతు మృతి


బత్తిన రంగన్న (ఫైల్)

పత్తికొండ టౌన్: పత్తికొండలో ఎద్దుపొడిచి బత్తిన రంగన్న(55) అనే రైతు మృతి చెందాడు. కొండగేరికి చెందిన రంగన్న శనివారం ఉదయం పొలం పనులకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి తిరిగివచ్చాడు. ఇంటి బయట ఎండలో ఉన్న రెండు ఎద్దులను ఇంట్లో కట్టేసేందుకు తీసుకెళ్తుండగా ఒక ఎద్దు రంగన్నను కొమ్ముతో పొడిచింది. కిందపడిన ఆయనను ఎద్దు తొక్కడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే పత్తికొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. రంగన్న భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ప్యాపిలి ఘటనపై
కొనసాగుతున్న విచారణ

ప్యాపిలి: ప్యాపిలి హాస్టల్ బాలిక అత్యాచార ఘటనపై విచారణ కొనసాగుతోంది. శనివారం ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ సంస్థ సంస్థ అధికారి దీపరాణి ఈ ఘటనపై విచారించేందుకు వచ్చారు. ఆమె ప్యాపిలి పోలీసుస్టేషన్‌కు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లి విచారించారు. అత్యాచార ఘటనపై సమగ్రంగా విచారిస్తున్నామని దీపరాణి ఈ సందర్భంగా చెప్పారు. అవసరమైతే బాలిక గ్రామానికి వెళ్లి విచారిస్తామన్నారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఆమె విలేఖరులకు చెప్పారు.

పండుగకు పంపించలేదని
ఆత్మహత్యాయత్నం

ఆదోని: ఆదోని మండలం విరుపాపురానికి చెందిన ఉషా వినాయక పండుగకు పుట్టింటికి వెళ్లానని భర్తను కోరింది. పండుగకు ముందు రోజు వెళ్లాలని సూచించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఉషా పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు భర్త శేఖర్ తెలిపాడు.

- అనుమానమే పెనుభూతంమై..
- నిద్రలో ఉండగా గొడ్డలితో నరికిన భర్త
- ఆపై గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నం
- హఠకేశ్వరం గూడెంలో ఘటన

చెంచు మహిళ హత్య


హత్యకు గురైన నాగమ్మ


గొంతు కోసుకున్న మల్లయ్య

శ్రీశైలం: భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న భర్త ఆమె నిద్రిస్తున్న సమయంలో గొడ్డలిలో నరికి చంపాడు. ఈ ఘటన శ్రీశైలానికి సమీపంలోని హఠకేశ్వరం చెంచుగూడెంలో శనివారం జరిగింది. శ్రీశైలం పోలీసుల కథనం మేరకు.. గిరిజనుడు చెంచు మల్లయ్యకు చెంచు నాగమ్మతో మూడేళ్ల క్రితం వివాహయింది. హఠకేశ్వరం గూడెంలో కాపురం ఉంటున్నారు. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న మల్లయ్య భార్యతో గొడవపడి ఇటీవల ఇళ్లు విడిచాడు. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి చేరుకున్న మల్లయ్య అర్ధరాత్రి దాటాకా శనివారం తెల్లవారుజామున 3గంటల సమయంలో నిద్రలో ఉన్న భార్యని గొడ్డలితో నరికి చంపాడు. ఆ తర్వాత తనూ గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి బంధువులకు సమాచారం ఇచ్చాడు. విషయం తెలుసుకున్న శ్రీశైలం సీఐ శ్రీనివాసమూర్తి, ఎస్.ఐ. వరప్రసాద్ ఘటన స్థలానికి చేరుకుని అపస్మారస్థితిలో పడి ఉన్న మల్లయ్యను శ్రీశైలంప్రాజెక్టు వైద్యశాలకు, నాగమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెరగాలి

- ఎస్పీ గోపీనాథ్ జెట్టి

కర్నూలు (కల్చరల్): ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెరగాలని, నగరంలో ట్రాఫిక్ అవగాహనకు ఒక ప్రత్యేక వాహనాన్ని కేటాయించామని ఎస్పీ గోపీనాథ్ జెట్టి అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ట్రాఫిక్ అవగాహన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ అవగాహనకు ఈ వాహనంలో ముందుగా రికార్డు చేసిన ఆడియో ద్వారా అన్ని ముఖ్య కూడళ్లలో, బస్టాండు, రైల్వే స్టేషన్, ఇతర రద్దీ ప్రదేశాల్లో ప్రతిరోజూ ఈ వాహనం వెళుతూ ట్రాఫిక్ సంబంధించి నియమ, నిబంధనలు, వివిధ చట్టాలు, ఉల్లంఘణలు వాటిపైన తీసుకునే చర్యలు, ప్రజలు పాటించాల్సిన సూచనలన్నీ తెలియజేస్తున్నామని, తద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని అన్నారు. రోడ్డు భద్రతపై ప్రయాణీకులు, ఆటో, బస్ డ్రైవర్లు, వివిధ వాహనాల చోదకులు, పాదచారులు తెలుసుకొని ప్రమాదాలు జరుగకుండా నగరంలో సుళువుగా ప్రయాణించాలనే ఉద్దేశ్యంతో ట్రాఫిక్ అవగాహన వాహనాన్ని ప్రారంభించామని ఎస్పీ అన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని, ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. స్వల్పకాలంలో ట్రాఫిక్ సిబ్బందిని పెంచడం, వన్‌వే ఏర్పాటు చేయడం, ఫ్రీ లెఫ్ట్, ట్రయల్ ఎర్రర్‌తో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. త్వరలో ట్రాఫిక్ అడ్వజరీ కమిటీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి, పోలీసు, రవాణా, ఆర్టీసీ అధికారుల సమన్వయంతో పాటు ఎన్జీవోలు, ఆటో డ్రైవర్లు, ట్రేడ్ యూనియన్లు, ప్రజలు, మీడియా అందని నుంచి వివిధ సమస్యలపై సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు.

● మండల కేంద్రాల్లో 'గో స్లో' కటౌట్లు

జిల్లావ్యాప్తంగా మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేస్తూ 'గో స్లో' నినాదంతో పోలీసు కటౌట్లు ఏర్పాటు చేసి, రోడ్డు మరణాలు, క్షతగాత్రుల సంఖ్య తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. హైవేల లో 10 పెట్రోలింగ్ వాహనాలు, పట్టణాలు, టౌన్లలో డయల్ 100 వాహనాలు, రక్షక్ వాహనాల ద్వారా తిరుగుతూ డ్రైవర్లను, ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు నివారించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో ఏటా 8 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, పోలీసు శాఖ ఈ ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని చెప్పారు. ఈ ప్రమాదాలు తగ్గించేందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

స్కూల్ పిల్లల బస్సు డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సు ఉందా? లేదా? అని జిల్లాలోని స్కూళ్ల యాజమాన్యాన్ని పిలిపించి సమావేశం ఏర్పాటు చేసి, పోలీసు, రవాణా శాఖ అధికారుల ద్వారా సూచనలు, సలహాలు తెలియజేస్తామని ఎస్పీ తెలిపారు. జూలైలో స్పెషల్ డ్రైవ్ చేపట్టామని, డ్రైవింగ్ లైసెన్సు లేనివారిపై, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు పెట్టామని తెలిపారు. 52 మందిని ఒకేరోజు రిమాండ్‌కు పంపామన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసిన 46 మందిని కూడా ఒకరోజు రిమాండ్ పంపించామని వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు షేక్ షావలి, ఐ.వెంకటేశ్, డీఎస్పీలు డీవీ రమణమూర్తి, ఎం.రామచంద్ర, మురళీధర్, ఆర్ఐ రంగముని, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాఫిక్ అవగాహన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ గోపీనాథ్ జెట్టి

వినాయక చవితిని
ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఆదోని డీఎస్పీ శ్రీనివాసరావు


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ఆదోని: వినాయక చవితి, నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన పట్టణంలో హిందు మత పెద్దలు, యువతకు పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. విద్యుత్ తీగలు దృష్ట్యా ప్రతి మండపాన్ని 5 అడుగుల ఎత్తులో నిర్మించి మట్టి వినాయకుడినే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాలు ముందు డీజే సౌండ్ సిస్టమ్ ద్వారా నిమజ్జనానికి వచ్చినా వాటిని సీజ్ చేస్తామన్నారు. గత ఏడాది 462 వినాయక మండపాలను ఏర్పాటు చేస్తే పోలీసుల రికార్డులో మాత్రం 220 మాత్రమే నమోదయ్యాయని, ఈ సారి మండపాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసు అనుమతి తప్పక తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు చందాలు బలవంతంగా వసూలు చేయరాదన్నారు. మండపానికి అనుమతి లేకుండా విద్యుత్ వాడరాదన్నారు. మండపం వద్ద మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం రోజు విగ్రహాలను ఉదయం 9 గంటలకు తరలించాలని ఆదేశించారు. సమావేశంలో సీఐలు చంద్రశేఖర్, శివశంకర్, శంకరయ్య, సుబ్రమణ్యం, గౌస్, వినాయక మిత్ర మండలి సభ్యులు ఎగ్గాటి ప్రతాప్, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కునిగిరి నాగరాజు, శ్రీనివాసరెడ్డి, కునిగిరి నీలకంఠ, తాయప్ప పాల్గొన్నారు.

85 మందిపై బైండోవర్ కేసులు: ఎస్‌ఐ రమేష్‌బాబు

నంద్యాల (నూనెపల్లె): నంద్యాల నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 85 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రమేష్‌బాబు శనివారం తెలిపారు. తాలూకా స్టేషన్ పరిధిలోని పాండురంగాపురం, పోలూరు, గుంతనాల, పొన్నాపురం కాలనీ, భీమవరం, కానాల గ్రామాలకు చెందిన నేరచరిత ఉన్న 85 మందిని బైండోవర్ చేసి పూచీకత్తుపై రిలీజ్ చేశామన్నారు. ఎన్నికల నేపథ్యంలో అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తాలూకా సీఐ రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.

త్రీటౌన్ పరిధిలో 9 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మల్లికార్జున తెలిపారు.

ఏవీ ఆధ్వర్యంలో టీడీపీలో చేరికలు



ఏవీ సమక్షంలో టీడీపీలో చేరిన కార్యకర్తలు

నంద్యాల: ఏపీఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం ఎన్జీవో కాలనీలోని ఏవీ ఇంట్లో చేరికల కార్యక్రమం జరిగింది. పొన్నాపురం కాలనీకి చెందిన 400 మంది చేరారు. ఈ సందర్భంగా ఏవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి టీడీపీకి అండగా నిలిచేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారని అన్నారు. టీడీపీ ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు.

టీడీపీలోనే అన్ని వర్గాలకు న్యాయం

నూర్‌బాషాలకు న్యాయం జరుగుతుంది ● జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్

గోస్పాడు: రాష్ట్రంలో వెనుకబడిన అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారికి ఆర్థికంగా చేయూతనందిస్తున్న చంద్రబాబు దేశంలోనే ఆదర్శం సీఎంగా నిలిచారని జిల్లా పరిషత్ చైర్మన్ మల్లెల రాజశేఖర్ అన్నారు. శనివారం గోస్పాడులో దూదేకుల సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆ సంఘం నాయకులు, మాజీ జడ్పీ చైర్మన్ చమన్ సాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబులాల్, డాక్టర్ బాబన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూదేకుల కులస్థులకు ప్రభుత్వం ఆర్థికంగా, రాజకీయంగా చేయూతనందించాలని, దీనిని ప్రధాన డిమాండ్‌గా పెట్టుకొని పోరాటం చేయాలని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి బలపరచాలని కోరారు. మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెద్ద ఉసేన్, భూమా ఉసేన్, మనోజ్, డీసీ బాలుడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ రాజశేఖర్

‘టీడీపీ గెలుపు.. అభివృద్ధికి మలుపు’

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు అభివృద్ధికి మలుపు అని అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం జిల్లెల్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్రంలోనే ఆదర్శంగా జరుగుతుంటే వైసీపీ నాయకుడు శిల్పా మోహన్‌రెడ్డి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి నంద్యాల ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయుడు బాధ్యతగా తీసుకొని అమలు చేస్తున్నారన్నారు. దివంగత ఎమ్మెల్యేలు తన తండ్రి భూమా వీరశేఖర్ రెడ్డి, చిన్నాన్న భూమా నాగిరెడ్డి గోస్పాడు మండల అభివృద్ధికి కృషి చేసిన వారేనని, వారి వారసుడిగా అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బీవీ రామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చిన్నకృష్ణారెడ్డి, భూమా క్రిష్ణారెడ్డి, సదాశివారెడ్డి, భూపాల్‌రెడ్డి, డేవిడ్ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డి

రోజా మాటలు బాధాకరం: భూమా నాగమౌనిక

నంద్యాల రూరల్: నగరి ఎమ్మెల్యే ఆర్‌కే రోజా వ్యక్తిగత విమర్శలు చేయడం బాధాకరమని దివంగత భూమా నాగిరెడ్డి రెండో కుమార్తె భూమా నాగమౌనిక అన్నారు. శనివారం బొమ్మలసత్రం సమీపంలోని ఎన్నికల కార్యాలయం బయట ఆమె విలేఖరులతో మాట్లాడారు. భూమా కుటుంబం గురించి జిల్లాలోనే కాదు రాష్ట్రంలో కూడా తెలియని వారంటూ లేరని, అటువంటి కుటుంబంపై రోజా అవాకులు చవాకులు పలకడం మనసులను గాయపరిచిందని అన్నారు. చిన్న వయసులోనే తల్లిదండ్రులను పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్న తన అక్క మంత్రి అఖిలప్రియపై రోజా విమర్శలు చేయడం బాధాకరమన్నారు. కనీసం సాటి మహిళ అన్న ఆలోచన కూడా లేకుండా అనరాని మాటలు అనడం దారుణమన్నారు. విలేఖరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ సీఎం చంద్రబాబు ఎలా చెబితే అలా నడుచుకొంటామని, తన తండ్రి ఆశయాలకు అనుగుణంగానే నంద్యాల అభివృద్ధి చేస్తామని, అందుకు నంద్యాల ప్రజలు తన అన్న భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న భూమా నాగమౌనిక

‘చైనా వస్తువుల విక్రయాన్ని బహిష్కరించండి’

నంద్యాల (కల్చరల్): చైనా వస్తువుల విక్రయాన్ని బహిష్కరిస్తే చైనా ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టవచ్చునని ప్రజ్ఞా భారతి కన్వీనర్ దేవి శ్రీనివాసపాండే విలేఖరుల సమావేశంలో అన్నారు. నంద్యాలలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఆది వారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు భారత్ భూ భాగాలపై చైనా ఆక్రమణ-ఆర్థిక దురాక్రమణపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కాదర్‌బాద్ ఉదయశంకర్ తెలిపారు. నంద్యాల ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. చంద్రశేఖర్, లయన్ కేశవరెడ్డి, లాయర్ నరసింహారావు పాల్గొన్నారు.

డబ్బు రాజకీయాలు వద్దు: ఆర్‌పీఎస్ అధ్యక్షుడు బైరెడ్డి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బైరెడ్డి

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో డబ్బు రాజకీయాలకు ఓటర్లు బుద్ధి చెప్పాలని రాయలసీమ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఉప ఎన్నికలలో భాగంగా పట్టణంలో సంజీవ నగర్, ఆర్‌టీసీ బస్టాండ్, నంద్యాల మండలంలోని భీమవరం, యాళ్లూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ, వైసీపీలు కోస్తా జపం చేస్తున్నాయని, రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని అన్నారు. సీమకు నికర జలాలు రావాలంటే ఆర్‌పీఎస్‌కు ఓటు వేయాలని బైరెడ్డి కోరారు.

గోస్పాడులో..

రాయలసీమ అభివృద్ధి చెందాలంటే నంద్యాల ఉప ఎన్నికల్లో ఆర్‌పీఎస్ పార్టీని గెలిపించి కోస్తా జపం చేస్తున్న టీడీపీ, వైసీపీలకు బుద్ధి చెప్పాలని ఉప ఎన్నికల అభ్యర్థి భవనాశి పుల్లయ్య అన్నారు. శనివారం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాయలసీమకు నీటి వాటాలో అన్యాయం జరుగుతున్నా టీడీపీ, వైసీపీలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. ఉప ఎన్నికల్లో ఆర్‌పీఎస్‌కు పట్టం కట్టాలని ఆయన కోరారు.

బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు

గడివేముల: గడివేముల మండలం కరిమద్దెల గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఈడుగ నర్సన్నగౌడ్‌ను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. అతని వద్ద నుంచి 9 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

సాగునీటి వనరులపై శిక్షణ తరగతులు ప్రారంభం

నంద్యాల (ఎడ్యుకేషన్): రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక నేషనల్ పీజీ కళాశాలలో రాయలసీమ చరిత్ర-సాగునీటి వనరులపై శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. రాయలసీమ సాగునీటి సాధన సమితి కన్వీనర్ మహేశ్వరరెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ అప్పిరెడ్డి హరినాథ్‌రెడ్డి రాయలసీమ చరిత్ర అంశంపై ప్రసంగించారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి రాయలసీమ సాగునీటి వనరులపై ప్రసంగించారు. 25 గ్రామాల నుంచి దాదాపు 650 మంది కార్యకర్తలు శిక్షణా తరగతులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎన్ రెడ్డి, వెంకటేశ్వరనాయుడు, కాశీమయ్య, పట్నం రాముడు, పుల్లయ్యగౌడ్, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూక్లియస్ కళాశాల ఫ్రెషర్స్ డే

నంద్యాల (ఎడ్యుకేషన్): పట్టణంలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక వివేకానంద ఆడిటోరియంలో జరిగిన వేడుకలకు రామకృష్ణా విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, సూరన సారస్వత సంఘం అధ్యక్షుడు డాక్టర్ గెలివి సహదేవుడు, శాంతినికేతన్ విద్యా సంస్థల గౌరవ సలహాదారుడు సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ మురళీధర్‌రెడ్డి, ఏవో వాసుదేవరెడ్డి, సాంస్కృతిక కార్యక్రమాల కన్వీనర్ లక్ష్మణ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

‘నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి’

నంద్యాల రూరల్: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొం దించుకోవాలని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ధనుం జయరావు అన్నారు. శని వారం కానాలలోని చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల ప్రాముఖ్యత గురించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో జరిగే ప్రచారాలు, నామినేషన్లు, ఓటింగ్ విధానాన్ని విద్యార్థులచే ప్రదర్శింపచేశారు. ఎన్నికల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రిన్సిపాల్ ధనుంజయరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ శేషయ్య, మురళీకృష్ణ, ఆర్ఐ ప్రశాంత్‌కుమార్, ఏజీఎం సురేష్, వైస్ ప్రిన్సిపాల్ బాలునాయక్, ఏవో దేవేంద్ర పాల్గొన్నారు.



పాఠశాలలో ఓటు వేస్తున్న విద్యార్థి

'అధికార పక్షానికి మాదిగల దెబ్బ చూపిస్తాం'

నంద్యాల (ఎడ్యుకేషన్): ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాదిగలను నమ్మించి మోసం చేసిన అధికార పక్షానికి నంద్యాల ఉప ఎన్నికల్లో మాదిగల దెబ్బ చూపిస్తామని ఎమ్మార్పీఎస్ అభ్యర్థి బి.నరసింహులు మాదిగ అన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ అభ్యర్థి నరసింహులు నామినేషన్ ర్యాలీ అట్టహాసంగా జరిగింది. స్థానిక దళితపేట నుంచి గాంధీచౌక్, కల్పనా సెంటర్, శ్రీనివాససెంటర్, సాయిబాబానగర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మాదిగలను వంచించిన చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకే పోటీలో నిలబడినట్లు అభ్యర్థి నరసింహులు చెప్పారు. ఈ నామినేషన్ ర్యాలీలో నాయకులు బ్రహ్మయ్యమాదిగ, గుండాల ఈశ్వరయ్య, ఈశ్వనాధమ్, సొట్ట నరేంద్ర, తాటికొండ రమణ, కళ్యాణ్, బెనర్జీ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

నిరక్షరాస్యత రూపుమాపేందుకు కృషి

పి.నడిపెన్న, మండల కో-ఆర్డినేటర్, సాక్షర భారత్, బండిఆత్మకూరు



బండిఆత్మకూరు: మండలంలోని 19 గ్రామాల్లో నిరక్షరాస్యతను రూపు మాపేందుకు కృషి చేస్తామని సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ పి. నడిపెన్న తెలిపారు. నిరక్షరాస్యులు స్వచ్ఛందంగా గ్రామాల్లోని విద్యాభ్యాస కేంద్రాలకు రావాలని ఆయన కోరారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని అక్షర కేంద్రాలు పని చేస్తున్నాయి.

జవాబు: 19 గ్రామాల్లో 38 కేంద్రాలు ఉన్నాయి. 37 మంది విలేజ్ కో-ఆర్డినేటర్లు పని చేస్తున్నారు.

ప్ర: ఎంత మందికి అక్షరాభ్యాసం చేస్తున్నారు.

జ: మండలంలో 1300 మందికిపైగా కేంద్రాలకు నిరక్షరాస్యులు వస్తున్నారు.

ప్ర: ఏ సమయంలో విద్యనందిస్తారు.

జ: నిరక్షరాస్యులు ఎప్పుడు కేంద్రానికి వస్తే అప్పుడే విద్యను బోధిస్తున్నాం.

ప్ర: నిరక్షరాస్యులకు ఏయే సామగ్రి ఇస్తున్నారు.

జ: పుస్తకాలు ఇచ్చి, వాటిల్లో ఉన్న అక్షరాలను చూసి అక్షరాలు రాయిస్తాం. ఇందుకు కావాల్సిన పెన్ను, పెన్సిల్, రబ్బర్, నోట్ పుస్తకాలన్నీ ఉచితంగా అందించి, అక్షరాభ్యాసం చేయిస్తున్నాం.

రేపు ఆశ్రమంలో పౌర్ణమి వేడుకలు

నంద్యాల (కల్చరల్): నంద్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల అచల పరిపూర్ణానంద యోగాశ్రమంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా విశ్వశాంతి హోమాలు నిర్వహిస్తున్నట్లు యోగాచార్యులు పాములేటి స్వామి తెలిపారు. ఈ పౌర్ణమిని జింద్యాల పౌర్ణమి అని, రాఖీ పౌర్ణమి అని కూడా పిలుస్తారని, ఈ పౌర్ణమి ఎంతో విశిష్టమైనదని అన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

సమాచారం

బండిఆత్మకూరు మండల అధికారుల ఫోన్ నంబర్లు

గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్	7093931284
పంచాయతీ రాజ్ ఇంజనీర్	8886111487
ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్	9642641846
మండల వ్యవసాయాధికారి	8886613103
ఎస్ఐ	9440795532 , 08514- 232433
వెలుగు ఏపీఎం	9177101437
బీసీ వసతి గృహ అధికారి	9908747425
తహసీల్దార్	8333988977
ఏఈ ట్రాన్స్‌కో	9440813402
పశువైద్యాధికారి	8790997527
ఈవోపీఆర్డీ	9866288704
ఏపీవో	7702074787
అటవీ రేంజ్ ఆఫీసర్	7093008664
కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్	9493548637
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9966467780
మండల అభివృద్ధి అధికారి	9704234590
ఓంకారం క్షేత్ర ఈవో	9440323285
వైద్యాధికారి (నారాయణపురం)	9493353539
వైద్యాధికారి (బండిఆత్మకూరు)	7702299949
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం	08514- 252840

అభివృద్ధికి పట్టం కట్టండి

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. ఎన్నికల్లో టీడీపీ చేస్తున్న అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని ఓటు వేసి అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, బోడే ప్రసాద్, కొత్తపల్లి సుబ్బరాయుడు, ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమాన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న రాజ్యం జగన్‌తోనే సాధ్యం: శిల్పా

గోస్పాడు: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగి, పాడిపంటలతో సమృద్ధిగా ఉన్న రాజన్న పాలన రావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలని నంద్యాల వైసీపీ ఉప ఎన్నిక అభ్యర్థి, మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మార్క్‌ఫెడ్ ఉపాధ్యక్షుడు పీపీ నాగిరెడ్డితో కలిసి పసురపాడు, ఒంటివెలగల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల డ్రామా మొదలు పెట్టిందని, నంద్యాలను అభివృద్ధి చేస్తున్నామని అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తోందన్నారు. 3 సంవత్సరాలుగా ఒకపైసా నిధులు మంజూరు చేయకపోగా నిధులు అడిగితే రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉంది అని చెప్పిన సీఎం చంద్రబాబునాయుడు ఇప్పుడు దొంగ జీవోలతో వందల కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రజలకు భ్రమ కల్పిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలను గాలికి వదిలి రాజధాని పేరుతో రైతుల భూములు ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ లక్షల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జూపల్లె రాకేష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వైసీపీ నాయకులు ప్రహ్లాదరెడ్డి, భక్తవత్సలరెడ్డి, ప్రసాద్, మహేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ యాసం రామసుబ్బారెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

పాణ్యంలో భారీ వర్షం

నీట మునిగిన వేలాది ఎకరాల పంటలు

పాణ్యం: పాణ్యం మండలంలో శనివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి వేలాది ఎకరాల పంటలు నీటమునిగాయి. మండలంలో 32.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఎంఏవో ఉషారాణి తెలిపారు. పత్తి, వరి, జొన్న పంటలు వర్షానికి నీట మునిగాయి. కౌలూరు, పాణ్యం, కొనిదేడు, ఆలమూరు, కొండజూటూరు, బలపనూరు గ్రామాల పరిధిలోని పంటలు నీట మునిగాయి. విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురు చూస్తున్న సమయంలో కురిసిన ఈ వర్షం రైతుల్లో సంతోషాన్నిచ్చినట్లు రైతులు పేర్కొంటున్నారు. కందికాయపల్లె, పిన్నాపురం, తమ్మరాజుపల్లె గ్రామాల పంట పొలాలకు ఈ వర్షం ఎంతో ఊరట నిచ్చినట్లు రైతులు పేర్కొంటున్నారు.



పంట పొలంలో నిలిచిన వర్షపు నీరు

ఎస్‌బీఐ రుణమేళాకు భారీ స్పందన



రుణమేళా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏజీఎం

నంద్యాల (కల్చరల్): నంద్యాల స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచి ఆవరణలో భారీ రుణమేళా కార్యక్రమాన్ని స్టేట్ బ్యాంక్ ఏజీఎం బాబు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గృహ, వాహన, వ్యక్తిగత, వ్యాపార, వ్యవసాయ తదితర విభాగాలకు సంబంధించి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురురాఘవేంద్ర కోచింగ్ సెంటర్ చైర్మన్ దస్తగిరిరెడ్డి, నంది ఆటోమోటివ్స్ షోరూమ్ అధినేత నాగేశ్వరరెడ్డి, కాటన్ మర్చెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాఘం రవి, డాక్టర్ రవికృష్ణ, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొని రుణ విభాగాల కౌంటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రీజియన్ పరిధిలోని స్టేట్ బ్యాంక్ అధికారులు, చీఫ్ మేనేజర్ సురేష్‌బాబు, లోన్స్ మేనేజర్ శ్యామ్‌సుందర్, సిబ్బంది, యూనియన్ నాయకులు పూర్ణ చంద్రరావు, కిరణ్‌కుమార్, మద్దిలేటి పాల్గొన్నారు. ఈ రుణమేళా కార్యక్రమం ఆదివారం కూడా కొనసాగుతుందని చీఫ్ మేనేజర్ తెలిపారు.

రేపు మహానంది దేవాలయం మూసివేత

నంద్యాల టౌన్: సోమవారం కేతుగ్రస్త చంద్ర గ్రహణం సందర్భంగా మహానంది దేవాలయం తలుపులు మూసి వేస్తున్నట్లు ఏవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు మూసివేస్తామని, తిరిగి మంగళవారం ఉదయం 6.30 గంటలకు దర్శనాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. వేదపండితుడు రవిశంకరశర్మ మాట్లాడుతూ గ్రహణం శ్రావణ నక్షత్రంలో జరుగుతుందని మకరరాశి వారంతా విధిగా శాంతి చేసుకోవాలని సూచించారు. గ్రహణ శాంతి కోసం బింబదానం, మంత్రస్నానం, ఓషదీస్నానాల్లో ఏదో ఒకటి చేయించుకోవాలన్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు గ్రహణం ప్రారంభం అవుతుందన్నారు. వృద్ధులు, రోగులు, గర్భిణులు, పిల్లలకు సాయంత్రం 4 గంటల 5 నిమిషాలకు మితాహారం తీసుకోవాలన్నారు. గ్రహణ మోక్షానంతరం రాత్రి 12.50 గంటలకు మోక్ష స్నానం చేయాలన్నారు. చంద్ర గ్రహణం సోమవారం నాడు కావడం వలన దీనిని చూడామణి గ్రహణం అని అంటారన్నారు. ఈ గ్రహణంలో చేసే స్నాన దాన జప హోమాల వలన కోటి రెట్లు ఫలితం వస్తుందన్నారు.



ఆ పోలింగ్ స్టేషన్లను మార్చాం

కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(న్యూసిటీ): నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 107, 108 నెంబరు పోలింగ్ స్టేషన్లు శిథిలావస్థలో ఉన్న కారణంగా సమీపంలోని పాఠశాల భవనాల్లోకి మారుస్తున్నట్లు కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో శనివారం ఆయన తన చాంబర్‌లో పోలింగ్ కేంద్రాల మార్పు, తాత్కాలిక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. నంద్యాల మున్సిపల్ ప్రాథమికోన్న పాఠశాలలో ఉన్న 107, 108 పోలింగ్ స్టేషన్ల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని తెలిపారు. వీటిని 700 మీటర్ల దూరంలో ఉన్న మూలసాగరం మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలోకి మారుస్తామని తెలిపారు. నూనెపల్లె టాగూర్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న 159, 160 నెంబరు పోలింగ్ కేంద్రాలను సమీపంలోని అంగన్‌వాడీ ప్రీ స్కూల్ యూకేజీ, ఎల్‌కేజీ గదులలోకి మార్చినట్లు తెలిపారు. అంకాల పేటలో ఉన్న 72వ పోలింగ్ కేంద్రాన్ని దగ్గరలోని అంగన్‌వాడీ నర్సరీ రూంలో ఏర్పాటు చేశామని వివరించారు. పోలింగ్ స్టేషన్ల మార్పుపై ఓటర్లలో విస్తృత ప్రచారం కల్పించాలని రాజకీయపార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో డీఆర్వో గంగాధర్ గౌడు, వైసీపీ, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ ప్రతినిధులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

నగరానికి చేరుకున్న ఉప ఎన్నికల సాధారణ పరిశీలకుడు

కర్నూలు(న్యూసిటీ): నంద్యాల ఉప ఎన్నిక సాధారణ పరిశీలకుడు హిమాంపి చౌదరి శనివారం కర్నూలుకు చేరుకున్నారు. ఉదయం ప్రభుత్వ అతిథి గృహంలో కలెక్టర్ సి.సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్ జెట్టి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నిక నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

విత్తన బంతుల ద్వారా మొక్కల పెంపకం

- ఐదు వేల సీడ్ బాల్స్‌తో పాణ్యంలో ప్రారంభం
- 2017-18లో కోటి మొక్కల పెంపకం: సీసీఎఫ్ జీఎస్ఎన్‌మూర్తి

పాణ్యం: జిల్లాలో మొట్టమొదట వినూత్న ప్రయోగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో విత్తన బంతుల (సీడ్ బాల్స్) ద్వారా మొక్కల పెంపకాన్ని చేపట్టారు. పాణ్యం విజయానికేతన్ పాఠశాలలో శనివారం కర్నూలు, కడప జిల్లాల అటవీ శాఖ కన్జర్వేటర్ జీఎస్ఎన్‌మూర్తి వనం-మనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం పాణ్యం సమీపంలోని రాచెరువు అటవీ ప్రాంతంలో ఐదువేల విత్తన బంతులను విద్యార్థులచే విసిరేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది 454 టన్నుల విత్తనాలను నాటామన్నారు. వర్షాభావంతో అనుకున్న మేర ఫలితాలు రాలేదన్నారు. ఈ ఏడాది జిల్లాలో మొట్టమొదట విత్తన బంతుల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని వినూత్నంగా పాణ్యంలో ప్రారంభించామన్నారు. జిగురు, ఎర్ర మట్టి కలిపిన ఉండలలో సీతాఫలం, గుమ్మటేకు, గంగారావి, రావి, మర్రి, నేరేడు, మేడి, కుంకుడు విత్తనాలను ఉంచి ఎండబెట్టి నడవడానికి వీలు లేని గుబురు కంప చెట్లు, అటవీ ప్రాంతాల్లో బంతులను విసిరి వేస్తే వర్షం పడినప్పుడు అవి మొలకెత్తుతాయని అన్నారు.

జిల్లాలో కోటి మొక్కల పెంపకం: జిల్లాలో ఈ ఏడాది కోటి మొక్కల పెంపకం లక్ష్యంలో భాగంగా ఇప్పటి వరకు 3 లక్షల మొక్కలను నాటామన్నారు. 50 టన్నుల సీడ్ బాల్స్ ద్వారా మొక్కల పెంపకం అదనంగా చేపట్టామన్నారు. కర్నూలు జిల్లాలో 3,162 చదరపు కిలోమీటర్లు, కడప జిల్లాలో 4,886 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతాలున్నాయన్నారు. 1.79 కోట్ల చెట్లు ఉన్నాయన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చెక్ డ్యాంలు, సమతుల కందకాలు, ట్రెంచీలు, రాక్ ఫీల్‌డ్యాంలు నిర్మాణాలు చేపట్టామన్నారు. 1.37 లక్షల కందకాలు చేపట్టామన్నారు. దాదాపు 300 మంది విద్యార్థుల ద్వారా సీడ్ బాల్స్‌ను ప్రయోగించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అటవీ శాఖ అధికారి చంద్రశేఖర్, ఎఫ్ఆర్వో అశోక్‌కుమార్ యాదవ్, డీఆర్వో రాంజీనాయక్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

బజారు రౌడీలా మాట్లాడుతున్నారు

- తుపాకీతో కాల్చడం జగన్‌కు అలవాటే
- సీఎంను చంపాలని పిలుపునివ్వడం వెనుక కుట్ర ఉంది
- ఆయనకు ప్రజల మధ్య తిరిగే అర్హత లేదు
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి

కర్నూలు(కార్పొరేషన్): ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ బజారు రౌడీలా మాట్లాడుతున్నారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిని కాల్చిచంపాలని ప్రజలకు పిలుపునివ్వడం వెనుక కుట్ర దాగి ఉందని సోమిశెట్టి అన్నారు. తుపాకులతో కాల్పించడం జగన్‌కు లవాటేననీ, ఆయన తాతల కాలం నుంచి అలా పెరిగారని సోమిశెట్టి విమర్శించారు. ఇప్పటికే జగన్‌పై సీబీఐ అధికారులు 12 కేసులు నమోదు చేశారని, 16 నెలలు జైలుశిక్ష కూడా అనుభవించారని సోమిశెట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఒక సీఎంను కాల్చిచంపాలని పిలుపునిచ్చిన ప్రతిపక్ష నాయకుడు జగనేనన్నారు. ఇలాంటి వ్యక్తికి ప్రజల్లో తిరిగే అర్హత లేదని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకుడు పర్వేజ్, నంద్యాల నాగేంద్ర, మహేశ్‌గౌడ్, రవికుమార్‌చౌదరి, పోతురాజురవికుమార్, పార్వతమ్మ, హనుమంతరావు చౌదరి పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సోమిశెట్టి

సామాజిక సమీక'రణం'

- కుల, మతాల దృష్ట్యా ఓట్ల వేటలో పార్టీలు
- అడిగిన క్షణమే కోర్కెలు తీరుస్తున్న వైనం
- ఉప సమరంలో గెలుపే లక్ష్యంగా పావులు

ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా టీడీపీ, వైసీపీ వ్యూహాలు పన్నుతున్నాయి. ముఖ్యంగా సామాజికపరంగా ఓట్లను ఆకర్షించేందుకు ఓ ప్రణాళిక సిద్ధం చేసుకున్నాయి. నంద్యాల పట్టణం, రూరల్ మండలం, గోస్పాడు మండలాల్లో 2.09 లక్షల ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 1.06 లక్షలు, మహిళలు 1.03 లక్షలు, థర్డ్ జండర్ 61 ఓటర్లు ఉన్నారు. ప్రధానంగా నాలుగైదు సామాజిక వర్గాల ఓటర్లు అధిక సంఖ్యలో ఉండి గెలుపోటములను శాసిస్తున్నారు. దీంతో ఆ వర్గాల ఓటర్లను ఆకట్టుకోవడానికి నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీన్ని ఆసరగా చేసుకున్న ఆయా సామాజికవర్గ ప్రతినిధులు, నాయకులు రెండు పార్టీల అభ్యర్థులు, ఎన్నికల వ్యూహకర్తల వద్ద బేరాలకు దిగుతున్నారు. 'మా సాజికవర్గం ఓటర్లు ఇంతమంది.ఓ పదిపదైదు శాతం అటు వెళ్లినా 85 శాతం కలసికట్టుగా ఉన్నాం. మా సమస్యలు ఇవి. మా కోరికలు ఇవి. ఒప్పుకుంటే మీకే ఓట్లు..' అని చిట్టా విప్పుతున్నారు. అభ్యర్థులు వారి గొంతెమ్మ కోర్కెలను సైతం ఒప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు 'ఎన్నికలు ముగిశాక మాట తప్పితే..' అని అనుమానించినవారికి అగ్రిమెంట్ కూడా రాసిచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నికల నిబంధనల ప్రకారం కులాల ప్రాతిపదికన ఓట్లు అడగడం తప్పు. అయితే.. ఎన్నికల నిఘా అధికారులకు దొరుక్కుండా పక్కా వ్యూహంతో బేరసారాలు కొనసాగిస్తున్నారు. ఇప్పుడు ఓటు వేస్తే ఎన్నికల తరువాత రూ.లక్షలు.. కోట్లు ఖర్చు చేసి కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తాం అంటూ ఒప్పందాలు చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.



పార్టీల నాయకులు ప్రలోభాలు కొన్ని..

- నంద్యాల పట్టణంలో చదువు, పాండిత్యంలో తెలివైన వారిగా భావించే ఓ సామాజికవర్గం ఓటర్లు దాదాపుగా 7,500 నుంచి 8,500 వరకు ఉన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఆ సామాజికవర్గం ఓటర్లకు ఏ పార్టీ కూడా తగిర ప్రాధాన్యం ఇవ్వలేదని సమాచారం. ఉప ఎన్నికలో ప్రతి ఓటూ ఎంతో విలువైనది కావడంతో ఎన్ని కల నిర్వహణలో అనుభవం కలిగిన ఓ నేత ఆ సామాజికవర్గం ఓట్లకు గాలం వేశారు. అదే సామాజికవర్గం ఎమ్మెల్యే ద్వారా చర్చలు జరిపి వారి కోర్కెలు తీర్చినట్లు సమాచారం. కమ్యూనిటీ హాల్, నదితీరంలో ఒక భవనం, శ్మశాన వాటిక అభివృద్ధి చేయాలని ఆ వర్గం నేతలు కోర్కెలు చిట్టా పెడితే ఎన్నికలు అయిన వెంటనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.
- నంద్యాల నియోజకవర్గంలో ఓ గ్రామంలో కీలకమైన సామాజికవర్గం కుటుంబాలు దాదాపు 200 ఉన్నాయి. ఆ వర్గంతో ఓ ప్రధాన పార్టీ నాయకుడు చర్చలు జరిపి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. అదే గ్రామానికి చెందిన ఓ నాయకుడి స్థలం ఇందుకోసం ఉచితంగా ఇప్పించినట్లు తెలిసింది. ఈ పని చేయడం వల్ల గంపగుత్తగా ఆ సామాజికవర్గం ఓట్లు తమకే పడుతాయని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. సామాజిక ఓట్ల సమీక'రణం'లో ఇలాంటి తెర వెనుక ఒప్పందాలు ఎన్నో. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం, కుల, మతపరంగా ఓట్లు అడగడం ఎన్నికల నియమవాళికి విరుద్ధం కావడంతో నిఘా కళ్లకు చిక్కకుండా ఓట్ల కోసం చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారు.
- గోస్పాడు మండలంలో ఓ గ్రామంలో సామాజిక వర్గం ఓటర్ల కోసం ఓ పార్టీ నాయకులు ప్రలోభాలకు గురిచేశారు. కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మాణం, ఓ ప్రార్థనా మందిరానికి మైకులు ఇప్పిస్తామంటూ రహస్య ఒప్పందాలు చేసుకొని ఓట్లన్నీ మాకే వేయాలంటూ ప్రమాణం చేయించుకున్నారని సమాచారం.
- నంద్యాల పట్టణంలో 3500 ఓట్లకు పైగా ఉన్న ఓ సామాజికి వర్గం నాయకులతో గత పరిచయాలు ఉన్న ఓ నాయకుడు ఈ ఎన్నికల్లో తమకు సహకరిస్తే మీ వర్గానికి ఏమికావాలన్నా చేస్తామని, ఎన్నికలు అయ్యాక ఓ మంచి ప్రతిపాదనతో వస్తే స్వంత డబ్బులతో ఆ పని చేస్తామని వారికి ఒట్టు వేయించుకున్నట్లు తెలిసింది.

కీలకం కానున్న వర్గాలు..

నంద్యాల నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2.09 లక్షలు ఉన్నాయి. అందులో ముస్లీం ఓటర్లు సుమారు 50 వేలు, కాపు బలిజ ఓటర్లు 45 వేలు, ఆర్యవైశ్యల ఓటర్లు 22 వేలు, రెడ్డి ఓటర్లు 15 వేలు, క్రిష్టియన్, ఎస్సీ ఓటర్లు 30 వేల వరకు ఉన్నట్లు అంచనా. రెండు మూడు సామాజిక వర్గాల ఓటర్లు అభ్యర్థుల గెలుపోటములపై ప్రధాన ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. 3వ తేదిన జగన్ ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి ప్రసంగంలోని ఇక్కడి సామాజికవర్గాల ప్రాధాన్యతను చెప్పకనే చెబుతోంది. 'శెట్టిగారి ఓట్లు మాకే.. నవాబులు, సాయిబులు మాకే ఓటు వేస్తారు..' అని ఆయన వాఖ్యలు చేశారు. నంద్యాల ఎన్నికల్లో కులాలు, మాతాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనన్న నిర్ణయానికి రెండు ప్రధాన పార్టీలు వచ్చినట్లు కనిపిస్తోంది. ఇలా అడగడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని తెలిసికూడా కుల, మతాల పేర్లతో ఓటర్లకు గాలం వేయడం గమనార్హం.

ఆయా సామాజికవర్గాల ఓటర్లు వివరాలు (సుమారుగా)

• మొత్తం ఓటర్లు	: 2.09 లక్షలు
• మహిళా ఓటర్లు	: 1.03 లక్షలు
• పురుష ఓటర్లు	: 1.06 లక్షలు
• ముస్లిం ఓటర్లు	: 45-50 వేలు
• కాపు, బలిజ ఓటర్లు	: 40-45 వేలు
• ఆర్యవైశ్య ఓటర్లు	: 20-25 వేలు
• ఎస్సీ ఓటర్లు	: 15 వేలు
• క్రిస్టియన్ ఓటర్లు	: 12-15 వేలు
• రెడ్డి ఓటర్లు	: 15 వేలు
• ఇతర ఓటర్లు	: 62-44 వేలు

ముగిసిన నామినేషన్ల పర్వం

- 30 మంది అభ్యర్థులు, 48 సెట్ల నామినేషన్లు
- రాజకీయ పార్టీలతో సమీక్ష

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక పోరులో నామినేషన్ల పర్వం ముగిసింది. గత నెల 29వ తేదీన ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శనివారం ముగిసింది. మొత్తం 48 నామినేషన్లు వచ్చాయని, పోటీలో 30 మంది అభ్యర్థులు ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ ప్రకటించారు. ఆర్‌డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్‌వో ప్రసన్న వెంకటేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఉప ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. దాఖలైన నామినేషన్లను 7వ తేదీ సోమవారం పరిశీలిస్తామని తెలిపారు. ఎంఎస్ నగర్‌లోని మున్సిపల్ యూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం మూలసాగరంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు మారిందని, నూనెపల్లె రాగూర్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రం పేరు అంగన్‌వాడీ ప్రీ స్కూల్‌గా పోలింగ్ కేంద్రంగా మారిందని తెలిపారు. ఉర్దూ బాలల పాఠశాలను అంగన్‌వాడీ ప్రీ స్కూల్ పోలింగ్ స్టేషన్‌గా నమోదు చేశామన్నారు. ఓటు కోసం నమోదు చేసుకున్న దరఖాస్తులను ఎన్నికల అధికారి పూర్తిగా పరిశీలించిన అనంతరం పబ్లిష్ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నామినేషన్లు వేసిన అభ్యర్థుల తరపున వారి అనుమతి పొందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌వో ప్రసన్న వెంకటేష్

క్రిమినల్ కేసు నమోదు చేయాలి:సోమిరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నంద్యాల:ముఖ్యమంత్రిని బహిరంగంగా కాల్చి పారేసినా తప్పు లేదని నంద్యాల బహిరంగ సభలో వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాత్రి నంద్యాల టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్‌కు, శిల్పాకు ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసిందన్నారు. 48 గంటలలోగా వివరణ ఇవ్వాలని కూడా నోటీసులో పేర్కొన్నారని తెలిపారు. జగన్ ఇష్టానుసారంగా ముఖ్యమంత్రిని ఉద్దేశించి మాట్లాడటం ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడమేనని అన్నారు. జగన్‌పై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి కాల్వ శ్రీనివాసులు, బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

పండిట్ల, పీఈటీల పదోన్నతులకు బ్రేక్

ఆలూరు: భాషా పండిట్లకు, పీఈటీలకు పదోన్నతి కల్పించి బదిలీల రీ కౌన్సిలింగ్ చేపట్టాలని హైకోర్టు ఆదేశాల మేరకు విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి ఈ నెల 1న ఆర్‌సీ నం.247 ను జారీ చేశారు. ఈ ప్రక్రియ 5వ తేదీలోపు పూర్తి చేయాలని డీఈవోలకు సూచించారు. అయితే నంద్యాల ఉప ఎన్నిక కోడ్ అమల్లో ఉండడంతో కలెక్టర్ పదోన్నతులకు అనుమతి ఇవ్వలేదు. ఎన్నికలు పూర్తయ్యాక యథావిధిగా రీకౌన్సిలింగ్ కొనసాగించాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. జిల్లాలో భాషా పండిట్లు తెలుగు 119, హిందూ 111, ఉర్దూ 7, కన్నడ 3 చొప్పున ఉన్నారు. వీరందరికి గ్రేడ్-1 పండిట్లుగా పదోన్నతులు కల్పించాల్సి ఉంది. అలాగే పీఈటీలు 36 మంది ఉండగా వీరికి పీడీగా పదోన్నతులు కల్పించి రీకౌన్సిలింగ్ చేసి బదిలీ చేయాల్సి ఉంది. ఈ పరిస్థితిలో వీరికి జీతాలు వస్తాయా లేదా అనే సందిగ్ధం కూడా ఉన్నది.

భూమా నాగమౌనిక నామినేషన్



నామినేషన్ పత్రం అందజేస్తున్న నాగమౌనిక

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి రెండో కుమార్తె భూమా నాగమౌనిక శనివారం టీడీపీ డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్‌కు నామినేషన్ పత్రాల సెట్‌ను అందజేశారు.

వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి: మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అఖిలప్రియ

నంద్యాల: ఉప ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని రాష్ట్ర పర్యాటక మంత్రి భూ మా అఖిల ప్రియ అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డి మహిళలను కించపరుస్తూ వ్యా ఖ్యలు చేసినందు వల్లే మహిళలు ప్రశ్నించడానికి వెళ్లారని, ఇందులో తన ప్రమేయం లేదని అన్నారు.అయితే రోజా మాత్రం తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. సినీ నటిగా, ఎమ్మెల్యేగా ఉన్నత స్థానానికి ఎదగడానికి రోజా ఎంత కష్టపడి ఉంటారో అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు.

జగన్ భాషా ప్రజాస్వామ్యానికి తలవంపులు -మంత్రి కాల్వ శ్రీనివాసులు

నంద్యాల బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రిని ఉద్దేశించి జగన్ వాడిన భాష ప్రజాస్వామ్యానికి తలవంపులని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. ఎన్నికల కమిషన్ జగన్‌పై చర్యలు తీసుకొని ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. 16 నెలలు జైలులో ఉన్న వ్యక్తికి మంచి పరివర్తన రావాలే తప్ప మరింత ఉన్మాదిగా మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ పరిశీలకుడు గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



అంగన్‌వాడీలకు అవకాశం

- తాత్కాలిక సూపర్‌వైజర్లుగా కార్యకర్తలు
- ఉత్తర్వులు జారీ.. జిల్లాలో 40 మేర గ్రేడ్‌1 సూపర్‌వైజర్ల పోస్టుల ఖాళీలు

ఆలూరు: జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న గ్రేడ్‌1, 2 సూపర్‌వైజర్ పోస్టులను అర్హులైన అంగన్ వాడీ కార్యకర్తలతో తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసేందుకు మహిళ శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 16 ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 3,486 అంగన్‌వాడీ కేంద్రాలు, 63 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలోని ఖాళీగా ఉన్న 40 గ్రేడ్‌1, 2 సూపర్‌వైజర్ల పోస్టులు కొంత కాలంగా ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం రెగ్యులర్ ప్రాతిపదికన నియమించకపోవడంతో ఖాళీగా ఉన్నాయి. దీంతో ఆయా ప్రాజెక్టు పరిధిలోని గ్రేడ్‌2 సూపర్‌వైజర్లపై మరింత భారం పడుతోంది. జిల్లాలోని 16 ప్రాజెక్టుల పరిధిలోని 40 గ్రేడ్‌1 సూపర్‌వైజర్ పోస్టులు ఖాళీ ఉండడంతో శాఖాపరమైన కార్యక్రమాలు నత్తన డకన సాగుతున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్తగా పది ఏళ్ల పాటు ఎలాంటి గ్యాప్ లేకుండా కొనసాగుతూ, గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఇందుకు అర్హులు. వయస్సు 40 సంవత్సరాలలోపు ఉండాలి. జాబ్ కోర్సు ట్రైనింగ్ పూర్తి చేసి ఉండాలి. జిల్లా సెలెక్షన్ కమిటీకి కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లా మహిళ శిశు అభివృద్ధి సంస్థ పీడీ కన్వీనర్‌గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మెంబర్‌గా వ్యవహరించనున్నారు. పలు ప్రాజెక్టుల వారిగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసే సమయంలో సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్త ఆ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తుండడంతో పాటు సీనియార్టీ ఉండాలి. జిల్లా సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసిన పక్షంలో సంబంధిత ప్రాజెక్టులోనే సూపర్‌గా విధులు నిర్వర్తిస్తూ ఉండాలి. తాత్కాలికంగా సూపర్‌వై జర్లుగా నియమితులైన అంగన్‌వాడీ కార్యకర్తకు రూ.2,500 అలవెన్స్ చెల్లించనున్నారు. అయితే రెగ్యులర్ సూపర్‌వైజర్ వచ్చేవరకు అవకాశం ఉంటుంది. కార్యకర్తకు సూపర్‌వైజర్‌గా చట్టపరమైన హక్కు ఉండదు. రెగ్యులర్ సూపర్‌వైజర్ నియామకం జరిగిన వెంటనే తొలగిస్తారు.


ప్రాజెక్టుల వారీగా ఖాళీలను గుర్తిస్తున్నాం

జిల్లాలోని 16 ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఎన్ని ఖాళీలు ఉన్నాయో గుర్తిస్తున్నాం. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సీనియార్టీ కార్యకర్తను సూపర్‌వైజర్‌గా తాత్కాలికంగా నియమించేందుకు త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేస్తాం.

- జుబేదాబేగం, పీడీ మహిళా శిశు సంక్షేమ శాఖ

మహిమాన్వితుడు రాఘవేంద్రుడు

- నేటి నుంచి 346వ సప్తరాత్రోత్సవాలు
- ముస్తాబైన మంత్రాలయం క్షేత్రం
- తరలివస్తున్న దక్షిణాది భక్తులు



తుంగభద్ర తీరాన వెలసిన మహిమాన్విత క్షేత్రం మంత్రాలయం. నదీమతల్లి పరవళ్లు.. రాఘవేంద్రుడి మంత్రోచ్చరణలతో విరాజిల్లుతోంది ఈ పుణ్యక్షేత్రం. రాఘవేంద్రస్వామి మూలబృందావనం వెలసిన మంత్రాలయానికి దేశం నలుమూలల నుంచి వేలాదిమంది భక్తులు వస్తుంటారు. సంధ్యవేళల్లో వీచే చల్లని గాలులు, మంగళ వాయిద్యాలు మనస్సుకు హత్తుకుంటాయి. మరో ప్రపంచానికి తీసుకువెళతాయి. భక్త జన రక్షణ కోసం అవతరించిన మహిమాన్వితుడు, భక్తులపెన్నిధి, కోరికలు తీర్చే స్వామిగా రాఘవేంద్రుడు ప్రసిద్ధిగాంచాడు. పూజించిన కొలదీ వరాలను ప్రసాదించే వరప్రసాదుడు రాఘవేంద్రుని భక్తుల విశ్వాసం. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, గుజరాత్, రాజస్థాన్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడికి వస్తుంటారు. మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు లోక కల్యాణా ర్థం ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. మూలరాములకు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తుంటారు. స్వామివారి సప్త రాత్రోత్సవాలు ఆదివారం నుంచి 12వ తేది వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయి.

- మంత్రాలయం

రాఘవేంద్రుడి చరిత్ర..

విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో ఉండే (భువనగిరి) తిమ్మనబట్టు, గోపమ్మ దంపతులకు క్రీ.శ.1595లో మన్మ ధనామ సంవత్సరం పాల్గుణ శుద్ధ సప్తమి గురువారం శ్రీరాఘవేంద్రుడు జన్మించారు. ఈయనకు వెంకనాథుడని పేరు పెట్టారు. ఐదేళ్ల వయస్సులో విద్యాభ్యాసం ప్రారంభించారు. చతుర్వేదాలను చదివి సాటిలేని పాండిత్యాన్ని సొంతం చేసుకున్నారు. పరిమళ వ్యాఖ్యానంలో గెలుపొంది పరిమళాచార్యులుగా, 18 రోజులపాటు జరిగిన గ్రంథ పరిశోధనలో ద్రావిడ సన్యాసిని ఓడించి మహాభాష్యాచార్యులుగా, ద్వైత్వ సిద్ధాంతాలపై గెలుపొంది భట్టాచా ర్యులుగా బిరుదులు సంపాదించారు.

సన్యాసం

వెంకటనాథుడికి ఓ రాత్రి రామచంద్ర ప్రభువులు స్వప్నంలో దర్శనమిచ్చి సన్యాసం తీసుకోమని ఆజ్ఞాపించారట. ఇందుకు అంగీకరించిన వెంకటనా థుడు ఒక రోజు రాత్రి భార్య పిల్లలను వదిలి తంజావూర్ రాజు రఘునా థుడి ఆధ్వర్యంలో 1623 సంవత్సరం పాల్గున శుద్ధ విదియనాడు మద్వా పీఠ సంప్రదాయాన్ని అనుసరించి సన్యాసం స్వీకరించారు. ఇ రోజు నుంచి రాఘవేంద్రతీర్థగా నామకరణం పొందారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర పట్టాభిషేక మహోత్సవం మంత్రాలయంలో ప్రతి ఏటా వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ.

బృందావన ప్రవేశం



క్రీ.శ.1671 శ్రావణ బహుళ విదియ గురువారం సూర్యోదయానికి ముందు మూల రాములను మనసారా పూజించి ముందుగా ఏర్పాటు చేసుకున్న సమాధిలోకి సజీవంగా వెళ్లారు.

ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

346వ సప్త ఆరాధన మహోత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు పీఠాధిపతి ఆప్త కార్యదర్శి సుయమీంద్రాచార్, మఠం ఏవో రొద్దం ప్రభాకర్ రావు, ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, ద్వారపాలక అనంతస్వామి, ఈఈ సురేష్ కోణాపూర్, డీఎం ఆనందరావు, ఈఈ బద్రినాథ్, వాదిరాజాచార్ ప్రత్యేక ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

నేటి నుంచి 346వ సప్త ఆరాధన మహోత్సవాలు



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు (ఫైల్)


రాఘవేంద్రస్వామి 346వ ఆరాధన మహోత్సవాలు (సప్తరాత్రోత్సవాలు) ఆగస్టు 6న వైభ వంగా ప్రారంభం కానున్నాయి. ఏడురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు మఠం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ధ్వజారోహణం, గోపూజ, గజపూజ, ధాన్యపూజ, సంస్థాన పూజలతో మొదటి రోజు ఉత్సవాలు ప్రారంభమవు తాయి. 7న ప్రహ్లాదరాయల ఊరేగింపు జరుగుతుంది. రాఘవేంద్ర ఆరాధనోత్సవాల్లో ప్రాముఖ్యదినాలైన 8న పూర్వారాధన, 9న మధ్యారాధన, 10న ఉత్తరారాధనలో భాగంగా మహారథోత్సవం కన్నులపండుగగా జరుగుతుంది. అనునిత్యం ప్రహ్లాదరాయలకు, మూలరాములకు పీఠాధిపతి విశేషపూజలు నిర్వహిస్తారు. కొలిచే వారికి కొంగుబంగారంగా పేరొందిన రాఘవేంద్రుని దర్శించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివస్తారు. గ్రామ దేవత మంచాలమ్మ దర్శనా నంతరం రాఘవేంద్రుని దర్శించుకోవడం ఆనవాయితీ. ఉత్సవాల సందర్భంగా మఠం ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

భక్తుల కోసం సౌకర్యాలు

స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు, విశాలమైన రోడ్లు, ప్రాంగణం, పరిమళ ప్రసాదం, ఉచిత వైద్యశాల, తక్కువరేట్లకు గదులు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

యోగేంద్ర మండపంలో ఏడు రోజులు పాటు దాసవాణి, హరికథ, భరతనాట్యం, సాక్సోఫోన్, వీణ, పిల్లనగ్రోవి, తాళవాయిద్య కచేరి, నృత్యరూపకం, అన్నమయ్య సంకీర్తనలు, కూచిపూడి నాట్యం, భక్తిపాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రముఖ కళాకారులచే నిర్వహిస్తారు.



మూలరాములు



పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు



బంగారు బృందావన ప్రతిమ

పూజా విధానాలు

ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పూజలు జరుగుతాయి. ఏకాదశినాడు ఎటువంటి పూజలు జరుగవు. భక్తులకు నిత్యాన్నదానం చేస్తున్నారు. ఏకాదశి రోజు మినహాయించి ప్రతి రోజూ రాత్రి 8గంటలకు ప్రహ్లాదరాయలను నవరత్న, బంగారు, వెండి, చెక్క, గజ రథాలపై ఊరేగిస్తారు.

ప్రత్యేక బస్సులు

ఉత్సవాలకు వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఎమ్మిగనూరు డిపో మేనేజర్ ప్రసాద్ తెలిపారు. మంత్రాలయం రోడ్డు(తుంగభద్ర రైల్వే స్టేషన్) నుంచి మంత్రాలయం, రాయచూర్, ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు, గద్వాల, హైదరాబాద్, బెంగళూరు, శ్రీశైలం, విజయవాడ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నమ్మకమే మైత్రీ బంధం

- అరవై వసంతాల స్నేహం
- నేడు స్నేహితుల దినోత్సవం





కర్నూలు వైద్య కళాశాలలో చదివే రోజుల్లో (ఫైల్)

స్నేహం వల్లే పిల్లలు సామాజికుల వుతారు. అన్ని రకాల అడ్డుగోడలు, పరిమి తులు దాటి మానవ జీవితం విస్తరించేది స్నేహంతోనే. అందువల్లే మైత్రీ అనుభవం చాలా విశాలమైనదీ, లోతైనదీ. రక్త సంబం ధాలెన్ని ఉన్నా స్నేహ బంధానికి జీవితంలో ముఖ్యమైన స్థానం ఉన్నది. 1935లో యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ ఆగస్టు మొదటి ఆదివారాన్ని స్నేహితుల రోజుగా ప్రకటించింది. అప్పటి నుంచి స్నేహితుల దినోత్సవం జరుపుకుంటున్నాం

- కర్నూలు (కల్చరల్)

ఇప్పుడు వాళ్లకు 80 ఏళ్లు దాటి ఉంటాయి. ప్రముఖ వైద్యులుగా సుదీర్ఘ కాలం ప్రజా సేవ చేశారు. ఇప్పుడు విశ్రాంత జీవితం గడుపుతున్నారు. వాళ్లే కర్నూలు మెడికల్ కాలేజీ తొలి బ్యాచ్ విద్యార్థులు. ఈ వృద్ధాప్యంలో కూడా ఆనాటి స్నేహాలను పదిలంగా దాచుకున్నారు. ఆ బృందంలో అనేక మంది కాలం చేశారు. మిగతా వాళ్ల మధ్య ఇప్పటికీ సజీవ మిత్ర బంధాలు ఉన్నాయి. ఎంత చెప్పుకున్నా ఆ రోజులు తిరిగి రావు కదా? అంటారు. ఐదేళ్ల ఎంబీబీఎస్ కోర్సులో అనునిత్యం ఒక అధ్యాయాన్ని నేర్చుకున్నట్లే సాగింది.. స్నేహ సాంగత్యం మాకు ఒక మధురానుభూతిని మిగిల్చింది.. ఐదేళ్ల ప్రొఫెషనల్ కోర్సు.. ఆ తర్వాత ముప్పయ్ ఏళ్లకు పైగా సాగిన వైద్య వృత్తిలో మామధ్య స్నేహ సుగంధం ఎప్పుడూ ఇంకిపోలేదు. 80 ఏళ్ల విశ్రాంత జీవితంలోనూ నూతనోత్తేజం ఇస్తూనే ఉంది.. వారంలో కచ్చితంగా మూడు సార్లన్నా కలుసుకుంటాం.. అంటున్నారు. మనిషి మెటీరియలిస్టిక్‌గా మారిపోయి, స్వార్థ చింతనతో అవసరాల మేరకే స్నేహాలు చేస్తున్న నేటి తరుణంలోనూ స్వచ్ఛమైన పాలూ నీళ్లలా వీరి స్నేహం ఉన్నదని చెప్పవచ్చు. స్నేహ సాంగత్యంలోని స్వచ్ఛత, పరస్పర గౌరవం, అభిమానం, నిర్మొహమాట విమర్శ, రాగద్వేషాలు లేకపోవడం వల్లే తమ బంధం నేటికీ పదిలంగా ఉన్నదని వారు చెబుతున్నారు. వారి స్నేహం వారి మాటల్లోనే..

బాల్యం నుంచే స్నేహం విలువ తెలపాలి



ఇరుగుపొరుగు ఉన్న ఇద్దరు పిల్లల్లో స్నేహం పెరుగుతుంది. కానీ చదువులో తల్లిదండ్రులు వారిద్దరి మధ్య పోటీతత్వం పెంచేస్తారు. దీంతో వారు మంచి స్నేహితులు కాలేరు. మంచి మార్కుల కోసం పోటీదారులు అవుతారు. బాల్యంలోనే స్నేహం గొప్పదనం తెలియజేయాలి. మేము చదువుకునే రోజుల్లో క్లాసులో ఎవరు ముందున్నా, ఎవరు వెనకున్నా అంతా కలిసే ఉండావాళ్లం. మాలో పోటీతత్వం ఉండేది కాదు. అంతా వైద్య విద్యార్థులమే అన్న భావన ఉండేది. కానీ నేడు చదువులో, ఉద్యోగంలో, మనం నివసించే చుట్టుపక్కల వారితో అనారోగ్యకరమైన పోటీ తత్వం పెరిగింది.

- ఎస్.క్రిష్టఫర్, రిటైర్డ్ ప్రిన్సిపల్, కర్నూలు వైద్య కళాశాల

మనిషి చుట్టూ సాంకేతిక గోడలు ఏర్పడ్డాయి



మా హయాంలో ఫోన్ చేయాలన్నా, మాకు ఫోను రావాలన్నా ట్రంక్ బుకింగే. ఎప్పుడో చాలా అత్యవసర పరిస్థితిల్లోనే ఉపయోగించేవాళ్లం. కానీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మనిషిని ఎదగనిచ్చిందే కానీ, మనసు ఎదగనివ్వలేదు. మన చుట్టూ సాంకేతిక గోడలు బలపడ్డాయి. స్నేహితుడు పొరుగు వీధిలో ఉంటే సైకిల్ వేసుకొని వెళ్లి, ఆప్యాయంగా పది నిమిషాలు మాట్లాడి, అతనిచ్చే చల్లటి మజ్జిగ తాగి వచ్చే రోజులు పోయాయి. మా బ్యాచ్ వైద్య విద్యార్థులం ఇప్పటికీ స్వచ్ఛమైన స్నేహంతో ఉన్నాం. అదే గొప్ప ఆనందం. మేం అప్పట్లో కూడా ఇలాగే ఉండేవాళ్లం. మా స్నేహం మారలేదు.

- డా.ఎం. సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ జిల్లా మలేరియా అధికారి

నేటి స్నేహాల్లో స్వచ్ఛత ఏదీ..?



నేటి స్నేహాల్లో స్వచ్ఛత మృగ్యమైంది. కలుషిత వాతావరణంలో స్నేహాలు ఏర్పడుతున్నాయి. మా కాలంలో ఈర్ష్య, ద్వేషయంకు తావులేదు. సినిమాలు చూడాలని ఉన్నా ప్రిన్సిపల్ వెంకట్రామయ్య, వైస్ ప్రిన్సిపల్ రామ్మూర్తి అంటే భయం. అప్పట్లో చాంద్, విక్టరీ, సాయిబాబా, రాధాకృష్ణ టాకీసు మాత్రమే ఉండేవి. ఒక ప్రొఫెసర్‌ను థియేటర్ వద్ద కాపలాగా ప్రిన్సిపల్ పంపించేవారు. ఆయన కన్నుగప్పి సినిమా చూసివచ్చేవాళ్లం. **- డా. రామచంద్రరావు, రిటైర్డు అడిషనల్ డైరెక్టర్**

ఆ నాటి స్నేహం అపురూపం



నా వయసు 80 సంవత్సరాలు. ఇంచుమించి మా స్నేహితులందరిదీ అదే వయసు. కర్నూలు మెడికల్ కాలేజీలో చదువుకొని, ఇక్కడే పనిచేసి, పదోన్నతులు పొంది, ప్రస్తుతం విశ్రాంత జీవితం గడుపుతున్నాం. మా స్నేహానికి సుమారు అరవై ఒక్క సంవత్సరాలు. 1957 బ్యాచ్‌కు చెందిన మేము 50 మంది ఉండేవాళ్లం. అందులో ఆరుగురు మహిళలు కూడా ఉన్నారు. 25 మంది కాలం చేశారు. మిగతా వారం ఇప్పటికీ దగ్గరగా ఉంటే కలుసుకుంటాం. దూరంగా ఉంటే ఫోన్లలో పలుకరించుకుంటాం. అందరం స్నేహంగా ఉండేవాళ్లం. హంద్రీ నదిలో ఈత కొట్టి, అక్కడే ఇసుకతెన్నెలపై ఒడ్డున కూర్చొని చదువుకునే వాళ్లం.

- డాక్టర్ వి. పాపయ్య గుప్తరిటైర్డ్ ఆప్తాల్మాలజీ ప్రొఫెసర్

నిస్వార్థంగా సాగిపోయేదే.



నేటి స్నేహాలన్నీ కేవలం ఆర్టిఫిషియల్‌గా కానవస్తాయి. 1957లో మేం వైద్య కళాశాల తొలిబ్యాచ్ విద్యార్థులం. 50 మంది ఉంటే అందరికీ అందరి పేర్లు గుర్తు. అలాగే ప్రొఫెసర్లు కూడా మాపేర్లు బాగా గుర్తు పెట్టుకొని దగ్గరికి పిలిచి చదువుతోపాటు, కుటుంబ సమస్యలు కూడా చర్చించేవారు. అవసరం అయితే డబ్బు సహాయం కూడా చేసేవారు. హాస్టల్ మేట్స్ మధ్య మంచి స్నేహబంధం ఉండేది.

- డా. వి.శ్రీనివాసులు, క్యాన్సర్ స్పెషలిస్ట్

స్నేహాలపై సోషల్ మీడియా ప్రభావం ఉంది




ఇరవై ఏళ్లుగా మానవీయ విలువలు కనుమరుగైపోయాయని సైకాలజిస్టులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనిషి సాంకేతిక పరిజ్ఞానం అవసరానికి తగిన్ట్లు వాడుకోవాలి. నేడు ఆ స్థితి లేదు. పక్కవాడితో స్నేహం చేయరు కానీ ఫేస్‌బుక్కుల్లో వెయ్యిమంది స్నేహితులు ఉంటారు. ఇక వాట్సాప్, ఈ ఛాటింగ్ తప్ప మంచి స్నేహితులతో మనసు విప్పి పది నిముషాలు మాట్లాడు కునే అవకాశం కోల్పోతున్నారు. మా బ్యాచ్ మెడికల్ విద్యార్థులం అందరం మంచి స్నేహాన్ని అనుభవిస్తున్నాం. మా స్నేహం మాకు అండగా నిలబడింది. ఇప్పటికీ మేం మంచి స్నేహితు లుగా ఉన్నామంటే ఆనాటి పునాది అలాంటిది. **- డా.రఘురామ గుప్తా, రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ (హెల్త్)**

మరికొందరి అనుభవాలు

స్నేహం మాధుర్యాన్ని అనుభవిస్తున్న మరికొందరి అభిప్రాయాలు ఇలా..

- కర్నూలు (న్యూసిటీ)


కుల మతాలకు లోబడనిది స్నేహం



ప్రస్తుతం బంధువులకంటే స్నేహితులపైనే ఎక్కువ నమ్మకం ఉంటోంది. మనం ఏ వాట్సాప్, ఏ ఫేస్ బుక్ చూసినా స్నేహితులతో సరాదాగా అంటూ ఫొటోలు మెసేజ్ చేస్తుంటారు. బంధువులతో అలా ఉండలేరు. నిజమైన స్నేహం దొరికితేనే జీవితంలో భరోసా ఉంటుంది. కుల మత తేడాలు లేనిదే స్నేహం. కల్మషం లేని స్నేహితులు దొరకడం ఒక గొప్పవరం.

- కె.చెన్నయ్య, ప్రిన్సిపాల్, ప్రభుత్వ టౌన్ జూనియర్ కళాశాల

బావిలో సరాదాగా బోడిశరాలు(కొర్రిలు) కొట్టేవాళ్లం



మాది తెర్నేకల్ గ్రామం. 1962 నుంచి 1968వరకు తెర్నే కల్ పాఠశాలలో చదువుకున్నాను. మా మిత్రులందరం ప్రతి ఆదివారం ఊరి చివరన ఉన్న బావికి ఈతకు వెళ్లి బోడిశ రాలు(కొర్రిలు) కొట్టేవాళ్లం. సరాదాగా చింతకా యలు, మామి డికాయలు తెంపుకుని ఉప్పు కారం కలుప ుకుని ఆనందంగా తినేవాళ్లం. చదువులో పోటీ పడేవాళ్లం. అప్పటి మిత్రులంతా సాదాసీదాగా ఉండేవారు. సాఫ్ట్‌బా ల్, ఫుట్‌బాల్, కోకో, కబడ్డీ తదితర క్రీడల్లో ఎంతో ఉత్సాహంగా స్నేహితుల మంతా గడిపేవాళ్లం. మా మిత్రులు ఇద్దరు సీపీఎంలో క్రియాశీల పదువుల్లో ఉన్నారు. పార్టీలు వేరైనా మా మధ్య విభేదాలు వచ్చేవికావు. ఇప్పటికీ మా మిత్రులు రాఘవరెడ్డి, జానకీరామ్‌రెడ్డి, సుమిత్రమ్మ, కొండగేరి శ్రీరాములు నిత్యం కలుస్తూ ఉంటాం. ఒకరినొకరం అప్యాయంగా పలకరించుం టాం.

- కే.పెద్దారెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ పెన్షనర్ల సంఘం

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

కరెంట్ అఫైర్స్


రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అబ్బాసీ

పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా పెట్రోలియం, సహజ వనరుల శాఖ మాజీ మంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ జూలై 29న నియమితులయ్యారు. ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ మోసం, అవినీతికి పాల్పడ్డారని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అతడిపై అనర్హత వేటు పడింది. పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో షరీఫ్‌తోపాటు కుటుంబ సభ్యులపై దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు వెలువ రించింది. తదుపరి ప్రధానిగా షరీఫ్ తమ్ముడు, పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి షెహనాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 45 రోజుల పాటు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా పనిచేస్తారు.

టిబెట్‌లో ఎక్స్‌ప్రెస్ మార్గం ప్రారంభం

ప్రపంచంలోనే ఎత్తయిన పీఠభూమి టిబెట్‌లో చైనా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రారంభించింది. కింఘై ప్రావిన్స్‌లోని గాంగ్వా కౌంటీని పుషు నగరంతో కలుపుతూ దీన్ని నిర్మించారు. 634.8 కి.మీ. పొడవైన ఈ మార్గం నిర్మాణానికి 25.6 వేల కోట్లను చైనా ఖర్చు చేసింది. సగటున 4 వేల మీటర్ల ఎత్తులో ఈ రహదారి ఉంటుంది. రహదారిలో 36 శాతం మంచునేల పెర్మాఫ్రాస్ట్‌పై నిర్మించారు. ఈ మార్గం ద్వారా యుషు, షినింగ్‌ల మధ్య ప్రయాణ సమయం 8 గంటలకు తగ్గింది.

చైనా గోడ కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గం

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గాన్ని చైనా నిర్మించనుంది. 2022 శీతాకాల ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న బీజింగ్, ఝూంగ్ జియాకు నగరాలను అనుసంధానించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా మహాకుడ్యానికి చెందిన బాడలింగ్ భాగం కింద 12 కి.మీ. పొడవైన సొరంగాన్ని తవ్వనున్నారు. గోడ కిందే 102 మీటర్ల లోతున 36 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రైల్వే స్టేషన్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణించనున్నాయి.

చైనా చేతికి శ్రీలంక రేవు

వ్యూహాత్మక హంబంటోటా రేవులో 70 శాతం వాటాను చైనాకు విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు 110 కోట్ల డాలర్ల ఒప్పందంపై జూలై 29న శ్రీలంక నౌకాయాన మంత్రి మహింద సమరసింఘే, కొలంబోలో చైనా రాయబారి జియాన్ లియాంగ్‌లు సంతకం చేశారు. నష్టాల్లో ఉన్న ఈ రేవును చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా మర్చంట్ పోర్ట్ హోల్డింగ్స్‌కు అప్పగిస్తారు. 99 ఏళ్ల పాటు ఈ లీజు ఒప్పందం కొనసాగుతుంది. ఈ ఒప్పందంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరాన్ అధ్యక్షుడిగా రోహానీ ప్రమాణం



ఇరాన్ అధ్యక్షుడిగా హసన్ రోహానీ ఆగస్టు 3న ప్రమాణ స్వీకారం చేశారు. రోహానీ 2013లో మొదటిసారి అధ్యక్షుడయ్యారు. 2015 అణు ఒప్పందం విషయంలో, ప్రపంచ దేశాల ఆంక్షల తొలగింపులో ఈయన కీలక పాత్ర పోషించారు. 2017 మేలో జరిగిన ఎన్నికల్లో రోహానీ 57 శాతం ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

లష్కరే కమాండర్ దుజానా హతం

లష్కరే తోయిబా టాప్ కమాండర్ అబు దుజానాను ఆగస్టు 1న భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్ జాతీయుడైన దుజానాను, అతని అనుచరుడు ఆరిఫ్ నబీదార్‌ను భద్రతా బలగాలు హతమార్చాయి. దుజానా దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తోయిబా చీఫ్ కమాండర్, ఏ+++ హోదా ఉగ్రవాది. 2013లో అబు ఖాసీం మరణించాక దుజానా లష్కరే టాప్ కమాండర్‌గా ఉన్నాడు.

క్రీడలు

హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేత వెటెల్

ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో వెటెల్ ఎఫ్ 1 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తన ఆధిక్యాన్ని 14 పాయింట్లకు పెంచుకున్నాడు. జూలై 30న బుడాపెస్ట్‌లో జరిగిన రేసులో వెటెల్ మొదటి స్థానంలో, ఫెరారీకే చెందిన రైకోనెన్ రెండో స్థానంలో నిలిచాడు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం



2024 ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరు 13న పెరూలోని లిమాలో జరిగే సమావేశంలో 2024కి పారిస్, 2028కి లాస్ ఏంజిల్స్‌ను ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఒసి) ప్రకటిస్తుంది. 2020 ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇవ్వనుంది. 2024 ఒలింపిక్స్‌కు పారిస్, లాస్ ఏంజిల్స్ పోటీ పడగా, 1924లో తొలిసారి ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చి వందేళ్లవుతున్న సందర్భంగా పారిస్‌కు అవకాశం ఇచ్చారు. వింటర్ ఒలింపిక్స్ 2022లో బీజింగ్‌లో జరుగుతాయి.


అవార్డులు

ఆచార్య కృష్ణకు జాతీయ ప్రతిభా అవార్డు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ ఎర్త్ అండ్ స్పేస్ సైన్సెస్'లో ఆచార్యుడిగా పనిచేస్తున్న కె.ఎస్.కృష్ణ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అవార్డును అందుకొన్నారు. భూశాస్త్ర మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జూలై 27న ఈ అవార్డును అందజేశారు. ఈ సంవత్సరం జియో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి డా.కె.ఎస్ కృష్ణ ఎంపికయ్యారు. 1984లో గోవాలోని సముద్ర అధ్యయన జాతీయ సంస్థలో శాస్త్రవేత్తగా చేరి, ముఖ్య శాస్త్రవేత్త స్థాయికి ఎదిగిన ఆయన హెచ్‌సియు ఆహ్వానం మేరకు ఇటీవలే ఆచార్యుడిగా చేరారు. ఎన్ఐఓలో చేసిన పరిశోధనలకు కృష్ణ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష



ఉత్తర కొరియా నెల రోజుల్లో రెండోసారి ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. 2017 జూలై 28న 'హ్వాసాంగ్-14' అనే క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్షిపణి 3724.9 కిలోమీటర్ల ఎత్తుకు చేరి 998 కి.మీ. ప్రయాణించింది. తూర్పు తీరానికి చేరువలో సముద్రంలో పడిపోయింది. దీని పరిధి 10 వేల కి.మీ. ఉత్తర కొరియా, రష్యా, ఇరాన్‌లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా సెనెట్ ఒక తీర్మానం చేసిన మరుసటి రోజే కొరియా ఈ పరీక్షలను జరిపింది. 750 కిలోల వార్ హెడ్‌తో ఈ క్షిపణి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలను చేరగలదు.


తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'

భారత్ తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'ను రూపొందించింది. చెన్నై సమీపంలోని అవడిలోని ట్యాంక్ పరిశ్రమలో దీన్ని తయారు చేశారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 'కంబాట్ వెహికిల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ని ప్రదర్శించారు. ఈ యుద్ధ ట్యాంక్‌లు మూడు రకాలు. నిఘా, మందుపాతరల గుర్తింపునకు వీటిని ఉపయోగించనున్నారు.

స్మృతి

ప్రొఫెసర్ పి.ఎం.భార్గవ

ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ వ్యవస్థాపక



డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ ఆగస్టు 1న హైదరాబాద్‌లో మరణించారు. 1928లో రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జన్మించిన ఆయన లక్నో యూనివర్సిటీ నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. 1950-53 మధ్య ఐఐసీటీలో, 1953-56 మధ్య విస్కాన్సన్ వర్సిటీలో పనిచేశారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. సీసీఎంబీ వ్యవస్థాపక సంచాలకుడిగా 1977లో బాధ్యతలు స్వీకరించి 1990 వరకూ కొనసాగారు.

స్వయం ఉపాధి


మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మయోనైజ్ అంటే క్రీమీగా చిక్కగా ఉండే సాస్ / డ్రెస్సింగ్ పదార్థమని అందరికీ తెలుసు. దీన్ని వెజిటబుల్ నూనెలు, కోడిగుడ్డు సొన, నిమ్మరసం లేదా వెనిగర్, సీజనింగ్ లేదా ప్రిజర్వేటివ్స్‌తో తయారు చేస్తారు. శాకాహారుల కోసం కోడిగుడ్డు లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ సాస్ తెలుపు, పసుపు వర్ణాల మిశ్రమంగా కనిపిస్తుంది. రుచిలో కొంచెం తియ్యదనం ఉంటుంది.

మయోనైజ్



వాడకం

మయోనైజ్‌ను ప్రధానంగా ఆహార పదార్థాల తయారీలో, వినియోగంలో విస్తృతంగా వాడతారు. సలాడ్స్, శాండ్‌విచ్‌లు బర్గర్స్ తయారీలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మందుల తయారీ, పెయింట్స్, కోటింగ్స్, మేకప్ ఉత్పత్తులు, డిటర్జెంట్స్ తయారీలో కూడా వినియోగిస్తారు. బేకరీ ఉత్పత్తులు, కాన్ఫెక్షనరీ ఉత్పత్తుల తయారీలో విస్తృతంగా వాడుతు న్నారు. ఆహార పదా ర్థాలకు పరిమ ళాన్ని అందించి ఆకర్షణీయంగా కనిపించేందుకు కూడా మయోనైజ్‌ను వినియోగిస్తారు.

చరిత్ర

ఈ సాస్‌ను 1756లో ఫ్రెంచ్ చెఫ్ Due de Richelieu కనుగొన్నారు. ఆ తరవాత ప్రపంచ వ్యాప్తంగా వివిధ ముడిపదార్థాలతో పలు రుచులతో దీన్ని తయారు చేస్తున్నారు. అమెరికాలో అత్యధిక పరిమాణంలో వినియోగించే కండిమెంట్‌గా ఇది గుర్తింపు పొందింది.

ఇండియన్ మార్కెట్

2014 నివేదిక ప్రకారం మన దేశంలో మయోనైజ్ మార్కెట్ పరిమాణం రూ.350 నుంచి 400 కోట్ల వరకు ఉందని తెలుస్తోంది. ఏటా 25 శాతం వరకు వృద్ధి పొందుతోంది.

దేశీయ మార్కెట్ వృద్ధికి కారణాలు

మారుతున్న పట్టణ ప్రజల జీవన విధానం, పట్టణాల నుంచి నగరాలకు పాకుతున్న ఆధునిక జీవన శైలీ, ఆన్‌లైన్ స్టోర్స్, సూపర్ మార్కెట్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉండటం, విదేశీ ప్రయాణాలు పెరగడం వంటి కారణాల వల్ల మయోనైజ్ సాస్‌కు డిమాండ్ పెరుగుతోంది.

తయారీకి కావల్సిన యంత్ర పరికరాలు

● హై స్పీడ్ మిక్సర్ ● ట్రాన్స్‌ఫర్ పంపు ● హోమోజినైజర్ ● న్యూమాటిక్ ఫిల్లర్. ● బ్యాండ్ సీలర్ ● స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ● టేబుల్

ముడి పదార్థాలు

మయోనైజ్ సాస్‌ను మూడు రకాలుగా తయారు చేస్తారు.
● గుడ్డు సొనతో తయారుచేసిన మయోనైజర్ ● ఎగ్‌లెస్ లేదా వెజిటబుల్ మయోనైజర్ ● హెర్బల్ మయోనైజర్. వీటికి ప్రధానంగా సోయాబీన్ ఆయిల్, ఆవనూనె, వైట్ వెనిగర్, ఉప్పు, ఇంగువ, తులసి నూనె, కరివేపాకు నూనె, గుడ్లు, ప్రిజర్వేటివ్ వంటివి అవసరం.

తయారీ విధానం

సహజంగా కలిసే లక్షణాలు లేని రెండు లేదా అంత కంటే ఎక్కువ వంట నూనెలను హైస్పీడ్ మిక్సర్‌లో నిదానంగా కలుపుతారు. మధ్య మధ్యలో ఇతర ముడి పదార్థాలను నిర్ణీత పరిమాణంలో కలుపుతూ గట్టి పేస్ట్ లా తయారు చేస్తారు. ఈ పేస్ట్‌నే మయోనైజర్ లేదా మాయో అని పిలుస్తారు. దీన్ని పెట్ బాటిల్స్, ప్లాస్టిక్ పౌచ్‌ల్లో ప్యాక్ చేసి మార్కెట్‌కు తరలిస్తారు.

ఆరోగ్య ప్రాముఖ్యం

మయోనైజ్ అనేది ఒక సమతులాహార పదార్థం. ఇది పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను అదించడమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే సోయాబీన్ ఆయిల్, ఆవ నూనెల్లోని ఆల్ఫా లినోలిక్ యాసిడ్, అత్యావశ్యక ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బితోపాటు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు శరీరానికి ఆరోగ్యాన్ని అందిస్తాయి.

మార్కెటింగ్

చైనీస్ రెస్టారెంట్స్, పిజ్జా, బర్గర్ తయారీ సంస్థల్లో నేరుగా మార్కెట్ చేసుకోవచ్చు. గృహ వినియోగదారుల కోసం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల ద్వారా మార్కెటింగ్ చేసుకోవాలి. ఇటీవల ఆన్‌లైన్ వ్యాపారం వృద్ధి చెందుతోంది. కాబట్టి సంబంధిత వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నట్లయితే లాభదాయకంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు: పరిశ్రమ సామర్థ్యం: గంటకు 100 కిలోలు
పరిశ్రమ వ్యయం: రూ. 25 లక్షలు

What was the time taken by car..


QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   (1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465
2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   (1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894
3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
   (1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45
4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
   (1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785
5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   (1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	**P**	**Q**
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
   (1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
   (5) None of these
7. What was the time taken by Car Q on Wednesday?
   (1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
   (5) None of these
8. What was the average time taken by Car P in all the five days?
   (1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
   (5) None of these
9. What was the average distance travelled by Car P and Q on Thursday?
   (1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
   (5) None of these
10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
   (1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
   (5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
   (1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220
12. 50 44 52 80 134 220 ?
   (1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324
13. 1115 608 355 229 166.5 ?
   (1) 134.50 (2) 135 (3) 135.30
   (4) 135.75 (5) None of these
14. 220 219 223 196 212 (?)
   (1) 138 (2) 87 (3) 127 (4) 327
   (5) None of these
15. 62 74 98 134 182 ?
   (1) 232 (2) 233 (3) 222 (4) 223
   (5) None of these
16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
   (1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
   (5) None of these
17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
   (1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
   (5) None of these

18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
   (1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
   (3) 12 litres/min (4) 16 litres/min
   (5) $\frac{27}{2}$ litres/min

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
$\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? \approx 60$
$\Rightarrow 175 - 320 + ? = 60$
$\Rightarrow ? = 320 + 60 - 175 = 205$

2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
$\Rightarrow ? = 7839 \div \frac{7}{100} \times 880 + 618$
$= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
$= 127.25 + 618 = 745.25 \approx 744$

3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
$\approx 50 \times 27 \div 30 = 45$

4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$
$\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
$= \frac{1}{7}(6785 + 996.44)$
$= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$

5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
$\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
$\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
$\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18} = 5$ hrs.

7. (1) Required time $= \frac{160}{10} = 16$ hrs.

8. (2) Required average
$= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
$= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.

9. (4) Required average
$= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km

10. (2) Required difference
$= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :

16 37 75 140 **247** 416
+21 +38 +65 +107 +169
+17 +27 +42 +62
+10 +15 +20

12. (1) The number series is :
$1^3 + 7^2 = 50$
$2^3 + 6^2 = 44$
$3^3 + 5^2 = 52$
$4^3 + 4^2 = 80$
$5^3 + 3^2 = 134$
$6^3 + 2^2 = 220$
$7^3 + 1^2 =$ **344**

13. (4) The number series is :

1115 608 355 229 166.5 **135.75**
–507 –253 –126 –62.5 –30.75
+254 +127 +63.5 +31.75

14. (2) The number series is :
$220 + (1)^3 = 219$
$219 + (2)^3 = 223$
$223 + (-3)^3 = 196$
$196 + (4)^3 = 212$
$212 + (-5)^3 =$ **87**

15. (5) The number series is :
62 + 12 = 74
74 + (12 × 2) = 98
98 + (12 × 3) = 134
134 + (12 × 4) = 182
182 + (12 × 5) = **242**

16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
∴ Amount of milk = 40 litre & water = 16 litre
He replaces 21 litre milk and water mixture.
Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
New amount of milk = (40 – 15) = 25 litre
New amount of water = (16 – 6) = 10 litre
He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
Amount of milk added = 9 litre
Amount of water added = 6 litre
Amount of honey added = 6 litre
New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
$\Rightarrow ak = 2$ litre & $bk = 2$ litre
$\Rightarrow a : b = 1 : 1$

17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
Total amount $= \frac{61}{25} \times 15000 =$ ₹ 36600
Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$
= ₹ 3600

18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
$\Rightarrow 8(2a - b) = 60$
$\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
Thus, the flow rate of outlet becomes greater than the inlet.
$\Rightarrow 1.5\,b \geq 2\,a$
$\Rightarrow b \geq \frac{4a}{3}$
Thus, minimum $b = \frac{4a}{3}$
Substituting in equation (i)
$\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
$\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
$\Rightarrow a = \frac{45}{4}$ litres/min
$= 4 \times \frac{45}{12} = 15$ litres/min
Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఎఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ

అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.

డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీ రింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్

అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్ఆర్ఇజిఎ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.

మొత్తం ఖాళీలు: 77

పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8

అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 50

పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2

అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017

వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.

సీట్ల సంఖ్య: 100

అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.

జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017

దరఖాస్తు ఫీజు: రూ.300

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017

వెబ్‌సైట్: www.gitam.edu

1012 మందిని గుర్తించాం: ఎంఈవో

చాగలమర్రి: మండలంలోని 1012 మంది బడి బయట ఉన్న పిల్లలకు సంబంధించిన విద్యార్థి గణన సర్వేను పూర్తి చేసినట్లు ఎంఈవో అనూరాధ తెలిపారు. ప్రజా సాధికార సర్వే ప్రకారం బడి బయట ఉన్న పిల్లలను విద్యార్థి గణన సర్వేలో ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించామని తెలిపారు. నివేదికలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని తెలిపారు.బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 14 ఏళ్ల లోపు పిల్లలను గుర్తించామని తెలిపారు.

వర్షం కోసం పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

చాగలమర్రి: మండల కేంద్రం లోని గాంధీబజార్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ఆర్యవైశ్య మహిళలు వర్షం కోసం శనివారం ఆంజనేయస్వామి వ్రత మహోత్సవం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు చేపట్టారు. వరుణుడు కరుణించి వర్షం కురిపించాలంటూ కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రఘురాం, రవి, కృష్ణప్రసాదు, నాగేంద్రగుప్త, రమణ, వాసవీ మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

సంజీవరాయుడికి ప్రత్యేక పూజలు

చాగలమర్రి: శ్రావణమాసం సందర్భంగా మల్లేవేముల గ్రామ సమీపంలోని సంజీవరాయస్వామికి శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. రు. మహిళలు సంజీవరాయ వ్రత మహోత్సవం, ఆకుపూజ నిర్వహించారు. చెన్నకేశవ, శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవ నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఈవో మద్దిలేటి, కమిటీ సభ్యులు విశ్వనాథ్‌రెడ్డి, జయదేవరెడ్డి, టీడీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి, నరసింహారెడ్డి, ఆలయ సిబ్బంది వెంకటరమణ, రఘు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డలకు ఆరోగ్యం

● వారోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుమారి


కోటకొండలో ర్యాలీలో పాల్గొన్న చిన్నారులు

రుద్రవరం: తల్లిపాలతో పిల్లలకు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుమారి అన్నారు. కోటకొండ, శ్రీరంగాపురం, డి.కొట్టాల, చిన్నకంబలూరు, మందలూరు, ఆలమూరు గ్రామాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో తల్లిపాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యకర్తలు రాజ్యలక్ష్మి, పద్మావతి, సరస్వతి పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో..

పిల్లలకు తల్లిపాలు పట్టించటం ద్వారా మేధాశక్తి పెరుగుతుందని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక రెండవ, నాలుగో అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పుట్టిన పిల్లలను మొదలుకొని ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా తాపించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఫక్రున్‌బీ, రాజేశ్వరి, ఆయాలు పాల్గొన్నారు.

శిరివెళ్లలో..

ముర్రు పాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అంగన్‌వాడీ కార్యకర్తలు వసుంధర, సుభద్ర, రాజేశ్వరి తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శిరివెళ్లలో గర్భిణులు, చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో ఆయాలు మద్దమ్మ, విజయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.



శిరివెళ్లలో..

పాత నేరగాళ్లపై నిఘా

● రేంజర్ శ్రీరాములు

రుద్రవరం: నల్లమల సరిహద్దుల్లో భాగంగా రుద్రవరం రేంజిలో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడిన పాత నేరగాళ్ల కదలికలపై నిఘా పెట్టామని రేంజర్ శ్రీరాములు అన్నారు. స్థానిక రేంజి కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ రేంజిలోని అహోబిలం, చాగలమర్రి, తండా, ఇంకా పలు గ్రామాలలో ఉన్న పాత నేరగాళ్ల కదలికలపై నిఘా పెట్టామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అక్రమ రవాణకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నూతల సెక్షన్ ఆఫీసర్ రాజమ్మ, బీట్ ఆఫీసర్ రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం: ఏఈ

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు, చింతలచెరువు, డి.వనిపెంట గ్రామాల్లో రూ.30 లక్షలతో చేపడుతున్న పూడికతీత పనులు వేగవంతం చేసినట్లు మైనర్ ఇరిగేషన్ ఏఈ భాస్కర్ తెలిపారు. చెరువుల్లో మట్టిని రైతులు పొలాలకు ట్రాక్టర్ల ద్వారా తరలించుకుంటున్నారని తెలిపారు. వర్షాలు కురిసేలోపు పూడికతీత పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.

15 మందిపై బైండోవర్ కేసు

రుద్రవరం: మండలంలో 15 మందిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ హనుమంతయ్య శనివారం తెలిపారు. ఎర్రగుడిదిన్నె వెంకటేశ్వర్లు అలియాస్ రఘు, పేరూరు గ్రామానికి చెందిన యానాది రామాన్జి, చిలుకలూరు గ్రామానికి చెందిన చాకలి పుల్లయ్య, రాజు, రమేష్, శీను, బి.నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బాలరాజు, ఆలమూరు గ్రామానికి చెందిన బంగి సుంకన్న, హరినగరం గ్రామానికి చెందిన ప్రసాదరావు, శ్రీనివాసులు, నాగులవరం గ్రామానికి చెందిన చాకలి బుజ్జి, నాగన్న, నరసాపురం గ్రామానికి చెందిన రాజేష్, ప్రభుదాస్‌పై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి: డీఎస్పీ



మాట్లాడుతున్న డీఎస్పీ చక్రవర్తి

ఆళ్లగడ్డ: విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని డీఎస్పీ చక్రవర్తి పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ ప్రజ్ఞ నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్ హేమలతారెడ్డి అధ్యక్షతన శనివారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. ఆర్టీసీ డీఎం కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవాలని సూచించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వినోద్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా, ఉత్సాహంగా ఉండాలని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ సీనియర్స్ జూనియర్స్ విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. జిల్లా ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యక్షుడు అమీర్‌బాషా మాట్లాడుతూ చదువుతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

'గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి'


సామూహిక సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

చాగలమర్రి: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్లు సూచించారు. మండల కేంద్రంలోని 17వ అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలను శనివారం అంగన్‌వాడీ వర్కర్లు నిర్వహించారు. గర్భిణులకు పసుపు, కుంకుమ, పండ్లు, రవిక, గాజులు అందజేశారు. అంగన్‌వాడీ వర్కర్లు మాట్లాడుతూ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు చంద్రకళ, రెహెనా, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, ఉమాదేవి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ సమతుల్యం

● ఇంటికొక మొక్క నాటి సంరక్షించాలి ● అటవీ అధికారి వెంకటసుబ్బయ్య

రుద్రవరం: మొక్కలతో పర్యావరణ సమతుల్యం సాధ్యమని అటవీ ఆలమూరు సెక్షన్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య అన్నారు. మండలంలోని ఆలమూరు, నరసాపురం రహదారిలో ఉన్న ఈద్గాలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్గా ఆవరణలో 100 మొక్కలు నాటామని తెలిపారు. కానుగ, వేప, తాండ్ర జాతి మొక్కలు నాటామని తెలిపారు. ఇంటికి ఒక మొక్కను నాటితే ఊరూరా వనం అవుతుందని అన్నారు. మొక్కలు పెంచటంతో స్వచ్ఛమైన గాలి, నీడ, ఫలాలు అందుతాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రామేశ్వరి, హుసేన్‌బాషా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో..

మొక్కలతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మీగౌరి అన్నారు. వనం-మనంకార్యక్రమంలో భాగంగా శనివారం అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో 600 మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో చాగలమర్రి డివిజన్ ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ ఆశీర్వాదం, డిప్యూటీ రేంజి ఆఫీసర్ వెంకటస్వామి, పాఠశాల ప్రిన్సిపాల్ దాదాపీర్, కొండయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న అటవీ అధికారులు

ఆళ్లగడ్డలో..

సమాజంలోని ప్రతి మనిషి మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని విశ్వశాంతి పాఠశాల అధినేత శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. విశ్వశాంతి పాఠశాల అదనపు భవనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

37 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు: పశువైద్యాధికారి

ఉయ్యాలవాడ: మండలంలో 37 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేయటానికి అనుమతులు వచ్చాయని పశువైద్యాధికారి పుల్లయ్య శనివారం తెలిపారు. తుడుమల దిన్నెలో 7 ఎకరాల్లో, అల్లూరులో 20 ఎకరాలు, బోడెమ్మ నూరులో 9, మాయలూరు ఒక ఎకరాలో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎకర గ్రాసం పెంపకానికి ఏడాదికి రూ.36 వేలు కౌలు, రెండేళ్ల పాటు గ్రాసాన్ని పెంచితే రూ.77,204 ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. రైతులు పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసుకోవటానికి ముందుకు రావాలని ఆయన సూచించారు.

ఆ జీవోలను వెంటనే రద్దు చేయాలి: సీఐటీయూ

ఆళ్లగడ్డ: నగర పంచాయతీ కార్మికుల హక్కులను భంగపరుస్తూ విడుదల చేసిన 159, 160, 279 జీవోలను రద్దు చేయాలని సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నగర పంచాయతీ కార్యాలయం ఎదుట శనివారం కార్మికులతో కలిసి నల్లబ్యాడ్జీలు నోటికి కట్టుకొని, ప్లకార్డులతో ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ జీవో 151 అమలు చేసి సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రూ.18 వేలు కనీస వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల కష్టాన్ని, హక్కులను భంగపరిచేవిధంగా ప్రభుత్వం పై జీవోలను విడుదల చేసిందని, వాటిని వెంటనే రద్దు చేయక పోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు చిన్న సుబ్బరాయుడు, నర్సరాముడు, రత్నం, జయరాముడు, రాజశేఖర్, ఆంజనేయులు, కృపానందం, వెంకటయ్య, జ్ఞానమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు, కార్మికులు

హజ్ యాత్రికులు దేశ గౌరవాన్ని పెంచాలి

● ప్రభుత్వ ప్రధాన ఖాజీ మహమ్మద్ సాదిక్

ఆళ్లగడ్డ: హజ్ యాత్రికులు తమ గుణగణాల ద్వారా దేశ ప్రతిష్టను, గౌరవాన్ని పెంచాలని ప్రభుత్వ ప్రధాన ఖాజీ మహమ్మద్ సాదిక్ సూచించారు. పట్టణంలోని ఆల్ఫా పాఠశాలలో హజ్ యాత్రికులకు శనివారం శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం నుంచి హజ్‌కు వెళ్తున్న 16 మంది పాటించాల్సిన నియమాలు, వ్యవహారాలు, ప్రవర్తన మొదలన విషయాలను ఖాజీ వివరించారు. ఇస్లాం మూలాలలో హజ్ ప్రధాన మూలమని, అర్హత కలిగిన ప్రతి ముస్లిం హజ్ యాత్ర చేయాలని సూచించారు. హజ్ ఐక్యతకు, త్యాగానికి మారుపేరని అన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమీర్‌బాషా, ముస్లింలు పాల్గొన్నారు.


హజయాత్రికులకు అవగాహన కల్పిస్తున్న ఖాజీ

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

● గణేశ్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు టీఎంసీ వేణుగోపాల్


కరపత్రాలు విడుదల చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఆళ్లగడ్డ: గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు టీఎంసీ వేణుగోపాల్, ప్రముఖ న్యాయవాది నీలకంఠం సూచించారు. పట్టణంలోని భారతి విద్యామందిరంలో శనివారం గణేష్ ఉత్సవ కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వినాయక చవితి ఈనెల 25వ తేదీన విగ్రహాలను ప్రతిష్ఠించి 29న నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వేడులకు ప్రశాంతంగా జరిగేలా పట్టణ ప్రజలు, అధికారులు తమ వంతు సహకారాన్ని అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఉత్సవ నియమ నిబంధనలతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు.

కార్యక్రమంలో పడకండ్ల లాయర్ మల్లికార్జున్‌రెడ్డి, భారతి విద్యామందిరం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వ లక్ష్మీనారసింహుడికి ప్రత్యేక పూజలు

శిరివెళ్ల: సర్వ లక్ష్మీనరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల, గిద్దలూరు, గాజులపల్లె తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు రంగనాయకులుస్వామి, పవన్‌కుమార్‌శర్మ నారసింహుడికి విశేష పూజలు నిర్వహించారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	గౌతమ్‌నంద
భవాని:	ఫిదా
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	దర్శకుడు
రామలక్ష్మి:	బహుబలి-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	50
వంకాయలు	30
బంగాళాదుంప	22
మట్టికాయలు	40
బీన్స్	40
కాకరకాయలు	40
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	40
ఉల్లిగడ్డలు	15
చిక్కుడు కాయలు	50
అల్లం	80

రేపు ఆలయం మూసివేత

ఆళ్లగడ్డ: అహోబిల లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని చంద్రగ్రహణం దృష్ట్యా మూసివేస్తున్నట్లు సోమవారం సాయంత్రం 4 గంటలకు ఈవో కామేశ్వరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలన్ శనివారం తెలిపారు. ఆలయాన్ని మరుసటి రోజు తెల్లవారుజామున తెరిచి స్వామివారికి అభిషేకించి దేవాలయాన్ని తెరుస్తామని తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళకు గాయాలు

చాగలమర్రి: మండల కేంద్రంలోని భూమా కాలనీకి చెందిన మహిళా రైతు చెన్నమ్మ శనివారం విద్యుదాఘాతంతో గాయాలపాలయ్యారు. అయితే వారి గెదె మాత్రం గురై చనిపోయింది. విద్యుత్‌శాఖ వారు విద్యుత్ సరఫరా నిలిపి వేసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్ ఏఈ మద్దిలేటి మృతి చెందిన గేదెను పరిశీలించారు. ప్రమాద బీమా సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వేలానికి ముందుకురాని కాంట్రాక్టర్లు

రుద్రవరం: రుద్రవరం ఫారెస్టు కలప డిపోలో శనివారం సంద్ర కలప దుంగలకు ఫారెస్టు అధికారులు వేలం నిర్వహించారు. ఈ వేలానికి సంద్ర దుంగలు 8 లాట్లు ఏర్పాటు చేశారు. కాంట్రాక్టర్లు ముందుకు రాక పోవటంతో ఫారెస్టు రేంజర్ వెనుతిరిగారు. ఒక్క దుంగ కూడా వేలంలో వేలం వేయలేదని రేంజర్ జడేంజా తెలిపారు.

53 కేంద్రాల్లో బాలమృతం: ఏసీడీపీవో

చాగలమర్రి: మండలంలోని 53 అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలమృత పథకం అమలు చేసినట్లు ఏసీపీడీవో సావిత్రిదేవి తెలిపారు. పెద్దబోదనంలో శనివారం తల్లిదండ్రుల సమా వేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కేంద్రాలలో బాలమృతం సక్రమంగా నిర్వహించాలని కార్యకర్తలను ఆదేశించారు. చిన్నారులకు పాలు, గుడ్లు అందించాలని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించపోయినా, కేంద్రాలు సరిగ్గా నిర్వహించకపోయినా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దస్తగిరమ్మ, అంగన్‌వాడీ వర్కర్ రామసుబ్బమ్మ, మహిళలు పాల్గొన్నారు.

వృద్ధురాలికి తీవ్రగాయాలు

శిరివెళ్ల: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై గోవిందపల్లె వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో గుర్తు తెలియని వృద్ధురాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. వాహనం అతి వేగంగా వృద్ధురాలి కాళ్లపై నుంచి వెళ్లటంతో వృద్ధురాలు తీవ్రంగా గాయపడ్డారు. 108 సిబ్బంది నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వృద్ధురాలు పేరు, గ్రామం కూడా వెల్లడించటం లేదని 108 వాహన సిబ్బంది తెలిపారు.


తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు

'ఫిజియోథెరపీతో అవయవాల్లో చలనం'

ఉయ్యాలవాడ: ఫిజియోథెరపీతో దివ్యాంగుల అవయవాల్లో చలనం వస్తుందని ఫిజియోథెరపిస్టు స్వర్ణలత అన్నారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో శనివారం 16 మంది దివ్యాంగులకు వ్యాయామ చలనం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రతి రోజు వీలైనంతగా వ్యాయామం చేయాలని సూచించారు. ప్రతి వారం జరిగే ఫిజియోథెరపీ కార్యక్రమానికి దివ్యాంగులు తప్పక హాజరవ్వాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ రామకృష్ణ, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు రఘునాథ్‌రెడ్డి, గురునాథం తదితరులు పాల్గొన్నారు.


చిన్నారులకు ఫిజియోథెరపీ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 6


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ పదవులు లభిస్తాయి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. బదిలీలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నీచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.


మిథునరాశి:(మే21-జూన్21): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.


కర్కాటకరాశి:(జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు.


సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధు మిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖుల సహకారంతో విద్యాసంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై ఒక నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వ్యవసాయ యాంత్రికీకరణపై శిక్షణ

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ అమలులో ప్రభుత్వ కొత్త విధానంపై ఏడీఏలు, ఎంవోలు, ఎంపీఈవోలకు సోమవారం అవగాహన కల్పించనున్నట్లు వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. వ్యవసాయ పరికరాలు కావాల్సిన రైతులు ఈ సంవత్సరం నుంచి పరికరం పూర్తి ధరను కంపెనీ డీలరుకు చెల్లించాల్సి ఉంటుందని, సబ్సిడీని రైతు బ్యాంకు అకౌంట్‌కు జమ అవుతుందని ఆమె చెప్పారు.

'ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లు నమోదు చేసుకోవాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): 2017-18 విద్యా సంవత్సరానికి ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్లను ఆన్‌లైన్‌లో 15వ తేదీ లోగా నమోదు చేసుకో వాలని డీఈవో తాహెరా సుల్తానా ప్రాథమికోన్నత, ఉన్నతస్థాయి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. నమోదు చేసుకోని ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోలు వారి పరిధిలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు.

'10న విద్యాసంస్థల బంద్'

కర్నూలు(ఎడ్యుకేషన్): విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని 10వ తేదీ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు తెలిపారు. శనివారం సీపీఐ కార్యాలయంలో వారు బంద్ పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, కార్యదర్శి రంగన్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూసివేసిన సంక్షేమ వసతి గృహాలను తిరిగి ప్రారంభించాలని, హాస్టళ్ల విదార్థులకు కాస్మోటెక్స్, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నిర్భంధ విద్యను అందించాలని కోరారు. బంద్‌కు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. సమావేశంలో నాయకులు శివ,రాజేష్, సోమన్న, ప్రతాప్, జునైద్‌భాషా, అశోక్, అనిత పాల్గొన్నారు.

లోకల్ టూరిజం ప్రాజెక్టులను లీజుకివ్వాలి

● కలెక్టర్ సత్యనారాయణ


టూరిజం అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(న్యూసిటీ): 2015-16 సంవత్సరానికి జిల్లాలో ఇప్పటి వరకు పూర్తి చేసిన లోకల్ టూరిజం ప్రాజెక్టులను లీజుకు ఇవ్వాలని కలెక్టర్ సత్యనారాయణ టూరిజం అధికారులను ఆదేశించారు. శనివారం తన చాంబర్‌లో జేసీ-2 రామస్వామి, డీఈవో తాహెరాసుల్తానా, టూరిజం ఆర్‌డీ గోపాల్, జిల్లా యువజన సంక్షేమ అధికారి సుధాకర్‌రెడ్డి, టూరిజం డీవీఎం బాబుజీ, పర్యాటక శాఖ అధికారి వెంకటేశ్వర్లుతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. 2017-18 సంవత్సరానికి కొత్త ప్రాజెక్టును గుర్తించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను గుర్తించి వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుక	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	14	3390	4412
ఆముదం	2	3967	3981
ఉల్లి	690	910	2700
శనగలు	1	3570	4668
కందులు	71	2410	3712

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	241	3419	5567
వేరుశనగ	25	3367	4769
ఆముదం	7	3872	3872

ప్రధానమంత్రి ఆవాజ్ యోజన రుణ గ్రహీతలకు 3 నుంచి 4 శాతం వడ్డీ రాయితీ

• ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న వెంకటేశ్వరరెడ్డి

ఆదోని(అగ్రికల్చర్): ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద తమ బ్యాంక్‌లో రుణాలు తీసుకున్న వారికి 3 నుంచి 4 శాతం వడ్డీ రాయితీ ఇస్తున్నామని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఖాతాదారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు, చిన్నతరహా, సూక్ష్మ వ్యాపారులకు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ.2,200 కోట్లను రుణంగా ఇచ్చినందుకు తమ బ్యాంకు 5 అవార్డులు వచ్చాయని చెప్పారు. ఖాతాదారులకు మరిన్ని సంతృప్తికర సేవలందించేందుకు పనితనాన్ని మెరుగుపరుచుకుంటామని చెప్పారు.కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తమ బ్యాంకుకు రూ.22,800 కోట్ల టర్నోవర్ ఉందని పేర్కొన్నారు. సమావేశంలో రీజినల్ మేనేజర్ రామసుబ్బారెడ్డి, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, నాగేష్ పాల్గొన్నారు.

మినీ థియేటర్ల ఏర్పాటుకు ఈ-టెండర్లు

• ఆర్టీసీ కమర్షియల్ ప్రాజెక్టు ఈడీ శశిధర్


సమావేశంలో మాట్లాడుతున్న శశిధర్

కర్నూలు(రూరల్): ఆర్టీసీ ఖాళీ స్థలాల్లో మినీ థియేటర్ల ఏర్పాటుకు ఈ-టెండర్స్ పిలవాలని ఆర్టీసీ కమర్షియల్ అండ్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశిధర్ ఆదేశించారు. శనివారం జిల్లాకు వచ్చిన ఆయన కర్నూలు-2 డిపో గ్యారేజీలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. టెండర్ ఫారంలో నియమ నిబంధనలు వారికి వివరించారు. కర్నూలు, ఆదోని, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో 15 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేలా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఈ టెండర్లు పిలువాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కర్నూలు -1 డిపో సిబ్బందితో సమావేశ మయ్యారు. ఈ నెల 26తో ఏఎన్ఎల్ పార్సిల్ సర్వీసు ఆర్టీసీతో చేసుకున్న ఒప్పందం రద్దు అవుతుందని, 27 నుంచి పార్సిల్ రవాణా సంస్థనే చూసుకుంటుందన్నారు. వ్యాపార సదుపాయ కర్తలకు పార్సిల్ లగేజీపై 7 శాతం కమీషన్ ఇస్తామన్నారు. సమావేశంలో కడప జోన్ మార్కెటింగ్ అండ్ కమర్షియల్ డిప్యూటీ సీటీఎం వెంకటేశ్వరరెడ్డి, కర్నూలు ఇన్‌చార్జి ఆర్‌యూ శ్రీనివాసులు, కార్గో ఏటీఎం శ్రీనివాస్, కర్నూలు-1, 2 డిపో మేనేజర్లు అజ్మతుల్లా, జగన్‌మోహన్ పాల్గొన్నారు.

టీటీసీ థియరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

కర్నూలు(సి.క్యాంప్): టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ (టీటీసీ) లోయర్ థియరీ పరీక్షల షెడ్యూల్ విడుదలైనట్లు జిల్లా ఉపవిద్యాశాఖాధికారి సరోజాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తేదీన ఈ పరీక్షలు అనంతపురం, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో మాత్రమే జరుగుతాయన్నారు. హాజరయ్యే రెగ్యులర్, ఫెయిల్ అయిన విద్యార్థులు తమ హాల్‌టికెట్ నెంబరు, పరీక్ష కేంద్రాల వివరాలను www.bsep.org.in నుంచి డౌన్‌లోడ్ చేసుకొని విద్యాశాఖ చీఫ్ సూపరింటెండెంట్ నుంచి హాల్ టికెట్ పొందాలని కోరారు.

'నేడు తెలుగు భాషా వికాస ఉద్యమం సాహితీ సదస్సు'

కర్నూలు (కల్చరల్): తెలుగు భాషా వికాస ఉద్యమం సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు సాహితీ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేఎస్‌ఆర్‌కే శర్మ తెలిపారు. స్థానిక మద్దూరు నగర్‌లోని పింగళి సూరన తెలుగు తోటలో 'రామాయణ' కావ్యంపై ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ముఖ్యవక్తగా అనంతపురం సత్యసాయి యూనివర్శిటీ రీడర్ డాక్టర్ ప్రపుల్ల విచ్చేస్తారని తెలిపారు.

కర్నూలు సినిమా గైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: గౌతమ్‌నంద, ఫిదా, జబ్ హ్యారీ మెట్ సెజల్, బాహుబలి-2, డీజే దువ్వాడ జగన్నాథం, **శ్రీరామ:** నక్షత్రం **రాజ్:** గౌతమ్‌నంద, **వెంకటేష్ కాంప్లెక్స్:** ఫిదా, నిన్నుకోరి, గౌతమ్‌నంద, **భరత్ కాంప్లెక్స్:** జబ్ హ్యారీ మెట్ సెజల్, వాసుకి **విక్టరీ:** బాహుబలి 2

బాధ ముంచుకొస్తుంది.. కన్నీళ్లు ఆగకుండా వచ్చేస్తుంటాయి. అంతలోనే ఓ ఆత్మీయ స్పర్శ భుజంపై మెల్లిగా తడుతుంది. ప్రేమతో మాట్లాడే ఆ నాలుగు మాటలతో.. బాధ సగం తగ్గిపోతుంది.

* * *

లంచ్ బెల్ మోగుతుంది. చెట్ల కింద అందరూ కూర్చొంటారు. గబగబా లంచ్‌బాక్సులు తెరుస్తారు. వాళ్లకు దూరంగా ఓ పిల్లోడు బాధ పడుతూ, ఒంటరిగా కూర్చొంటాడు. అటుగా చూసినా ఓ ఇద్దరు.. ఆ పిల్లోడిని గుంపులోకి తీసుకొస్తారు. ప్రేమగా గోరుముద్దలు పెడతారు. అంతే ఎక్కడలేని సంతోషం ఆ చిన్నోడి పెదాలపై వచ్చి చేరుతుంది.

* * *

జీవితం ఎటు పోతోందో తెలియదు. 'ఏం చేయాలనుకుంటున్నావు?' అని నాన్న రోజూ తిడుతుంటాడు. 'కెరీర్ సెట్ చేసుకో రా' అని అమ్మ మెల్లగా మందలిస్తుంది. ఆత్మీయులు 'నెక్స్ట్ ఏంటీ?' అని అడుగుతుంటారు. సరిగా అప్పుడే ఓ చేయి.. ఆ వ్యక్తిని పట్టుకుని.. 'ఇదే నీ దారి! ఇదే నీ జీవితం! కష్టపడు, ఇష్టపడు.. సాధించు' అంటూ దిశానిర్దేశం చేస్తుంది.

* * *

అల్లరి.. ఆనందం.. అనుబంధం

అవసరాల్లో, ఆనందంలో.. ఎప్పుడూ చేయి వీడని స్నేహితులారా! మీ కోసం మళ్లీ వచ్చేసింది.. ఓ పుట్టినరోజు! ఒక పండుగ రోజు! ఏ భేద భావం లేని మనసైన మిత్రుల 'మైత్రీ దినోత్సవం'... ఫ్రెండ్‌షిప్ డే!



జీవితంలో మిత్రులనూ, శత్రువులనూ గుర్తించడం నేర్చుకోవాలి. లేదంటే.. సమస్యల్లో చిక్కుకోవాల్సిందే. కొందరు పైకి గంభీరంగా కనిపించినా అవసరానికి ఆదుకుంటారు. ఇంకొందరు వెన్నంటే ఉంటారు, రాసుకు పూసుకు తిరుగుతారు. కానీ అవసరం వస్తే.. తప్పించుకు తిరుగుతారు. మరికొందరు.. ఆత్మీయ స్నేహితుల మధ్య చిచ్చు పెట్టి, వారిని విడదీయాలని చూస్తుంటారు. అందుకే 'స్నేహితులు తమ మధ్య అపార్థాలు రాకుండా చూసుకుంటూనే.. శత్రువుల వల్ల అనర్థాలు కలగకుండా జాగ్రత్త పడాలి'.


"కలిసిమెలిసి ఉండగలగడం, ఒకరి కోసం ఒకరు పోరాడగలగడం, అవసరమైనపుడు తీరిక లేదనో, అలసిపోయాననో అనకుండా, ఆపదలో ఆదుకోవడం - స్నేహంలో ముఖ్య లక్షణాలు."

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ భార్య నానే అన్నన్ 1998లో 'ఫ్రెండిషిప్ డే'గౌరవార్థం 'విన్నీ ద పూ' అనే కార్టూన్ క్యారెక్టర్‌ని ప్రపంచపు స్నేహదూతగా (ఫ్రెండ్‌షిప్ డే అంబాసిడర్)గా ప్రకటించారు.

2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30వ తేదీని 'అంతర్జాతీయ మైత్రీ దినోత్సవంగా అధికారకంగా ప్రకటించింది. అయినా, మన దేశంతో పాటు, మరికొన్ని దేశాలు మాత్రం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఫ్రెండ్‌షిప్ డే'గా జరుపుకొంటున్నాయి.

'స్నేహితుల దినోత్సవం' పుట్టింది అమెరికాలో.. 1935లో అయినా.. స్నేహం పుట్టుక మాత్రం మనిషి పుట్టుకంత ప్రాచీనమైంది.

'స్నేహమంటే పాత పరిచయం కాదు. ఎప్పుడూ వీడని అనుబంధం.'




"నేను మారినపుడు మారిపోతూ, నేను తలూపినపుడు తనూ తలూపుతూ ఉండే స్నేహితుడు నాకు అవసరం లేదు. నా నీడ ఆ పనిని ఇంకా మెరుగ్గా చేస్తుంది"
- ప్లుటార్క్, గ్రీకు తత్త్వవేత్త

"నా వెనక నడవకు - నేను నీకు దారి చూపించలేకపోవచ్చు.
నా ముందు నడవకు - నేను నిన్ను అనుసరించకపోవచ్చు.
నా జతగా నడు, నా స్నేహితుడిగా ఉండిపో"
- ఆల్బర్ట్ కేమస్, రచయిత, తత్త్వవేత్త

"నీ తప్పును, నీ తెలివితక్కువ పనులను నీ ముందుంచేవాడే నిజమైన స్నేహితుడు."
- బెంజిమిన్ ఫ్రాంక్లిన్

"నీవుంటే వేరే కనులెందుకు
నీకంటే వేరే బతుకెందుకు
నీ బాటలోని అడుగులు నావి
నా పాటలోని మాటలు నీవి"
- సి. నారాయణరెడ్డి

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

నవ్వుల్ నవ్వుల్

సోని : నాన్నా! శిఖరాగ్ర సమావేశాల్లో అంతా శిఖరాలపై కూర్చొని మాట్లాడుకుంటారా? పడిపోరా మరి?
మిస్టర్ మేధావి : అప్పుడు అక్కడ చదును చేస్తారు రా!
సోని : అవునా!

* * *

పార్థు : నాకు వంద రూపాయలు దొరికాయోచ్!
సోము : ఆ వంద నాదే రా!
పార్థు : నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు.
సోము : అవునా! నా వంద కింద పడినప్పుడు రెండు ముక్కలైనట్లు ఉంది.
పార్థు : !!!!!!!!!!!!!!

సూక్తి

వందమంది స్నేహితులు ఉండక్కర్లేదు...
వంద సమస్యలు వచ్చినా అండగా ఉండే స్నేహితుడు ఒకరు ఉంటే చాలు!

చెప్పగలరా?

పాతికలో ఉన్నాను, కానీ రతికలో లేను
పావులో ఉన్నాను కానీ, పాకలో లేను
రంగంలో ఉన్నాను కానీ, గంగలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హవానం ▸ ....
2. స్వాతంగ ▸ ....
3. కిపల్ల ▸ ....

పదాలు గుర్తించండి

buddy caring forever friends laughter
listen love share together trust

f	r	l	e	n	d	s	k	f	l	n	s
o	t	o	g	e	t	h	e	r	u	s	n
r	o	m	r	w	a	a	b	v	y	u	i
e	g	j	l	l	t	r	u	s	t	r	e
v	h	m	u	r	t	e	v	f	w	q	b
e	b	v	t	e	h	j	n	r	e	p	u
r	p	o	l	h	c	b	n	l	d	i	d
l	i	s	n	y	a	u	c	o	z	z	d
p	r	e	w	n	r	d	m	v	v	c	y
l	o	y	e	l	i	s	t	e	n	s	s
b	e	c	z	i	n	s	h	a	m	u	l
t	t	l	a	u	g	h	t	e	r	n	e

a cupcake for the teacher

జవాబులు

జంతర్‌మంతర్ : 1. వాహనం 2. స్వాగతం 3. పల్లకి
చెప్పగలరా? : పావురం

● నిజాయితీ, విలువలు ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరించండి
● టీడీపీ, వైసీపీలు బీజేపీ ముందు మోకరిల్లాయి ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి
● నంద్యాలలో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

ప్రత్యేక హోదా కోసం రాజీలేని పోరాటం



మాట్లాడుతున్న రఘువీరారెడ్డి



నామినేషన్ వేసేందుకు వెళ్తున్న నాయకులు



మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి



అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఢంకా మోగిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి



ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

నంద్యాల రూరల్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన కోసం రాజీలేని పోరాటం కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి అన్నారు. శనివారం నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జి.అబ్దుల్ ఖాదర్ తన నామినేషన్‌ను దాఖలు చేశారు. స్థానిక పద్మావతినగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వేలాది మందితో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ముందస్తు అనుమతి లేకపోవడంతో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ విరమించుకున్నారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి ప్రసంగిస్తూ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా సీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు కర్మాగారం, రైల్వే జోన్ మొదలైనవి ఇవ్వకుండా బీజేపీ మోసం చేసిందన్నారు. వీటి సాధనకు నిరంతర పోరాటానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు పాతర వేస్తున్న బీజేపీకి అధికార పార్టీ టీడీపీ, ప్రతిపక్ష వైసీపీలు ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. బీజేపీ, టీడీపీ, వైసీపీలు మూడూ ప్రజాద్రోహ పార్టీలని విమర్శించారు. లౌకిక పార్టీ కాంగ్రెస్ ధ్యేయమని, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పోరాడే పార్టీ అని అన్నారు. భూమా, శిల్పా వర్గాలు ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నాయో తెలియటం లేదన్నారు. నంద్యాల ఉప ఎన్నిక సభలో 2019 ఎన్నికలలో గెలిస్తే ఇచ్చే నవరత్నాల గురించి జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి, తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారు కానీ రాష్ట్రంలో ఎక్కడ కూడా శాశ్వత అభివృద్ధి కనిపించలేదన్నారు. కర్నూలులో ఆగస్టు 15 స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం రాయలసీమ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. నంద్యాల నాయకులు ఏ పార్టీలో ఉన్నారో తెలియక ప్రజలు తికమకపడుతున్నారన్నారు. పార్టీ ఫిరాయింపు చేసే నాయకులకు బుద్ధి చెప్పాలని కోరారు. ఉప ఎన్నిక వచ్చే సరికి చంద్రబాబు నంద్యాలకు నిధులు, పదవులు కురిపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ తులసిరెడ్డి ప్రసంగిస్తూ మూడు పార్టీలు దొంగపార్టీలేనని, ఉప ఎన్నికలో కాంగ్రెస్ పక్షాన ప్రజలు నిలుస్తారన్న నమ్మకం ఉందన్నారు. నీతి, నిజాయితీకి పట్టం కట్టాలని, డబ్బు ప్రలోభాలకు లొంగరాదని అన్నారు. కాంగ్రెస్‌లో కార్మిక సంఘాల నాయకుడిగా విశేష అనుభవం ఉన్న అబ్దుల్ ఖాదర్‌ను అధిష్ఠానం అభ్యర్థిగా ఎంపిక చేయడం సంతోషకరమని అన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్:

నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అబ్దుల్ ఖాదర్ నామినేషన్ పత్రాలను ఆర్వో ప్రసన్నవెంకటేష్‌కు అందజేశారు. అభ్యర్థి వెంట ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు తులసిరెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మదన్‌గోపాల్, సర్దార్ బుచ్చిబాబు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం కోసం రైతుల ఎంపిక

కర్నూలు(అగ్రికల్చర్): ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్కరి చొప్పున జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి రైతులను ఎంపిక చేసి అక్టోబరు 8 నుంచి 12 వరకు అనంతపురంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇస్తామని స్టేట్‌కోఆర్డినేటర్ విజయకుమార్ తెలిపారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రకృతి వ్యవసాయం ప్రగతిపై అన్ని జిల్లాల జేడీలతో సమావేశం నిర్వహించారు. 4 జిల్లాల నుంచి ఎంపిక చేసిన రైతులతో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు చేకూరిన ప్రయోజనాలను పరిశీలించేందుకు పంటకోత ప్రయోగాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక ప్రయోజనం పొందడమే కాకుండా, నాణ్యమైన దిగుబడులు సాధించి ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ మల్లికార్జునరావు, ఏడీఏలు ఉమామహేశ్వరరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లారీ లాటరీ తగిలిందంటూ రూ. 2 లక్షలు మోసం

గోనెగండ్ల: మీకు ఐచర్ లారీ లాటరీ తగిలింది... మొదట మీరు రూ. 12 వేలు మేము చెప్పిన అకౌంట్‌కు జమ చేయాలంటూ ఓ వ్యక్తికి మెసేజ్, ఫోన్లు వచ్చాయి. అతను నమ్మి రూ. 2 వేలు జమ చేసి మోసపోయాడు. ఈ సంఘటన గోనెగండ్ల మండలంలోని పెద్దనేలటూరు గ్రామంలో జరిగింది. దూద్‌బాషా సెల్‌ఫోన్‌కు 25.7.2017న ఓ నెంబరు నుంచి మెసేజ్ వచ్చింది. మీకు న్యాప్‌టాల్ కంపెనీ నుంచి ఐచర్ లారీ లాటరీ ద్వారా తగిలింది. విశాల్‌సింగ్ 20363661811 అనే అకౌంట్ నెంబరులో రూ.12 వేలు జమ చేయాలని చెప్పారు. దీంతో దూద్‌బాషా ఆకౌంట్‌లో జమ చేశాడు. మరో అరగంట తర్వాత ఆసిస్‌గుప్తా అనే వ్యక్తి అకౌంట్‌కు రూ. 30 వేలు జమ చేయాలని తెలిపారు. అనంతరం సేల్ ట్యాక్స్, ఆర్‌బీఏ చార్జెస్‌కోసం రూ.77 వేలు, రూ. 23,700 ఇలా జమ చేయాలని కోరారు. ఈ మెసేజ్‌లు నమ్మి వారు అడిగిన సొమ్ము దూద్‌బాషా జమ చేశాడు. అయినప్పటికీ లారీ రాలేదు. మరుసటి రోజు మీకు వెంటనే లారీ కావాలంటే మరో రూ.35 వేలు జమ చేయాలని కోరారు. దీంతో విసుగుచెందిన దూద్‌బాషా మాకు లారీ అవసరం లేదు. మా డబ్బులు మాకు వాపసు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో అప్పటి వరకు డబ్బులు డిమాండ్ చేసిన ఫోన్ కాస్త స్విచ్ఛాఫ్ అయింది. మోసపోయినట్లు గమనించిన బాష గోనెగండ్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కృష్ణమూర్తి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చిప్పగిరి ఆర్ఐగా గాయత్రి

చిప్పగిరి: మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా గాయత్రి పదవీ బాధ్యతలు స్వీకరించారని తహసీల్దార్ బాలగణేశయ్య తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి కార్యాలయంలో ఆర్ఐ పోస్టు ఖాళీగా ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదోని ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గాయత్రి చిప్పగిరి ఆర్ఐగా బదిలీపై వచ్చారన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నాయక్‌ను ఆలూరు తహసీల్దార్ కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై వెళ్లారన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రజలకు సంక్షేమ పథకాలు
అందేలా చూస్తాం
- ఎంపీడీవో అక్బర్‌బాషా



హాలహర్వి: మండలంలో 15 పంచాయతీల అభివృద్ధితో పాటు అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో అక్బర్‌బాషా అన్నారు.

ప్ర: పంచాయతీల అభివృద్ధికి ఏ విధంగా కృషి చేస్తారు?

జ: 15 పంచాయతీలు, 24 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల అభివృద్ధి కి సర్పంచ్‌లు, ఎంపీటీసీల సహకారంతో కృషి చేస్తా.

ప్ర: తాగునీటి సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు.

జ: మారుమూల గ్రామాలకు తాగునీరు అందించేలా ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది సహకారంతో పైపులైన్ మరమ్మతు చేపట్టి తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటాం.

ప్ర: వర్షాభావ పరిస్థితువల్ల తాగునీటి జలాశయాల పరిస్థితి ఎలా ఉంది?

జ: మండలంలో బాపురం, చింతకుంట, విరుపాపురం జలాశయాలను పూర్తి స్థాయిలో నింపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

ప్ర: గ్రామాల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆరోపణలు ఉన్నాయి. వాటిని ఎలా పరిష్కరిస్తారు?

జ: అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం. ఒకవేళ గ్రామాల్లో స్థానిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తాం.

రోడ్డు వేసేదెన్నడు?

భూమి పూజ చేసి 8 నెలలైనా ప్రారంభం కాలేదు

పనుల నిర్లక్ష్యం పట్ల విమర్శిస్తున్న గ్రామస్థులు

హాలహర్వి: పల్లెల అభివృద్ధికి రహదారులు పట్టుకొమ్మలు. ఆ పల్లె ప్రజలకు రోడ్డు మంజూరవుతుందంటేనే ఓ తీపి కబురు. వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామంటూ వేసిన శిలాఫలకం అధికారుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తోంది. దైవదర్శనం కోసం వచ్చిన రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ రోడ్డు దుస్థితిని చూసి స్పందించారు. మండలంలోని హాలహర్వి నుంచి గూళ్యం గ్రామం వరకు ఆఘమేఘాలతో సీఆర్డీ కింద రూ.10కోట్ల నిధులు మంజూరు చేశారు. జనవరి నెలలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ ఆధ్వర్యంలో టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సమక్షంలో వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తారంటూ శిలాఫలకంతో పాటు భూమిపూజ చేశారు.



అధికారుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తున్న శిలాఫలకం

కాని పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నేటి వరకు పనులు ప్రారంభించలేదు. నత్తనడకతో కల్వర్టులు మాత్రమే ప్రారంభించడంతో ప్రజలు రోడ్డు పనుల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. ఏడాదైనా రోడ్డు పనులు ప్రారంభంకావంటూ బాపురం, పచ్చరపల్లి, గూళ్యం, జేహొసల్లి, అమృతాపురం, సిద్ధాపురం గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంతో నత్తనడకతో పనులు జరిపినా పట్టించుకోవడం లేదు. దీంతో కల్వర్టు పనులు సైతం తూతూ మంత్రంగా జరగడంతో రాకపోకలు కొనసాగించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. రోడ్డు మంజూరైందని సంబరపడ్డ ఆ గ్రామాల ప్రజలకు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యపు పనులతో విసుగుపోతున్నారు. కల్వర్టుల వద్ద చిన్నపాటి వర్షం వచ్చినా ప్రత్యామ్నాయ రోడ్డు లేకపోవడంతో రాకపోకలు స్తంభించిపోతాయని ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డు పనుల నిర్లక్ష్యంపై వెం టనే స్పందించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



తూతూమంత్రంగా జరుగుతున్న కల్వర్టు పనులు

ఇంతవరకు పనులు ప్రారంభించలేదు



హాలహర్వి నుంచి గూళ్యం వరకు రూ.10కోట్లతో రోడ్డు పనులు ప్రారంభమవుతున్నాయని 8 నెలల క్రితమే తెలిసింది. కాని ఇప్పటి వరకు ప్రారంభంకాలేదు. తూతూమంత్రంగా కల్వర్టుల పనులకే పరిమితమైపోయింది. అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంతో పనులు చేపడుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.

- గాదిలింగప్ప, గూళ్యం

కల్వర్టుల పనులకే పరిమితమైంది



బాపురం గ్రామం నుంచి హాలహర్వి మధ్యలో మూడు కల్వర్టుల పనులకే ఆరు నెలలు అవుతుంది. రోడ్డు పనులు మాత్రం ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. ఏడాది దాటిపోతున్నా అధికారులు నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు రోడ్డు పనులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలి.

- బసవన్నగౌడ్, బాపురం

అహోబిలంలో ఎమ్మెల్యే జయరామ్ పూజలు

ఆళ్లగడ్డ: అహోబిల లక్ష్మీనరసింహస్వామికి ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ శనివారం విశేష పూజలు చేశారు. ముందుగా ఈయనకు ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలన్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే దిగువ, ఎగువ అహోబిలాలను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వేద పండితులు తీర్థ ప్రసాదాలను అందించారు.

చౌడేశ్వరీ దేవికి ఆదోని ఎమ్మెల్యే పూజలు



శ్రీచక్రం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయంలో ఆదోని వైసీపీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం చౌడేశ్వరీ దేవిని దర్శించుకొని శ్రీచక్రం వద్ద కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు మురళీమోహన్ రెడ్డి ఉన్నారు.

‘విద్యాభివృద్ధి కోసమే బంగారు పతకాల బహూకరణ’

ఆదోని టౌన్: విద్యాభ్యాసంపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలన్న ఉద్దేశంతోనే ప్రతి ఏడాది ఉత్తమ విద్యార్థులకు బంగారు పతకాల బహూకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మహాయోగి లక్ష్మమ్మ కో ఆపరేటివ్ బ్యాంక్ వ్యవస్థాపక చైర్మన్ రాచోటి రామయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది పట్టణంలో 10వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్, పీజీ, ఇంజినీరింగ్‌లలో 50 నుంచి 60 మంది ఉత్తమ విద్యార్థులను గుర్తించి వారికి బంగారు పతకాలను అందజేసి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. 16వ ఏడాది ఇచ్చే బంగారు పతకాల బహూకరణ కార్యక్రమం 8వ తేదీన బ్యాంక్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి శాసనసభ మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్, యూఎస్ఏకు చెందిన పీపుల్‌టెక్ సాఫ్ట్‌వేర్ ప్రెసిడెంట్ పీజీ విశ్వప్రసాద్ హాజరుకానున్నారని తెలిపారు.

‘కంటి చూపుపై శ్రద్ధ వహించాలి’

ఆదోని టౌన్: విద్యార్థులు కంటి చూపుపై జాగ్రత్త తీసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డా.గోపినాథ్ అన్నారు. శనివారం ఆర్‌సీఎం హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి ఆహారంపైనే శ్రద్ధ వహించాలని, ఎక్కువగా ఆకుకూరలు తీసుకుంటే కంటి చూపు సమస్యలు ఎదురుకావన్నారు. కంటి డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు కంటికి సంబంధించిన వ్యాధులు రాకుండా చూసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జునగౌడ్, జోనల్ చైర్మన్ ప్రసాదరావు, కోశాధికారి మంతా బుగ్గా రమేష్, డా.ఉషారావు, ధర్మారెడ్డి, శంకరమ్మ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కేశవ్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు
ప్రభుత్వం హామీ పట్ల హర్షం

ఆలూరు: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఆర్యవైశ్య సంఘం నాయకులు జనార్దన్‌శెట్టి, భాస్కర్‌శెట్టి, శివప్రసాద్‌శెట్టి శుక్రవారం అన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టి సారించి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రణాళికలు చేయడం వల్ల ఆర్యవైశ్యులంతా ప్రభుత్వానికి అండగా ఉంటారన్నారు. ఎంపీ టీజీ వెంకటేష్ నాయకత్వంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కాబోతుందని అన్నారు.

‘చైనా వస్తువుల బహిష్కరణకు సహకరించాలి’

ఆదోని టౌన్: చైనా వస్తువులను బహిష్కరించడంలో అందరూ సహకరించాలని స్వదేశీ జాగారణ్‌మంచ్ నాయకులు జయప్రకాష్, కునిగిరి నీలకంఠ అన్నారు. శనివారం మంచ్ నాయకులు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులను కలిసి చైనా వస్తువులను బహిష్కరించాలని కోరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశ భూభాగాన్ని, ఆర్థిక పరిస్థితిని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కబళిస్తున్న చైనా వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మంచ్ సభ్యులు సాకరే రాఘవేంద్ర, జిందే దత్తా, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు కరపత్రం ఇస్తున్న స్వదేశీ జాగారణ్‌మంచ్ నాయకులు

‘సంక్షేమ పథకాలను ఎత్తేసేందుకు కుట్ర’

ఆదోని(అగ్రికల్చర్): పేదలకు అందించే సంక్షేమ పథకాలను ఎత్తేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఉమామహేశ్వరరావు, కృష్ణ అన్నారు. శనివారం సుందరయ్య భవన్‌లో నగదు బదిలీ విధానాన్ని ఎత్తివేయాలని, సివిల్ సప్లై హమాలీల జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణాలలో నగదు బదిలీ విధానం ద్వారా పేదలు అవస్థలు పడుతున్నారన్నారు. రాయితీలను కోత పెట్టేందుకే కేంద్రం నగదు బదిలీని తీసుకొచ్చిందని ఆరోపించారు. ఇటీవల పౌరసరఫరాల శాఖ మంత్రి రాయితీ బియ్యాన్ని, కిరోసిన్‌ను ఎవరూ వినియోగించుకోవడం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో 90శాతం మంది నిరుపేదలు రాయితీ బియ్యాన్ని వండుకొని తింటున్నారన్న విషయాన్ని గమనించాలన్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఈ విషయంపై నోరు మెదపడం లేదని అన్నారు. ఎన్నికలకు ముందు అసంఘటిత కార్మికులకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, చంద్రుడు, సీఐటీయూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహానంది, ఈరన్న, పీఎస్ గోపాల్, లక్ష్మన్న, సివిల్ సప్లై హమాలీ నారాయణ పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి'

ఆదోని(అగ్రికల్చర్): నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం చేపట్టిన చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉచ్చీరప్ప, వీరేష్ అన్నారు. శనివారం కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల గడిచినా నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని అన్నారు. ప్రధాని మోదీ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఓట్లు దండుకొని గద్దె నెక్కాక మరిచిపోయారని అన్నారు. సమావేశంలో నాయకులు తిక్కప్ప, వెంకటేష్, భీమా, తాహెర్ పాల్గొన్నారు.

'చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ వీకే ఆచారి

చిప్పగిరి: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆలూరు మెజిస్ట్రేట్ వీకే ఆచారి అన్నారు. శనివారం మండలంలోని నగరడోన గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెజిస్ట్రేట్ వీకే ఆచారి మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి స్థలం, భూ వివాదం, చిన్నపాటి సమస్యలతో క్షణికావేశంతో గొడవలకు పాల్పడి పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగరాదని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలగణేశయ్య, ఎస్ఐ మస్తాన్ వలి, ఏఎస్ఐ కృష్ణమూర్తి, హెడ్‌కానిస్టేబుల్ నజీర్‌అహ్మద్, ప్రకాష్, కరీమ్, పోలీసులు చంద్ర, అనిల్, మస్తాన్, శంకర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి: ఏఐటీయూసీ

ఆలూరు: తెలంగాణ ప్రభుత్వం తరహాలో ఏపీలో కూడా అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ నాయకుడు మునిస్వామి డిమాండ్ చేశారు. శనివారం సీడీపీవో కోటేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బకాయి బిల్లులు తక్షణమే చెల్లించాలని, ప్రత్యేక ఆపరేటర్లను పనుల కోసం నియమించాలని డిమాండ్ చేశారు. ట్యాబ్‌లను సరఫరా చేసి శిక్షణ ఇవ్వడం లేదన్నారు. పనిభారం తగ్గించి అంగన్‌వాడీ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీల భర్తీ పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు పాల్గొన్నారు.



సీడీపీవోకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు

'కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'


మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుంకయ్య

ఆలూరు రూరల్: అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుంకయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గిడ్డయ్య, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో బాషా అధ్యక్షతన కార్మికుల సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రభుత్వం కుట్రపన్నుతోందని ఆరోపించారు. అనంతరం ఏఐటీయూసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మునిస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా చింతకుంట నాగరాజు, ఉపాధ్యక్షులుగా లింగప్ప, రంగన్నను ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు లక్ష్మీనారాయణ, మల్లికార్జున, పులికొండ పాల్గొన్నారు.

ఘనంగా జిహేశ్వర జయంతి

ఆదోని(అగ్రికల్చర్): స్వకుళసాలే ఆరాధ్య దైవం జిహేశ్వర స్వామి జయంతిని శనివారం ఘనంగా జరుపుకున్నారు. కిల్చిన్‌పేటలోని అంబాభవాని దేవాలయంలో జిహేశ్వరస్వాముల వారికి కాగడహారతి, మంగళహారతి, అభిషేకం నిర్వహించారు. సాయంత్రం పల్లకిలో స్వామివారి విగ్రహాన్ని ఊరేగించారు. జిహేశ్వర జయంతి ఉత్సవ కమిటీ, స్వకుళసాలే సమాజ్ నాయకులు పదో తరగతి, ఇంటర్ టాపర్లకు మెడల్స్‌తో పాటు ప్రోత్సాహ బహుమతులను అందించారు. 200మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో జిహేశ్వర జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగరాజు, జిందే శంకర్‌రావు, సాకరే దత్తాత్రావు పాల్గొన్నారు.

'ముద్దటమాగి గ్రామానికి బస్సు సౌకర్యం'

హొళగుంద(ఆలూరు రూరల్): మండలంలోని ముద్దటమాగి గ్రామానికి ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించినట్లు ముద్దటమాగి వినాయక యువజన సంఘం నాయకులు గాదిలింగ, అబ్దుల్, ఎంవీఎఫ్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సుంకన్న శనివారం విలేఖరులకు తెలిపారు. గ్రామానికి చెందిన దాదాపు 50 మంది విద్యార్థులు హొళగుంద హైస్కూల్‌లో చదువుకుంటున్నారని, బస్సు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంవీ ఫౌండేషన్, వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఆదోని ఆర్టీసీ మేనేజర్‌కు విన్నవించగా విద్యార్థుల బస్సు ఏర్పాటు చేశారు. దీంతో ఆర్టీసీ అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు మల్లికార్జున, ఎర్రిస్వామి, సేవానాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ఆదోని: ఆస్పరి మండలం బైలుపత్తికొండ గ్రామానికి చెందిన నర్సప్ప అనే వ్యక్తి శనివారం పురుగు మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానిక మండగిరి పంచాయతీ సమీపంలోని శిల్పాసౌభాగ్యనగర్ దగ్గర కింద పడి ఉన్న నర్సప్పను పురుగుమందు తాగినట్లు గుర్తించి స్థానికులు ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. నర్సప్ప ఆదోనికి ఎందుకు వచ్చాడు..? ఎందుకు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు..? వివరాలు తెలియరాలేదు. చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తీసుకెళ్లాలని సూచించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు.

'పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి'

ఆదోని(అగ్రికల్చర్): పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టిస్తే రోగనిరోధకశక్తిని పెంచుతుందని అర్బన్ సీడీపీవో సఫరున్నీసా బేగం అన్నారు. శనివారం తిక్కస్వామి దర్గా ఏరియాలోని అంగన్‌వాడీ సెంటర్ నెం.85లో తల్లిపాల వారోత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమృతహస్తం పథకం ద్వారా ప్రతి రోజు ఆకుకూరలు, పప్పు, గుడ్డు, పాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నీలమ్మ, అంజినమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త సరోజమ్మ పాల్గొన్నారు.

'విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం'

ఆలూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, డివిజన్ కార్యదర్శి ప్రకాష్ ఆరోపించారు. శనివారం స్థానిక జ్యోతిబసు భవనంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందనే నెపంతో మూసివేతకు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, విద్యా సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 10వ తేదీన అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రస్వామి, మైనా, షఫీ, వీరాంజి, వీరేష్ పాల్గొన్నారు.

వర్షం కోసం గ్రామస్థుల పాదయాత్ర

ఆస్పరి: వరుణ దేవుడు కరుణించాలని కోరుకుంటూ మండలంలోని హలిగేర గ్రామస్థులు నందవరం మండలం గురుజాల వద్ద ఏటి నీళ్ల కోసం శనివారం పాదయాత్రగా బయలుదేరారు. స్థానిక ఆంజనేయస్వామి, ఈశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బయలుదేరి వెళ్లారు. గ్రామంలో నిర్వహిస్తున్న సప్తభజనలు సోమవారంతో ముగియనుండడంతో ఆరోజున గురుజాల నుంచి తెచ్చిన ఏటి నీళ్లతో అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు వంద మంది యువకులు పాదయాత్రకు బయలుదేరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ధనలక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీలు భక్త, జేమ్స్, నాయకులు పరమారెడ్డి, రామన్న, కృష్ణ, నర్సన్న, శివారెడ్డి, ఓంకార్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి పాల్గొన్నారు.


ఏటి నీళ్లు తెచ్చేందుకు వెళ్తున్న గ్రామస్థులు

ఘనంగా మారెమ్మవ్వ ఆలయ వార్షికోత్సవం

ఆదోని(అగ్రికల్చర్): పట్టణంలోని క్రాంతినగర్‌లో వెలసిన మారెమ్మవ్వ దేవాలయ 24వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం అమ్మవారికి గణపతి పూజ, పుణ్యవాచనం, పంచామృతాభిషేకం, పుష్పాండబలి, పూర్ణాహుతి కార్యక్రమాలను చేపట్టారు. వివిధ నదీజలాలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు విగ్రహాలను కలశాలు, బీరప్పడోళ్లతో నృత్యాలు చేస్తూ ఊరేగించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని పల్లకిలో వైభవంగా ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొగ్గుల ఈరన్న, వీరేష్, హెచ్ ఈరన్న, ఆవుల సురేష్, కుమారస్వామి, పూజారి శేకప్ప, నాగరాజు, సోమశేఖర్, మారెప్ప, గోపాల్, గోపి, గిరిమల్లప్ప పాల్గొన్నారు.


మారెమ్మవ్వ చిత్రపటాన్ని నదీ జలాలతో ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా బాహుబలి-2 శతదినోత్సవం

ఆదోని: బాహుబలి-2 శత దినోత్సవాన్ని శనివారం స్థానిక పిరమిడ్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభాస్ అభిమాన సంఘం రాయలసీమ ఇన్‌చార్జి పీఎం ఖాన్, పట్టణ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కనివిని ఎరుగని రీతిలో ప్రేక్షకులను మెప్పించి ఆదరాభిమానాలను పొందిన బాహుబలి-2 విజయం అభిమానులు, ప్రేక్షకులకు అంకితమన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, అమిత్, రవితేజ పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ప్రభాస్ అభిమాన సంఘం నాయకులు

చిప్పగిరి ఆర్ఐగా గాయత్రి

చిప్పగిరి: మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా గాయత్రి పదవీ బాధ్యతలు స్వీకరించారని తహసీల్దార్ బాలగణేశయ్య తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి కార్యాలయంలో ఆర్ఐ పోస్టు ఖాళీగా ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదోని ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గాయత్రి చిప్పగిరి ఆర్ఐగా బదిలీపై వచ్చారన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నాయక్‌ను ఆలూరు తహసీల్దార్ కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై వెళ్లారన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ప్రజలకు సంక్షేమ పథకాలు

అందేలా చూస్తాం

- ఎంపీడీవో అక్బర్‌బాషా



హాలహర్వి: మండలంలో 15 పంచాయతీల అభివృద్ధితో పాటు అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో అక్బర్‌బాషా అన్నారు.

ప్ర: పంచాయతీల అభివృద్ధికి ఏ విధంగా కృషి చేస్తారు?

జ: 15 పంచాయతీలు, 24 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల అభివృద్ధి కి సర్పంచ్‌లు, ఎంపీటీసీల సహకారంతో కృషి చేస్తా.

ప్ర: తాగునీటి సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు.

జ: మారుమూల గ్రామాలకు తాగునీరు అందించేలా ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది సహకారంతో పైపులైన్ మరమ్మతు చేపట్టి తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటాం.

ప్ర: వర్షాభావ పరిస్థితులవల్ల తాగునీటి జలాశయాల పరిస్థితి ఎలా ఉంది?

జ: మండలంలో బాపురం, చింతకుంట, విరుపాపురం జలాశయాలను పూర్తి స్థాయిలో నింపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

ప్ర: గ్రామాల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆరోపణలు ఉన్నాయి. వాటిని ఎలా పరిష్కరిస్తారు?

జ: అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం. ఒకవేళ గ్రామాల్లో స్థానిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తాం.

రోడ్డు వేసేదెన్నడు?

భూమి పూజ చేసి 8 నెలలైనా ప్రారంభం కాలేదు

పనుల నిర్లక్ష్యం పట్ల విమర్శిస్తున్న గ్రామస్థులు

హాలహర్వి: పల్లెల అభివృద్ధికి రహదారులు పట్టుకొమ్మలు. ఆ పల్లె ప్రజలకు రోడ్డు మంజూరవుతుందంటేనే ఓ తీపి కబురు. వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామంటూ వేసిన శిలాఫలకం అధికారుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తోంది. దైవదర్శనం కోసం వచ్చిన రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ రోడ్డు దుస్థితిని చూసి స్పందించారు. మండలంలోని హాలహర్వి నుంచి గూళ్యం గ్రామం వరకు ఆఘమేఘాలతో సీఆర్డీ కింద రూ.10కోట్ల నిధులు మంజూరు చేశారు. జనవరి నెలలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ ఆధ్వర్యంలో టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సమక్షంలో వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తారంటూ శిలాఫలకంతో పాటు భూమిపూజ చేశారు.



అధికారుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తున్న శిలాఫలకం

కాని పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నేటి వరకు పనులు ప్రారంభించలేదు. నత్తనడకతో కల్వర్టులు మాత్రమే ప్రారంభించడంతో ప్రజలు రోడ్డు పనుల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. ఏడాదైనా రోడ్డు పనులు ప్రారంభంకావంటూ బాపురం, పచ్చరపల్లి, గూళ్యం, జేహొసల్లి, అమృతాపురం, సిద్ధాపురం గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంతో నత్తనడకతో పనులు జరిపినా పట్టించుకోవడం లేదు. దీంతో కల్వర్టు పనులు సైతం తూతూ మంత్రంగా జరగడంతో రాకపోకలు కొనసాగించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. రోడ్డు మంజూరైందని సంబరపడ్డ ఆ గ్రామాల ప్రజలకు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యపు పనులతో విసుగుపోతున్నారు. కల్వర్టుల వద్ద చిన్నపాటి వర్షం వచ్చినా ప్రత్యామ్నాయ రోడ్డు లేకపోవడంతో రాకపోకలు స్తంభించిపోతాయని ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు పనుల నిర్లక్ష్యంపై వెం టనే స్పందించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



తూతూమంత్రంగా జరుగుతున్న కల్వర్టు పనులు

ఇంతవరకు పనులు ప్రారంభించలేదు



హాలహర్వి నుంచి గూళ్యం వరకు రూ.10కోట్లతో రోడ్డు పనులు ప్రారంభమవుతున్నాయని 8 నెలల క్రితమే తెలిసింది. కాని ఇప్పటి వరకు ప్రారంభంకాలేదు. తూతూమంత్రంగా కల్వర్టుల పనులకే పరిమితమైపోయింది. అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంతో పనులు చేపడుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.

- గాదిలింగప్ప, గూళ్యం

కల్వర్టుల పనులకే పరిమితమైంది



బాపురం గ్రామం నుంచి హాలహర్వి మధ్యలో మూడు కల్వర్టుల పనులకే ఆరు నెలలు అవుతుంది. రోడ్డు పనులు మాత్రం ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. ఏడాది దాటిపోతున్నా అధికారులు నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు రోడ్డు పనులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలి.

- బసవన్నగౌడ్, బాపురం

అహోబిలంలో ఎమ్మెల్యే జయరామ్ పూజలు

ఆళ్లగడ్డ: అహోబిల లక్ష్మీనరసింహస్వామికి ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ శనివారం విశేష పూజలు చేశారు. ముందుగా ఈయనకు ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలన్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే దిగువ, ఎగువ అహోబిలాలను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వేద పండితులు తీర్థ ప్రసాదాలను అందించారు.

చౌడేశ్వరీ దేవికి ఆదోని ఎమ్మెల్యే పూజలు



శ్రీచక్రం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయంలో ఆదోని వైసీపీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం చౌడేశ్వరీ దేవిని దర్శించుకొని శ్రీచక్రం వద్ద కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు మురళీమోహన్ రెడ్డి ఉన్నారు.

'విద్యాభివృద్ధి కోసమే బంగారు పతకాల బహూకరణ'

ఆదోని టౌన్: విద్యాభ్యాసంపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలన్న ఉద్దేశంతోనే ప్రతి ఏడాది ఉత్తమ విద్యార్థులకు బంగారు పతకాల బహూకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మహాయోగి లక్ష్మమ్మ కో ఆపరేటివ్ బ్యాంక్ వ్యవస్థాపక చైర్మన్ రాచోటి రామయ్య అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది పట్టణంలో 10వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్, పీజీ, ఇంజినీరింగ్‌లలో 50 నుంచి 60 మంది ఉత్తమ విద్యార్థులను గుర్తించి వారికి బంగారు పతకాలను అందజేసి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. 16వ ఏడాది ఇచ్చే బంగారు పతకాల బహూకరణ కార్యక్రమం 8వ తేదీన బ్యాంక్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి శాసనసభ మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్, యూఎస్ఏకు చెందిన పీపుల్‌టెక్ సాఫ్ట్‌వేర్ ప్రెసిడెంట్ పీజీ విశ్వప్రసాద్ హాజరుకానున్నారని తెలిపారు.

'కంటి చూపుపై శ్రద్ధ వహించాలి'

ఆదోని టౌన్: విద్యార్థులు కంటి చూపుపై జాగ్రత్త తీసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డా.గోపినాథ్ అన్నారు. శనివారం ఆర్‌సీఎం హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి ఆహారంపైనే శ్రద్ధ వహించాలని, ఎక్కువగా ఆకుకూరలు తీసుకుంటే కంటి చూపు సమస్యలు ఎదురుకావన్నారు. కంటి డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు కంటికి సంబంధించిన వ్యాధులు రాకుండా చూసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జునగౌడ్, జోనల్ చైర్మన్ ప్రసాదరావు, కోశాధికారి మంతా బుగ్గా రమేష్, డా.ఉషారావు, ధర్మారెడ్డి, శంకరమ్మ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కేశవ్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు

ప్రభుత్వం హామీ పట్ల హర్షం

ఆలూరు: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఆర్యవైశ్య సంఘం నాయకులు జనార్దన్‌శెట్టి, భాస్కర్‌శెట్టి, శివప్రసాద్‌శెట్టి శుక్రవారం అన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టి సారించి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రణాళికలు చేయడం వల్ల ఆర్యవైశ్యులంతా ప్రభుత్వానికి అండగా ఉంటారన్నారు. ఎంపీ టీజీ వెంకటేష్ నాయకత్వంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కాబోతుందని అన్నారు.

'చైనా వస్తువుల బహిష్కరణకు సహకరించాలి'

ఆదోని టౌన్: చైనా వస్తువులను బహిష్కరించడంలో అందరూ సహకరించాలని స్వదేశీ జాగారణ్‌మంచ్ నాయకులు జయప్రకాష్, కునిగిరి నీలకంఠ అన్నారు. శనివారం మంచ్ నాయకులు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులను కలిసి చైనా వస్తువులను బహిష్కరించాలని కోరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశ భూభాగాన్ని, ఆర్థిక పరిస్థితిని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కబళిస్తున్న చైనా వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మంచ్ సభ్యులు సాకరే రాఘవేంద్ర, జిందే దత్తా, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు కరపత్రం ఇస్తున్న స్వదేశీ జాగారణ్‌మంచ్ నాయకులు

'సంక్షేమ పథకాలను ఎత్తేసేందుకు కుట్ర'

ఆదోని(అగ్రికల్చర్): పేదలకు అందించే సంక్షేమ పథకాలను ఎత్తేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఉమామహేశ్వరరావు, కృష్ణ అన్నారు. శనివారం సుందరయ్య భవన్‌లో నగదు బదిలీ విధానాన్ని ఎత్తివేయాలని, సివిల్ సప్లై హమాలీల జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణాలలో నగదు బదిలీ విధానం ద్వారా పేదలు అవస్థలు పడుతున్నారన్నారు. రాయితీలను కోత పెట్టేందుకే కేంద్రం నగదు బదిలీని తీసుకొచ్చిందని ఆరోపించారు. ఇటీవల పౌరసరఫరాల శాఖ మంత్రి రాయితీ బియ్యాన్ని, కిరోసిన్‌ను ఎవరూ వినియోగించుకోవడం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో 90శాతం మంది నిరుపేదలు రాయితీ బియ్యాన్ని వండుకొని తింటున్నారన్న విషయాన్ని గమనించాలన్నారు. ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఈ విషయంపై నోరు మెదపడం లేదని అన్నారు. ఎన్నికలకు ముందు అసంఘటిత కార్మికులకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, చంద్రుడు, సీఐటీయూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహానంది, ఈరన్న, పీఎస్ గోపాల్, లక్ష్మన్న, సివిల్ సప్లై హమాలీ నారాయణ పాల్గొన్నారు.

రేపు కొలనుభారతి ఆలయం మూసివేత

కొత్తపల్లి: చంద్రగ్రహం సందర్భరంగా సోమవారం కొలను భారతి ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ ఈవో సత్యనారాయణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాస్త్రసాంప్రదాయాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం 12.30గంటల నుంచి రాత్రి 10.31వ తేది వరకు చంద్రగ్రహణం ఉన్న కారణంగా ఆలయాన్ని మూసివేయనున్నట్లు చెప్పారు. మంగళవారం ఆలయాన్ని శుద్ధి చేసి యధావిధిగా పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించగలరని సూచించారు.

గుట్కా గుట్టుగా

- విచ్చలవిడిగా విక్రయాలు
- తనిఖీలు చేయని అధికారులు
- మత్తుకు చిత్తవుతున్న యువత
- మామూళ్ల మత్తులో అధికారులు



శ్రీశైలంప్రాజెక్టు: నియోజకవర్గంలోని అన్ని పట్టణాల్లో గుట్టుచప్పుడు కాకుండా గుట్కాల వ్యాపారం జోరుగా సాగుతోంది. సున్నిపెంట పట్టణంలో బస్టాండ్, వెష్ట్రన్‌కాలనీ, ఈష్ట్రన్‌కాలనీ, చేపలమార్కెట్, బండ్లబజార్, అశ్రమం, అక్కమ్మసెంటర్ తదితర ప్రాంతాల్లోని దుకాణాదారులు రహస్యంగా విక్రయాలు కొనసాగిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలను పాడుచేసే మత్తు పదార్థాలను ప్రభుత్వం 2013 సుప్రీంకోర్టు ఆదేశాలతో నిషేధించింది. మత్తు పదార్థాలను అమ్మటం, రవాణా చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేసినా ప్రభుత్వ హెచ్చరికలు తమకేమి పట్టవన్నట్లుగా కొందరు వ్యాపారులు విక్రయాలు సాగిస్తున్నారు. సంబంధితశాఖ అధికారులు దాడులు నిర్వహించకపోవడంతో మత్తుపదార్థాల విక్రయాలు మితిమీరి పోతున్నాయి.

దాడులు తప్ప నిర్మూలన శూన్యం

శ్రీశైలం టూటౌన్ పోలీసులు తమకు వచ్చిన సమాచారం మేరకు దాడులు చేస్తూ మత్తుపదార్థాలు దొరికిన వారి షాపులను కొన్ని రోజులు బం ద్ చేయించడం, కేసులు నమోదు చేయడం చేస్తున్నారు. అయితే శాశ్వత పరిష్కారంగా నిర్మూలనలో విఫలమయ్యారనే విమర్శ లు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు దాడులు నిర్వహించి మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకొని విక్రయాలు నిలిపేసి ప్రజల ఆరోగ్యాలను కాపాలని స్థానికులు కోరుతునా రు.

గుట్కాను ప్రభుత్వాలు నిషేధించాయి. అయితే వ్యాపారం మాత్రం తగ్గడం లేదు. గుట్కాను నియంత్రించాల్సిన అధికారులు మామూళ్లు తీసుకొని తూతూమంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో మత్తుకు యువత చిత్తవుతున్నారు. గుట్కా వల్ల అనేక రోగాల బారిన పడతారని ప్రభుత్వం ప్రచారం చేస్తున్నా యువత పట్టించుకోవడం లేదు. శ్రీశైలం నియోజకవర్గంలో గుట్కా విక్రయాలు విచ్చలవిడిగా సాగుతుంది.



మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు: హెచ్.ఓబులేసు, ఎస్ఐ

ప్రభుత్వం నిషేధించిన మత్తు పదార్థాలైన గుట్కా, పాన్‌మసాలాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు. మత్తు పదార్థాల విక్రయాలపై నిఘా ఉంచాం. ఇప్పటికే చాలా మందిని పట్టుకుని కేసులు నమోదు చేశాం. ఇంకా పట్టణంలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీస్‌శాఖకు సమాచారాన్ని ఇవ్వండి. మత్తుపదార్థాలు విక్రయించకుండా వ్యాపారులకు కౌన్సింగ్ నిర్వహిస్తాం.

'శిల్పా నమ్మకద్రోహి'

శ్రీశైలంప్రాజెక్టు: శిల్పా చక్రపాణిరెడ్డి నమ్మకద్రోహి అని టీడీపీ జిల్లా కార్యదర్శి అడుసుమల్లి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మైలా శ్రీనివాసులు ఆరోపించారు. శనివారం సున్నిపెంటలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో వారు మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డి టీడీపీ కార్యకర్తలను, నాయకులను మోసం చేశారన్నారు. ఆయన వెంట ఎవరూ వెళ్లరన్నారు. శిల్పా సొంత నిధులతో ఇచ్చినపొ దుపు రుణాలు, వంటగ్యాస్‌కు డబ్బులు ఇప్పించుకున్నారని, ఓడిపోగానే తాగునీటి ట్యాంకులను నిలిపివేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శిల్పాను గౌరవించి శ్రీశైలం ఇన్‌చార్జి బాధ్యతలు, రెండు సార్లు ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే టీడీపీలో నాకు గౌరవం లేదనడం సిగ్గుచేటన్నారు. నంద్యాలలో జగన్ సీఎంను నడిబజారులో కాల్చి చంపుతాననడం అతని రౌడీ ఇజానికి అద్దంపడుతుందన్నారు. శిల్పా వెంట టీడీపీ నాయకులు ఎవరూ వెళ్లరని చెప్పారు. ముస్లింలకు, అర్యవైశ్యులకు పెద్దపీట వేసింది టీడీపీనేనని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పీఎస్.రహంతుల్లా, ఎస్‌కె.సలీంబాషా, ఎస్‌కె.బాషా, మల్లికార్జున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

'సంక్షేమబోర్డు నిధులు పక్కదారి'

శ్రీశైలంప్రాజెక్టు: సంక్షేమబోర్డు నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని శ్రీశైలం మండల భవననిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు పి.పులిరాజు ఆరోపించారు. శుక్రవారం సున్నిపెంటలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం భవననిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు పి.పులిరాజు మాట్లాడుతూ సంక్షేమబోర్డు నిధులు రూ.234కోట్లు గత ప్రభుత్వం ఇతర కార్యక్రమాలకు వినియోగించారని, ఈ ప్రభుత్వం రూ.25కోట్లను పక్కదారి మళ్లించారని ఆ డబ్బులను తిరిగి సంక్షేమ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికులను తక్షణమే పరిహారం అందించాలని, 55సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.3వేలు ఫించను ఇవ్వాలని కోరారు. కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కార్డు సర్వీసు అయిపోయిన కార్మికులకు రూ.లక్ష ఇవ్వాలని, కార్మికుల కార్యాలయాల నిమిత్తం రూ.10లక్షలు మంజూరు చేయాలని, కార్మికుల సహజ మరణానికి రూ.40వేల నుండి రూ.80వేలు ఇవ్వాలని, ప్రతి రెండు నెలలకోసారి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్మికుల వద్దకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఏటీయూసీ నాయకులు హనుమంతు, ఓబులయ్య, భవన నిర్మాణ సంఘం నాయకులు అన్వర్‌భాషా, రాజు, మల్లికార్జున, పైల్‌మాన్, నర్సయ్య, నారాయణ, పాపయ్య, ప్రకాష్, అల్లూరయ్య పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కార్మికులు

నిలకడగా శ్రీశైలం డ్యాం నీటిమట్టం

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటిమట్టం నిలకడగా ఉంది. ఈ మేరకు శనివారం సాయంత్రం 6గంటల సమయానికి 778.00అడుగులుగా జలాశయ నీటినిల్వలు 19.6210టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 32డిగ్రీలు, కనిష్టంగా 23డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 74క్యూసెక్కుల నీరు ఆవిరైంది.



శ్రీశైలంలో నేటిపూజలు

●స్వామివారి ఆలయం: ఆదివారం ఉదయం 3.00గంటలకు మంగళవాయిద్యాలు, 3.15గంటలకు సుప్రభాతసేవ, 3.30గంటలకు గోపూజ, కాలపూజ, 4గంటలకు మహామంగళహారతి, 4.30గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

●అమ్మవారి ఆలయం: ఉదయం 4.40గంటలకు మహామంగళహారతి 5గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు ఆలయ ప్రాంగణంలో వెండి పల్లకీసేవ నిర్వహిస్తారు.

శ్రీశైలసమాచారం...

రద్దీ: శ్రీశైలక్షేత్రంలో శనివారం రద్దీ స్వల్పంగా పెరిగింది. సుమారు 30వేల మందికిపైగా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా.

క్యూలైన్లు: ఉచిత, శీఘ్ర దర్శన క్యూలైన్లలో భక్తులు అధిక సంఖ్యలో వేచిఉన్నారు. దర్శనానికి సమయం 3గంటలకు పైగా పడుతోంది.

వసతి: దేవస్థాన వసతి సముదాయాల్లో 50శాతం గదులు ఖాళీగా ఉన్నాయి..

-శ్రీశైలం

878వ రోజుకు చేరిన వేంపెంట దీక్షలు

పాములపాడు: వేంపెంట గ్రామం మధ్యలో నిప్పుల వాగుపై నిర్మిస్తున్న విద్యుత్ ఉత్పాదన కేంద్ర నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని కోరుతూ గ్రామస్తులు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు 878వ రోజుకు చేరుకున్నాయి. శనివారం గ్రామానికి చెందిన భారతి, మేరమ్మ, పెద్దరూతమ్మ, కాశమ్మ, అన్నమ్మ, స్వామ్యమ్మ, దర్గా సుశీలమ్మ, ఆర్.సుశీలమ్మ, చిన్నక్క, లక్ష్మమ్మలు దీక్షల్లో పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న గణనాథులు



● గత ఏడాది కంటే పెరిగిన విగ్రహాల ధరలు

ఆత్మకూరు: గణనాథులు ముస్తాబవుతున్నాయి. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది విగ్రహాల ధరలు పెరిగాయి. గతంలో విగ్రహాల కోసం కర్నూలు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లేవారు. అయితే ఇప్పుడు ఆత్మకూరు ప్రాంతంలోనే వినాయక విగ్రహాలను తయారు చేస్తుండడంతో సందడిగా మారింది. రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో విగ్రహాలను తీర్చిదిద్ది అమ్మకాలకు సిద్ధంగా ఉంచారు. ఆత్మకూరులోని పలు మంటపాలతో పాటు వెలుగోడు, కొత్తపల్లి, పాములపాడు మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాలను ఇక్కడే కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడ 3అడుగుల నుంచి 12అడుగుల వరకు విగ్రహాలను తయారు చేశారు. వీటి ధర రూ.2000 నుంచి రూ.15వేల వరకు ఉన్నట్టు విగ్రహ తయారీదారులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది 120విగ్రహాలను విక్రయించేందుకు సిద్ధంగా ఉంచగా ఇప్పటి వరకు 40దాకా విగ్రహాలను నిర్వాహకులు కొనుగోలు చేశారు. గతంతో పోలిస్తే విగ్రహాల ధరలు 10శాతం అదనంగా పెరిగాయి. ప్లాస్టర్‌ఆఫ్‌ప్యారీస్, రంగులు, ఇతర సామగ్రి ధరలు పెరగడం వల్లే విగ్రహం ధరలు పెరిగినట్లు తయారీదారులు పేర్కొంటున్నారు.

విగ్రహాల వ్యాపారం పర్వాలేదు



ఆత్మకూరు ప్రాంతంలో గణనాథుల విగ్రహాల వ్యాపారం పర్వాలేదు. గతంలో నంద్యాలలోనే విగ్రహాలను తయారీ చేసి ఆత్మకూరు తీసుకొచ్చి విక్రయించాల్సి ఉండేది. దీంతో కొంత సమస్యలు ఎదురవ్వడంతో గత కొన్నేళ్లుగా ఇక్కడే విగ్రహాలు తయారు చేసి సరసమైన ధరలకు విగ్రహాలను అందుబాటులో ఉంచుతున్నాము. ఇప్పటి వరకు వ్యాపారం బాగానే కొనసాగుతోంది.

- మునిస్వామి , గణేష్‌విగ్రహాల తయారీదారుడు

'8లోగా ధ్రువపత్రాలు అందజేయండి'

పాములపాడు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్లకు రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈ నెల 8లోగా మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత ధ్రువపత్రాలను అందజేయాలని ఎంపీడీవో జయరామ్‌విజయ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. 2017-18 గానూ స్వయం ఉపాధి పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆధార్, రేషన్‌కార్డులు, కుల, బ్యాంకుఖాతా, విద్యార్హతలు, రెండు ఫొటోలను రెండు సెట్లలో అందజేయాలని సూచించారు. లబ్ధిదారులు ధ్రువపత్రాలను తప్పనిసరిగా అందజేయాలని కోరారు. 2016-17 గానూ.. లబ్ధిదారులకు త్వరలోనే యూనిట్ల మంజూరు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు వివరించారు.

18న మండల సర్వసభ్య సమావేశం

పాములపాడు: మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని 18న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జయరామ్‌విజయ్ శనివారం తెలిపారు. ఎంపీపీ కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. సమావేశానికి హాజరయ్యే అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను ఈ నెల 12 లోగా కార్యాలయంలో అందజేయాలని కోరారు. సమావేశంలో గత మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించనున్నట్లు వెల్లడించారు.

'దాతల సహకారం మరువలేనిది'



ఫ్యాన్లు విరాళంగా అందజేస్తున్న దృశ్యం

పాములపాడు: దాతల సహకారం మరువలేనిదని పాములపాడు గ్రంథాలయ అధికారి హనుమనాయక్ అన్నారు. శనివారం పాములపాడు సర్పంచ్ కురవ ఎల్లమ్మ కుమారుడు కె.రమేష్ గ్రంథాలయానికి ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలన్నారు. గ్రంథాలయానికి వస్తు సామగ్రి, పుస్తకాలు, పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను దాతలు విరాళంగా ఇవ్వాలని కోరారు. నిరుద్యోగులు గ్రంథాలయాన్ని సద్వినియోగించుకుని పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు సతీష్, రాజేష్, అలిబాషా, సుబాన్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

'రహదారి నియమాలు పాటించాలి'

ఆత్మకూరు: వాహన చోదకులు రహదారి నియమాలను తప్పక పాటించాలని ఆత్మకూరు సీఐ కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఆయన పర్యటించి ట్రాఫిక్ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అనేక రహదారులు ఇరుగ్గా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. అయితే ద్విచక్రవాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాల్లో రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి నోపార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలను నిలపరాదని చెప్పారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరించే వారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కాగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో తనిఖీల్లో పట్టుబడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు. అదేవిధంగా వాహన చోదకులు తమ వాహనాల ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్‌లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

'ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి'



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పేద విద్యార్థుల నుంచి విచ్చలవిడిగా ఫీజులను వసూళ్లు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అక్బర్, డివిజన్ కార్యదర్శి శివశంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ.. పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, టీటీసీ కళాశాలల యాజమాన్యం పేద విద్యార్థుల నుంచి ప్రభుత్వ నిబంధనల కంటే అధికంగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా స్పందించకపోవడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని అన్నారు. లేనిపక్షంలో విద్యార్థులను సమీకరించి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దినేష్, రామ్‌నాథం, హరీష్, లోకేష్ ఉన్నారు.

'కార్యకర్తలకు న్యాయం జరగడం లేదు'

కొత్తపల్లి: టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలోనే ఉన్న కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి న్యాయం జరగడం లేదని కొత్తపల్లి మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, నాగంపల్లి సింగిల్ విండో ఛైర్మన్ రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కొత్తపల్లిలో వారు మాట్లాడుతూ మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తూ.. సీనియర్ టీడీపీ నాయకులను అవమానపరుస్తున్నారన్నారు. జన్మభూమి కమిటీల్లోనూ.. అంగన్‌వాడీ పోస్టులు మండలానికి 11 మంజూరు కాగా వాటిలో 9 వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన వారికే కట్టబెట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. అంతేకాకుండా ఎన్టీఆర్ గృహాలు, నీరు-చెట్టు కింద మంజూరైన కోట్లాది రూపాయల పనులను కూడా వైసీపీ నుంచి వచ్చిన వారికే ఇచ్చారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీలో సభ్యత్వం లేని వారికి నేటికి పార్టీ కండువా వేసుకోని వారికి నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రాధాన్యత ఇస్తూ.. పనులను అప్పగించారని అన్నారు. పార్టీని నమ్ముకుని ఉన్న వారిని నట్టేట ముంచారని మండిపడ్డారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా టీడీపీకి ఓటు వేయలేదని ఈ విషయం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌కు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఫ్యాక్స్ ద్వారా పంపించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో నందికుంట సర్పంచ్ పెద్దస్వామన్న, ఎంపీటీసీ బుడే సాహెబ్, వీరాపురం సర్పంచ్ వసుంధర, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ కొండకింది వెంకటరెడ్డి నాయకులు నాగేశన్న, గంగన్న, ధర్మయ్య జానకీరాముడు తదితరులు ఉన్నారు.

లింగాపురంలో వర్షం కోసం పూజలు

కొత్తపల్లి: మండలంలోని లింగాపురం గ్రామశివార్లలో వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు, భక్తులు వర్షం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఆకుపూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వర్షాలు కురవక పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో గ్రామ దేవతతో పాటు అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు.

అలాగే విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

టీడీపీ విజయం కోసం ఏవీ పూజలు



మాట్లాడుతున్న ఏవీ సుబ్బారెడ్డి

శ్రీశైలం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలంటూ నియోజకవర్గం టీడీపీ నాయకుడు ఏవీ.సుబ్బారెడ్డి శనివారం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన ఆయన విలేఖర్లతో మాట్లాడారు. టీడీపీ అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ స్వామిఅమ్మవార్ల అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

'జనావాసాల మధ్య మద్యం దుకాణాలను ఎత్తివేయాలి'

కొత్తపల్లి: జనావాసాల మధ్య ఉన్న మద్యం దుకాణాలను ఎత్తివేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మద్యపానానికి వ్యతిరేకంగా పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ మహిళా సంఘాల ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించారు. ముందుగా వారు బస్టాండ్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో తాగడానికి మంచినీళ్ల లేకున్నా మద్యం ఏరులై పారుతుందన్నారు. కార్యక్రమంలో నాయకురాలు సుజాత, సూరి, వరలక్ష్మీ, ఆదిలక్ష్మీ, మాణిక్యమ్మ, రాణెమ్మ, విజయలక్ష్మీ తదితరులు ఉన్నారు.

ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడి గెలుపుపై హర్షం

బన గానపల్లె: ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు గెలుపుపై పట్ల బీజేపీ కమిటీ జిల్లా సభ్యుడు వెంకటసుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ వెంకయ్యనాయుడు బీజేపీకి విశేష సేవలందించి ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. ప్రధాని మోదీ ఆయన సేవలను గుర్తించి ఉప రాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారన్నా రు. ఆయన గెలుపునకు సహకరించిన ఎంపీలకు వెంకటసుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు. వెంకయ్యనాయుడు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

'హిందూ ధర్మాన్ని కాపాడాలి'



జెండా ఎగురవేస్తున్న యాగంటిపల్లె గ్రామస్థులు

బనగానపల్లె రూరల్: హిందూ ధర్మాన్ని హిందువులంతా కాపాడాలని యాగంటిపల్లె గ్రామ పెద్దలు, గ్రామస్థులు కోరారు. హిందూ ధార్మిక సంస్కృతి ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ఆంజనేయ స్వామి జెండా ఎగురవేశారు. హిందూ సంప్రదాయాలు అంతరించిపోతున్న తరుణంలో ప్రతి గ్రామంలో హిందూ దేవాలయాలను పునరుద్ధరించడంతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో హిందుత్వానికి గుర్తుగా ఆంజనేయ స్వామి జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో చిన్నపుల్లారెడ్డి, మద్దిలేటి రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నాగేశ్వర రెడ్డి, ఆదిత్యరెడ్డి, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

'పంటల సస్యరక్షణపై అవగాహన కల్పించాలి'



మాట్లాడుతున్న ఏడీఏ విశ్వనాథ్ రెడ్డి

కోవెలకుంట్ల: గ్రామాల్లో అందుబాటులో ఉండి పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించాలని ఏడీఏ విశ్వనాథ్ రెడ్డి ఆదేశించారు. శనివారం వ్యవసాయ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ విస్తరణాధికారులు, ఏవోలకు పంటల సస్యరక్షణపై ఆయన అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండుతున్న పంటలను కాపాడుటానికి నీటి వసతి ఉన్న రైతుల పొలాల నుంచి రెయిన్‌గన్‌ల ద్వారా రక్షించాలన్నారు. ఎండుతున్న పంటలపై యూరియా స్ప్రే చేయించాలన్నారు. భూసార పరీక్షలు చేయించాలని, పంట మార్పిడి వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ ఏవో పవన్ కుమార్, కోవెలకుంట్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు ఏవోలు వెంకటేశ్వర రెడ్డి, కళ్యాణ్‌కుమార్, సుధాకర్ రెడ్డి, కిశోర్‌కుమార్, సురేష్‌రెడ్డి, శ్రీకృష్ణ పాల్గొన్నారు.



హాజరైన ఎంపీఈవోలు

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి నబీసాహెబ్

బనగానపల్లె: పట్టణంలోని నెహ్రూ ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయినులకు అగ్ని ప్రమాదాలపై శనివారం అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి నబీసాహెబ్ లీక్ అయినప్పుడు ప్రమాదాలు జరిగిన పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రదర్శనా పూర్వకంగా వివరించారు. కార్యక్రమం లో అగ్నిమాపక సిబ్బంది కరిముల్లా, సుబ్బారావు, నాగరాజరావు పాల్గొన్నారు.

వనం-మనం కార్యక్రమం

బనగానపల్లె అగ్నిమాపక శాఖ కార్యాలయం ఆవరణలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె ఫారెస్టు డిప్యూటీ రేంజర్ శ్యామ్‌సుందర్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ చాంద్‌బాషాలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి నబీసాహెబ్, సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

కోవెలకుంట్ల: గ్రంథాలయాధికారి నరసింహారెడ్డి శనివారం ప్రభుత్వ కళాశాలలో సొంతంగా వంద మందికి, దాతల సహకారంతో 150 మందికి ఒక్కొక్కరికి రూ.100 ప్రకారం వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు విద్యార్థులతో పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లింగేశ్వర రావు మాట్లాడుతూ నరసింహారెడ్డి ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ పేదలను ఆదుకోవడం హర్షణీయమన్నారు. గ్రంథాలయాధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడంతోనే ఆత్మ సంతృప్తి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సహదేవ రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు నారాయణ స్వామి, అధ్యాపకులు దశరథ రామిరెడ్డి పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో వెంకటేశ్వర స్వామి



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

బేతంచెర్ల: శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలోని వెంకటేశ్వర స్వామిని భక్తులు దర్శించుకున్నారు. ప్రధాన అర్చకుడు రామయ్యతో స్వామికి అభిషేకం, కుంకుమార్చన చేయించారు.

శనీశ్వరుడికి అభిషేకం



శనీశ్వరుడిని దర్శించుకుంటున్న భక్తులు

బేతంచెర్ల: శని త్రయోదశి సందర్భంగా పట్టణంలోని వీరభద్ర స్వామి ఆలయంలోని నవగ్రహాలకు భక్తులు నువ్వుల నూనెతో అభిషేకం చేయించారు. పూజారి జంగమయ్య శనీశ్వరుడు, నవగ్రహాలకు పూజ చేశారు.

మాదిగలను విస్మరించిన పార్టీలకు బుద్ధి చెబుతాం: ఎమ్మార్పీఎస్



నంద్యాలకు తరలివెళ్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

బేతంచెర్ల: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించని పార్టీలకు నంద్యాల ఉప ఎన్నికల్లో బుద్ధి చెబుతామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు చెప్పారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ తరుపున నరసింహులు మాదిగ పోటీ చేస్తుండడంతో ఎన్నికల ప్రచారం కోసం శనివారం బేతంచెర్ల నుంచి కార్యకర్తలు నంద్యాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మాదిగల కురుక్షేత్ర మహాసభను ముఖ్యమంత్రి చంద్రబాబు భగ్నం చేశారని, దానికి వైఎస్ జగన్ నుంచి స్పందన లేదన్నారు. ఎన్నికల్లో మాదిగల సత్తా చూపుతామన్నారు. కార్యక్రమంలో బేతంచెర్ల మండల ఎమ్మార్పీస్ అధ్యక్షుడు గిడ్డయ్య, టౌన్ అధ్యక్షుడు సుందర రాజు, ఎంఎస్ఎస్ నాయకులు మద్దిలేటి, శేషు, అనిల్ పాల్గొన్నారు.

'టీజీ భరత్ పిలుపుతో సేవా కార్యక్రమాలు'

బనగానపల్లె రూరల్: ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి అధ్యక్షుడు టీజీ భరత్ పిలుపు మేరకు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు సమితి జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. శనివారం భరత్ జన్మదినం సందర్భంగా మండలపరిధిలోని మీరాపురం ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. బనగానపల్లె జూనియర్ కళాశాలలోని పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్, వైస్‌ప్రిన్సిపాల్ మద్దిలేటిస్వామి, అధ్యాపకుడు ప్రసాద్, నందవరం చౌడేశ్వరీ దేవి పాలక మండలి సభ్యులు విశ్వనాథం వెంకటేశ్వర్లు, కొత్తపేట మల్లారెడ్డి, ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు పీఎస్ఎస్ సత్యం, అధ్యక్షుడు బి. సత్యంశెట్టి, ట్రెజరర్ శివచంద్రయ్య, బి సుబ్రహ్మణ్యం, భరతుడు, ఉపాధ్యాయులు నాగరాజు, సుంకయ్య పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న సభ్యులు

'నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుస్తుంది'


కోవెలకుంట్ల: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుస్తుందని రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బోధనం బాల నాగన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మరణించిన వారి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే సీటు కేటాయించడం ఆనవాయితీ అని శిల్పా మోహన్ రెడ్డిని టిక్కెట్ ఇవ్వనంత మాత్రాన వైసీపీలో చేరారని గుర్తు చేశారు. అన్నదమ్ములిద్దరూ కలిసినంత మాత్రాన టీడీపీకి నష్టం లేదన్నారు. కార్యక్రమంలో రవితేజ, మద్దిలేటి,నాగేంద్రప్రసాద్, వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన అండర్ డ్రైనేజీ పనులు: ఎమ్మెల్యే

బనగానపల్లె: పట్టణంలోని అండర్ డ్రైనేజీ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో తొలగించాల్సిన డ్రైనేజీ కాలువల్లో మరుగుదొడ్ల కాలువలు కలవడం వల్ల కూలీలు పనిచేయడానికి ముందుకు రాక పోవడంతో ఎక్స్‌కవేటర్‌తో పనులు చేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అందుకు స్థానిక ఎన్ఆర్ ఈజీఎస్ అధికారులు అంగీకరించక పోవడంతో విషయాన్ని రాష్ట్ర టెక్నికల్ అడ్వయిజర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వెంటనే అక్కడి నుంచి ఎక్స్‌కవేటర్‌తో పనులు చేసేందుకు అంగీకారం లభించడంతో పనులు పూర్తి చేస్తామన్నారు.

కార్మిక సంక్షేమంపై నీలి నీడలు

● లేబర్ కార్యాలయంలో నమోదు కాని పేర్లు ● పట్టించుకోని అధికారులు ● నష్టపోతున్న కార్మికులు



నాపరాతి గనుల్లో పనిచేస్తున్న కార్మికులు



పాలీష్ ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులు

అవుకు:
కార్మిక సంక్షేమంపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. బండల లోడింగ్, అన్‌లోడింగ్ చేసేందుకు నాపరాతి గనుల్లో వం దల కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో చా లా మందికి అవగాహన లేక కార్మిక శాఖ కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోలేకపోతున్నారు. ఫలితంగా ప్రమాదవశాత్తూ మృతి చెందిన కార్మిక కుంటుబాలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందక రోడ్డును పడుతున్నారు.

అవుకు, కొలిమిగుండ్ల, బనగానపల్లె, బేతంచెర్ల ప్రాంతాల్లో నాపరాతి గనులు ఉన్నాయి. అవుకు మండలంలో 765 హెక్టార్లు, కొలిమిగుండ్ల మండలంలో 1125, బనగానపల్లె మండలంలో 480 హెక్టార్లలో నాపరాతి గనులు విస్తరించి ఉన్నాయి. హెక్టారు విస్తీర్ణంలో 80 నుంచి 100 మంది కార్మికులు పనిచేస్తుంటారు.

నాపరాతి పరిశ్రమలు

అవుకు మండలంలో 550, కొలిమిగుండ్ల మండలంలో 305, బనగానపల్లె మండలంలో 100, బేతంచెర్ల మండలంలో 425 నాపరాతి పరిశ్రమలు ఉన్నాయి. ఒక్కో స్లాబ్ యూనిట్‌లో 15 నుంచి 20 మంది కార్మికులు పనిచేస్తుంటారు. నాపరాతి ఫ్యాక్టరీల్లో పాలీష్ చేసిన రాళ్లను లారీల్లో, ట్రాక్టర్లలో లోడింగ్, అన్‌లోడింగ్ చేసేందుకు రోజూ వందల మంది కార్మికులు పనిచేస్తుంటారు.

మౌలిక వసతులు కరవు

నాపరాతి గనుల్లో పనిచేసే కార్మికులకు మైనింగ్ యజమానులు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. తాగునీటి సౌకర్యం లేక గనుల్లో నిల్వ ఉన్న నీటినే తాగుతూ రోగాల బారిన పడుతున్నారు. గనుల్లో జరుగుతున్న ప్రమాదాల్లో కొందరు ప్రాణాలు కోల్పోతుంటే మరికొందరు క్షతగాత్రులుగా మిగిలి కుటుంబాలకు భారంగా బతుకుతున్నారు. యజమానులు వారికి తాత్కాలిక వైద్యసేవలకు అయ్యే ఖర్చు భరించి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు మాత్రం తమ వరకు రాలేదన్నట్లు వ్యవహిస్తున్నారు. దీంతో బాధిత కుటుంబాలకు పైసా పరిహారం అం దడం లేదు.

కార్మికులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం

కార్మికులు తమ పేర్లను కార్మిక శాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవాలి. ఆ దిశగా కార్మికులకు కార్మిక సంక్షేమశాఖ అధికారులు అవగాహన కల్పించడంలో విఫలం అయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కార్మికులు ప్రమాదాలకు గురైనప్పుడు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం పొందలేకపోతున్నారు. కార్మిక చట్టం ప్రకారం పనిచేసే సమయంలో కార్మికులు మరణిస్తే రూ.2లక్షలు, అంగవైకల్యానికి లోనయితే రూ.20 వేల నుంచి రూ.25 వేలు ప్రభు త్వం నుంచి పరిహారం అందుతుంది. 2014 జనవరి నుంచి ఇప్పటి వరకు 9 మంది మృత్యువాత పడగా 12 మంది గాయాలబారిన పడ్డారు. వీరికి ప్రభుత్వ సాయం అందలేదు. ఇప్పటికైనా కార్మిక శాఖాధికారులు, మైనింగ్ యజమానులు కలిసి కార్మిక చట్టాలపై కార్మికులకు అవగాహన కల్పించాల్సి అవసరం ఉంది.

వింత వ్యాధితో 15 గొర్రెల మృతి

రూ.1లక్ష నష్టం

బేతంచెర్ల: మండల పరిధిలోని బుగ్గానిపల్లె తాండకు చెందిన సౌర్యానాయక్‌కు చెందిన 15 గొర్రెలు, మేకలు వింత వ్యాధితో చనిపోయాయి. మూడు రోజులుగా వింత వ్యాధితో రోజుకు 4, 5 చొప్పున చనిపోవడంతో తనకు సుమారు రూ.1లక్ష నష్టం వాటిల్లిందని సౌర్యానాయక్ చెప్పారు. కాగా బేతంచెర్ల పశువైద్యాధికారి అమృతకుమార్ రెడ్డి వాతావరణ ప్రభావం వలన ఊపిరితిత్తుల వ్యాధితో చనిపోయాయని చెప్పారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

30 మంది ప్రయాణికులు సురక్షితం

బేతంచెర్ల: బేతంచెర్ల-నంద్యాల రహదారిలో బుగ్గానిపల్లె తాండ, బుగ్గానిపల్లె గ్రామాల మధ్య నంద్యాల ఆర్టీసీ బస్సు స్టీరింగ్ రాడ్ విరిగింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. దీంతో నంద్యాల నుంచి బేతంచెర్లకు బయల్దేరిన 30 మంది ప్రయాణికులకు ఊపిరి తీల్చుకున్నారు.

కూతురిపై దాడి చేసిన తండ్రి అరెస్టు

బేతంచెర్ల: పట్టణంలోని టెలిఫోన్ ఎక్సేంజ్ రోడ్డులో నివాసం ఉంటున్న రామనర్సయ్యను పోలీసులు అరెస్టు చేశారు. కూతురు తన మాట వినడం లేదని రామనర్సయ్య కొడవలితో దాడి చేశాడు. డోన్ క్రాస్ రోడ్డులో శనివారం సీఐ కంబగిరి రాముడు నిందితుడిని అరెస్టు చేసి డోన్ కోర్టులో హాజరు పరిచారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోవెలకుంట్ల: జమ్మలమడుగు-కోవెలకుంట్ల దారిలో గుళ్లదుర్తి టర్నింగ్ వద్ద శుక్రవారం రాత్రి రెండు ఆటోల్లో అక్రమంగా తరలిస్తున్న 14 రేషన్ ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకొని శనివారం తహసీల్దారు రామచంద్రారెడ్డికి అప్పగించారు. ఒక్కో ఆటోలో 240 కేజీలు బియ్యం ఉన్నాయని ఆయన తెలిపారు

చికిత్స పొందుతూ మృతి

అవుకు: మండలంలోని సంగపట్నానికి చెందిన జమాల్ బాషా (42) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. జూలై 31వ తేదీ విష పురుగు కుట్టడంతో కుటుంబసభ్యులు కర్నూలు ప్రభుతాసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఆరుగురిపై బైండోవర్ కేసులు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని బెలుం శింగవరం గ్రామానికి చెందిన ఆరుగురిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య తెలిపారు.

శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకని రామశంకర్ రెడ్డి, పేరం రామనాథ్ రెడ్డి మరో నలుగురిపై కేసులు నమోదు చేశామని చెప్పారు.

నోటు పుస్తకాల పంపిణీ



విద్యార్థినులకు నోటు పుస్తకాలు అందిస్తున్న కంబగిరి స్వామి

అవుకు: వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబగిరి స్వామి మండలంలోని చెర్లోపల్లె ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న 240 మంది విద్యార్థులకు రూ.10 వేలు విలువ చేసే నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగూర్ ప్రసాద్, ఎంపీపీ చిన్నకంబగిరి స్వామి, విద్యాకమిటీ చైర్మన్ కంబగిరి రాముడు, ఉపాధ్యాయులు బాలపుల్లయ్య, రహంతుల్, రీనా, లలిత, హుస్సేనమ్మ పాల్గొన్నారు.

అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎర్రబోతుల

కొలిమిగుండ్ల: అల్ట్రాటెక్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెట్నికోట జడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. వైకాపా నాయకుడు ఎర్రబోతుల వెంకటరెడ్డి అతిథిగా వచ్చి 130 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సిబ్బంది గోపాల్‌రెడ్డి, గురునాథ్ రెడి, ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న డీలర్ బాబు తదితరులు

బనగానపల్లె: మండల పరిధిలోని ఇల్లూరుకొత్తపేటలోని బాలుర వసతి గృహ విద్యార్థులకు డీలర్ సురేంద్రబాబు రూ.10 వేలు విలువ చేసే ప్లేట్లు, గ్లాసులు శనివారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా హెచ్ఎం సోమశేఖర రెడ్డి, డోన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి సోమశేఖర రాజు సురేంద్రబాబును అభినందించారు. కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమ అధికారి మల్లికార్జున, రమణయ్య, రిటైర్డ్ వార్డన్ మహబూబ్ బాషా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పాఠశాలకు డెస్కుల విరాళం



డెస్కులను విరాళంగా ఇస్తున్న పూర్వ విద్యార్థులు

బేతంచెర్ల: పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాలకు 1991-92 బ్యాచ్ విద్యార్థులు 10 డెస్కులను అందచేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు హరి, నజీర్ మాట్లాడుతూ రూ.30వేలు విలువ చేసే డెస్కులను విరాళంగా ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరావు, ఫణీంద్రనాథ్ శర్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, పూర్వ విద్యార్థులు లక్ష్మీనారాయణ, గంగాధర్, విజయగోపాలాచారి, పద్మనాభం, గోవర్దన్, మురళి, రామేశ్వర రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి'

డోన్(రూరల్): వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో ఆదివారం కాలువ శ్రీనివాసులు, బి.టి.నాయుడు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.ఇ.నాగరాజు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ సన్మాన కార్యక్రమానికి వాల్మీకులతోపాటు బీసీ కులాల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రావాలని కోరారు.

డోన్ సినిమాలు

రాజా : గౌతమ్‌నంద
శ్రీరామ : ఫిదా
రాఘవేంద్ర: నక్షత్రం
శ్రీనివాస : నిన్నుకోరి

'చంద్రన్న బీమా కింద ఆర్థిక సాయం'



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ప్యాపిలి: మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో ఇటీవల పాము కాటుతో మృతిచెందిన హుస్సేన్‌వలి కుటుంబానికి చంద్రన్న బీమా తక్షణ సాయం కింద రూ.5వేలు అందజేశారు. శనివారం ఈ మొత్తాన్ని వెలుగు ఏపీఎం లక్ష్మమ్మ మృతుని భార్య రహింబీకి అందజేశారు. మిగిలిన బీమా మొత్తాన్ని త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ జయమ్మ, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు లక్ష్మీదేవి, బీమా మిత్ర రంగమ్మ, బుక్‌కీపర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

డోన్: డోన్ పట్టణ సమీపంలోని హైవే పక్కన నూతనంగా నిర్మిస్తున్న షిరిడీ సాయిబాబా ఆలయంలో భక్తులు, కూలీలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆలయంకు స్లాబ్ నిర్మించారు. సాయి కమిటీ కార్యదర్శి భాష్యం రమణగౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సాయి కమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు పార్థసారధి, సి.యం.శ్రీనివాసులు, కొండా సురేష్, మురళీగౌడ్, ఆలా మల్లికార్జునరెడ్డి, విజయభట్ పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌గా శ్రీనివాసరావు

డోన్(రూరల్): డోన్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌గా శ్రీనివాసరావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆసుపత్రి సూపరిటెండెంట్ ఇన్‌చార్జిగా కె.ఎల్.ఎన్.రాజు కొనసాగారు. కర్నూలు నుంచి రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా శ్రీనివాసరావు బదిలీపై డోన్‌కు వచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం బాధ్యతలు తీసుకున్నారు.


మద్యం విక్రేత అరెస్టు

క్రిష్ణగిరి: మండలంలోని చుంచుఎర్రగుడి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సోమ్లా నాయక్ తెలిపారు. శనివారం గ్రామంలో మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం రావడంతో సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడిలో విక్రయిస్తున్న రంగస్వామిగౌడ్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 21మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అతనిపై కేసు నమోదు చేసి డోన్ కోర్టులో హాజరుపరిచనట్లు ఎస్ఐ తెలిపారు.

'సన్మాన సభను జయప్రదం చేయండి'

డోన్(రూరల్): డోన్ పట్టణంలోని వాల్మీకి యువసేన కార్యాలయంలో ఆదివారం నిర్వహించే రాష్ట్ర గృహ శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ బీటీ నాయుడు సన్మాన కార్యక్రమాన్ని వాల్మీకులు విజయవంతం చేయాలని వాల్మీకి యువసేన జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్‌నాయుడు కోరారు. శనివారం ప ట్టణంలోని వాల్మీకి యువసేన కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. పట్టణంలోని జడ్పీ అతిథి గృహం నుంచి భారీ ర్యాలీ ఉంటుందన్నారు. సమావేశంల వాల్మీకి యువసేన నాయకులు శ్రీను, మద్దిలేటినాయుడు, చిన్నమద్ది, ఐస్‌కిట్టు, రమణయ్య, సాంబశివుడు, భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

పల్లెలకు మహర్దశ



- గ్రామాల్లో ముమ్మరంగా సీసీరోడ్ల పనులు
- తీరనున్న ప్రజల కష్టాలు

ఎర్రగుంట్లలో స్మశానానికి వెళ్లే దారిలో వేసిన సీసీరోడ్డు

డోన్(రూరల్): డోన్ మండలంలోని పలు గ్రామాలకు మహర్దశ వచ్చింది. గ్రామాల్లో సీసీరోడ్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్ స్పందించి నిధులు విడుదల చేయిం చారు. మండలంలోని ఎర్రగుంట్లలో రూ.7లక్షల నిధులతో సీసీరోడ్ల పనులు పూర్తయ్యాయి. అలాగే ధర్మవరంలో రూ.7లక్షలు, యాపదిన్నె రూ.6.50లక్షల నిధులతో పనులు పూర్తి చేశారు. అదే విధంగా మండలంలోని వెంకటాపురంలో రూ.4లక్షలు, అబ్బిరెడ్డిపల్లెలో రూ.9లక్షల నిధులతో సీసీరోడ్ల పనులు జరిగాయి. ఉడుములపాడులో సీసీరోడ్ల నిర్మాణాలకు రూ.7లక్షలు, చింతలపేటలో రూ.9లక్షలు, జగదుర్తికి రూ.20లక్షలు, కొచ్చెర్వుకు రూ.13లక్షలు, చిన్నమల్కాపురానికి రూ.20లక్షల నిధులు మంజూరయ్యాయి. వీటిలో జగదుర్తి, చిన్నమల్కాపురం గ్రామాల్లో రోడ్డు పనులు జరుగుతున్నాయి. చింతలపేట, కొచ్చెర్వు గ్రామాల్లో పనులు మొదలు కావాల్సి ఉంది.



వెంకటాపురంలో..

ఇబ్బందులు తొలగాయి

ఎన్నో ఏళ్లుగా గ్రామం నుంచి స్మశానానికి వెళ్లే దారి అధ్వానంగా ఉండేది. ఇక్కడ సీసీ రోడ్డు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు తొలగిపోయాయి.
- వెంకటరాముడు, ఎర్రగుంట్ల

'బయోమెట్రిక్ ద్వారానే ఎరువులు విక్రయించాలి'



బయోమెట్రిక్ యంత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్యాపిలి: ఎరువుల దుకాణాల యజమానులు బయోమెట్రిక్ ద్వారానే ఎరువులు విక్రయించాలని డోన్ వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు రాఘవరెడ్డి సూచించారు. శనివారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఎరువుల దుకాణాల యజమానులకు బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ వ్యాపారులు ఇష్టానుసారంగా ఎరువులను విక్రయిస్తున్నారన్నారు. దీని వల్ల ఎ రువుల కొరత ఏర్పడటంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దీంతో ప్రభుత్వం బయోమెట్రిక్ ద్వారానే ఎరువులు విక్రయించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే 2015-16కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పంట నష్టపరిహారాన్ని కూడా త్వరలో రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. కాబట్టి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అల్లిపీరా పాల్గొన్నారు.

'పగటి కలలు కంటున్న బుగ్గన'



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

డోన్: వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజారెడ్డి పగటి కలలు కంటున్నారని, ఎప్పటికీ ఆ పార్టీకి అధికారం అప్పగించరని డోన్ టీడీపీ నేతలు అన్నారు. శనివారం పట్టణంలోని కేఈ స్వగృహంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మవరం సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తకోట శ్రీను, మాజీ సింగిల్‌విండో చైర్మన్ సోమేష్‌యాదవ్, ఖాలీషా విలేఖరులతో మాట్లాడారు. డోన్ ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతుంటే ఏ రోజైనా ఎమ్మెల్యే బుగ్గన పట్టించుకున్నాడా అని ప్రశ్నించారు. గాజులదిన్నె ప్రాజెక్టులో నీరు అడుగంటిన వెంటనే నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్, మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రికె గాయత్రిదేవి డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, మంత్రి లోకేష్‌తో మాట్లాడి ఎల్లెల్సీ ద్వారా జీడీపీకి నీటిని తెచ్చి డోన్‌కు తాగునీరు జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే బుగ్గన సిగ్గు లేకుండా ఇప్పుడు వచ్చి తాగునీటి సమస్యపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు తాగునీటిని అందించేందుకే కొత్త మోటార్లు కొనుగోలు చేస్తే దాన్ని కూడా రాజకీయం చేస్తూ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఎమ్మెల్యే బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం, కేఈ కుటుంబం డోన్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ఎమ్మెల్యే బుగ్గన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డోన్ ఎ మ్మెల్యేగా బుగ్గనను గెలిపించి తప్పు చేశామని ప్రజలు మదన పడుతున్నారని, ఆయన చెప్పే పిట్టకథలను ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని ఎద్దేవా చేశారు. పీకే సర్వేలో ఎమ్మెల్యే బుగ్గన తన స్థానం ఎక్కడుందో తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు దేవరబండ వెంకటనారాయణ, సుధీష్, పెద్దయ్య, మధుసూదన్‌రెడ్డి, కోట్రాయి సుంకన్న, కౌన్సిలర్లు భారతి, చలం వెంకటేశ్వరమ్మ, ఇంతియాజ్, శోభారాణి పాల్గొన్నారు.

'తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం'



పాలు, బ్రెడ్లు పంపిణీ చేసిన దృశ్యం

డోన్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని డోన్ ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షురాలు శారదాదేవి అన్నారు. తల్లిపాల వారోత్సవాల భాగంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో తల్లిపాల విశిష్టతపై మహిళలు, బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డల ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లులు ముర్రుపాలు తప్పక తాగించాలన్నారు. అనంతరం వారికి పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు రజిని, రాజాసుజాత, ఉమా పాల్గొన్నారు.

వర్షం కోసం బ్రహ్మగుండేశ్వరుడికి పూజలు



వెల్దుర్తి: వెల్దుర్తి పట్టణంలోని బ్రహ్మగుండంలో శనివారం వర్షం కోసం బ్రహ్మగుండేశ్వరుడికి 101 బిందెలతో జలాభిషేకం నిర్వహించారు. గ్రామ పెద్దలు దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఉదయం అభిషేకం చేశారు. శ్రీవిద్యానికేతన్ విద్యార్థులతో 101బిందెలతో జలాభిషేకం చేశారు. అనంతరం అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని అన్ని దేవాలయాలకు టెంకాయలు సమర్పించి పూజలు చేశారు.

'శ్రమదానంతోనే గ్రామాల అభివృద్ధి'



శ్రమదానం పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

ప్యాపిలి: శ్రమదానంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. మండలంలోని కలచట్ల-కడమకుంట్ల రోడ్డును శ్రమదానంతో అభివృద్ధి చేయడానికి గ్రామస్తులు శ్రీకారం చుట్టారు. శనివారం ఈ కార్యక్రమాన్ని వై.నాగేశ్వరావు యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు, టీడీపీ నాయకులు కలచట్ల వెంకటేష్, రామ్మోహన్‌యాదవ్, సర్పంచ్ రామాంజనేయులు, ఎం. వి.వెంకటరాముడు, రామచంద్రుడు పాల్గొన్నారు.

సమస్యలు ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

● కమిషనర్ హరినాథరెడ్డి

కర్నూలు(కార్పొరేషన్): నగరంలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడే పరిష్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరినాథరెడ్డి అధికారును ఆదేశించారు. ప్రజా సమస్యలపై జాప్యం చేసేవారి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కార్పొరేషన్ కార్యాలయ సమావేశ భవనంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో కమిషనర్ సమన్వయ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఐకమత్యంతో పనిచేస్తే నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంస్థ ఆదాయం కూడా పెంచుకోవచ్చన్నారు. ప్రజాసేవల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని ఫిర్యాదులు అందుతున్నాయనీ, ఇక ముందు అలాంటి ఫిర్యాదులు రాకుండా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. సమస్యల పరిష్కారంపై చొరవ చూపాలని సూచించారు. ప్రధానంగా భవన నిర్మాణ అనుమతులు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై ఫిర్యాదులు అందుతున్నాయనీ, అలాగే అభివృద్ధి పనుల నాణ్యతపై కూడా ఫిర్యాదులు అందుతున్నాయని కమిషనర్ తెలిపారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న కమిషనర్

కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకొని రావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హరినాథరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఎస్ఈ శివరామిరెడ్డి, మున్సిపల్ ఇంజనీరు రమణమూర్తి, కార్యాలయ మేనేజర్ చిన్నరాముడు, డీఈలు భాస్కర్‌రెడ్డి, బాలసుబ్రమణ్యం, నబీరసూల్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

14 వరకు వేతనదారులకు అవగాహన

కర్నూలు(న్యూసిటీ): ఉపాధి హామీ పథకం వేతనదారులకు 14వ తేదీ వరకు అవగాహన శిబిరాలు కొనసాగిస్తామని డ్వామా పీడీ పుల్లారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేతనదారుల ఆధార్ నెంబరును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసి తద్వారా వేతనాలను నేరుగా బ్యాంకు ఖాతాలకు జమ అయ్యేలా చూసేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. క్యాంపులలో బ్యాంక్ ఖాతాలేని వారికి బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సూచించారు. ఆధార్ క్యాంపులో ప్రతి ఒక్క వేతనదారుల బ్యాంకు ఖాతాలకు ఆధార్‌నెంబరు, సెల్ నెంబరును జతపరచడం వల్ల పని చేసిన దినాలకు వేతన చెల్లింపులో జాప్యం ఉండదని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

'విద్యుత్ చౌర్యం ప్రమాదకరం'

కర్నూలు(రాజ్‌విహార్): విద్యుత్ చౌర్యం ప్రమాదమని, ప్రాణాంతకమని, నేరమవుతుందని విద్యుత్ శాఖ కర్నూలు ఆపరేషన్స్ డీఈఈ తిరుపతిరావు తెలిపారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి, పులకుర్తి, వర్కూరు, కళ్లపరి, బైనదొడ్డి, వెంకటగిరి, మెరుగుదొడ్డి, లద్దగిరి, గోరంట్ల గ్రామాల్లో తమ సిబ్బంది 23 బృందాలుగా విడిపోయి 2292 సర్వీసులను శనివారం తనిఖీ చేశారని ఆయన తెలిపారు. 31 మంది వివిధ రకాలుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ పట్టుబడ్డారన్నారు. మీటరు నుంచి చౌర్యానికి పాల్పడిన ముగ్గురిపై, కొక్కిలతో విద్యుత్ చౌర్యం చేస్తున్న ఐదుగురిపై అదనపు లోడు వినియోగించుకుంటున్న 22 మందిపై, వ్యాపారానికి కరెంటు వాడుకుంటున్న ఒకరిపై కేసులు నమోదు చేశారన్నారు. 43750లు జరిమానా విధించామన్నారు.

ఆర్‌యూలో ధర్నా

కర్నూలు(ఎడ్యుకేషన్): ఆర్‌యూ వీసీ నరసింహులు నియంతలా వ్యవహరిస్తున్నారని విద్యార్థి నాయకులు మండిపడ్డారు. అధికారుల ప్రమేయం లేకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆర్‌పీఎస్- ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం వర్సిటీలో విద్యార్థులు తరగతులను బహిష్కరించి ధర్నా చేశారు. ఆర్‌పీఎస్-ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు, ఎస్ఎఫ్ఐ మహిళా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ వైస్ చాన్సలర్ తనఇంట్లో ఈసీ మీటింగ్ నిర్వహించి సొంత నిర్ణయాలు తీసుకుని విద్యార్థులపై రుద్దుతున్నారని అన్నారు. పాలకమండలి సభ్యులు వీసికి వత్తాసు పలకడం శోచనీయమని, పాలకమండలి తీర్మానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వర్సిటీలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తాత్కాలిక నియామకాలు రద్దుచేసినా ఇంకా వారు విధుల్లో కొనసాగడం అనుమానాలకు తావిస్తోందిన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు గిరీష్, గోపాల్‌నాయక్, రమేష్, ప్రకాశ్, రాజ్‌కుమార్, విజయ్, రోహిత్ పాల్గొన్నారు.


ఆర్‌పీఎస్ -ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తరగతులను బహిష్కరించి ధర్నా చేస్తున్న విద్యార్థులు

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

కర్నూలు(అగ్రికల్చర్): ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్కరి చొప్పున జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి రైతులను ఎంపిక చేసి అక్టోబరు 8 నుంచి 12 వరకు అనంతపురంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇస్తామని స్టేట్‌కోఆర్డినేటర్ విజయకుమార్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ప్రగతిపై అన్ని జిల్లాల జేడీలతో శనివారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. 4 జిల్లాల నుంచి ఎంపిక చేసిన రైతులతో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు చేకూరిన ప్రయోజనాలను పరిశీలించేందుకు పంటకోత ప్రయోగాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక ప్రయోజనం పొందడమే కాకుండా, నాణ్యమైన దిగుబడులు సాధించి ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ మల్లికార్జునరావు, ఏడీఏలు ఉమామహేశ్వరరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీల సమావేశం

కర్నూలు(ఎడ్యుకేషన్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రతి పేదవాడికి అందేలా బూత్ కమిటీ కార్యకర్తలు విస్తృత ప్రచారం చేపట్టాలని భారతీయ జనతాపార్టీ జిల్లా విస్తారక్ శివనారాయణ సూచించారు. పాతనగరం మాసూం బాషా దర్గా, గడ్డావీధి, ఘనిగల్లీ, గడ్డ వీధుల్లో శనివారం బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య మాట్లాడుతూ మూడు సంవత్సరాల బీజేపీ పాలనలో ఏ రాష్ట్రంలోనూ మతకలహాలు జరగలేదని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగస్వామి, నగర అధ్యక్షుడు యోగానంద చౌదరి మాట్లాడుతూ నగరంలోని అన్ని పోలింగ్ బూత్ కమిటీలను బలోపేతం చేస్తామని అన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు హరీష్ బాబు, నగర ప్రధానకార్యదర్శి సూర్యప్రకాశ్, ఉపాధ్యక్షుడు శ్రీను, శివ, మైనార్టీ నాయకులు అబ్దుల్‌వాహబ్, మహబూబ్ బాషా, ఫయాజ్, సర్దార్ బాషా పాల్గొన్నారు.

15న యూత్ రిట్రీట్ కార్యక్రమం

కర్నూలు(రూరల్): ఈ నెల 15న కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్టిస్ట్ సంఘం, బీవైఎఫ్, సీసీవైఎఫ్ ఆధ్వర్యంలో యూత్ రిట్రీట్ నిర్వహించనున్నట్లు బీవైఎఫ్, సీసీవైఎఫ్ డైరెక్టర్ ఈకే రేచల్ పీటర్స్, అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం సీసీ చర్చిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. ముఖ్య ప్రసంగీకులుగా పీడీ స్టీవెన్ హాజరవుతారని తెలిపారు. సీనియర్ సంఘ కాపరి, ఆర్‌పీ సజీవన్, ఆర్.పాస్కల్‌ప్రకాశ్ కూడా హాజరు అవుతారని తెలిపారు.

అర్బన్ హెల్త్ సెంటర్లలో ఎమ్మార్ వ్యాక్సిన్

కర్నూలు(హాస్పిటల్): అర్బన్‌హెల్త్ సెంటర్లలో తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను మరింత పకడ్బందీగా వేయనున్నట్లు డీఐవో డాక్టర్ వెంకటరమణ తెలిపారు. ఫీమేల్ ట్రైనింగ్ సెంటర్‌లో ఎంఆర్ వ్యాక్సిన్ కోసం 172 మంది బీఎస్సీ నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు శనివారం శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథులుగా డీఐవో డాక్టర్ వెంకటరమణ, యూనిసెఫ్ కన్సల్టెన్సీ శివకిశోర్ పాల్గొన్నారు. అర్బన్ సెంటర్‌లో 50 వేల మంది పిల్లలు ఉన్నారనీ, వీరందరికీ తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఐడీఎస్‌పీ మహేశ్, డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి, డెమో ఎర్రంరెడ్డి పాల్గొన్నారు.

సీ క్యాంప్ రైతు బజార్

శనివారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	50
వంకాయ	36
బెండ	20
పచ్చిమిర్చి	40-46
కాకర	22
బీర	14
క్యాలీఫ్లవర్	36
క్యారెట్	64
క్యాబేజీ	24
బీన్స్	50
దొండ	28
ఆలు	20
ఉల్లి	12
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	10
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	36
ముల్లంగి	28
సీమవంకాయ	30
మునగ(1)	2
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	36
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

\- కర్నూలు(అగ్రికల్చర్)

చిన్నారుల సంబరాలు


రాఖీలు కడుతున్న చిన్నారులు


చిన్నారుల స్నేహ దినోత్సవం


బచ్‌పన్ పాఠశాలలో..

కర్నూలు(సి.క్యాంప్): కృష్ణానగర్ కేశవరెడ్డి పాఠశాలలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాఖీలు కట్టుకని అన్నాచెల్లెల అనుబంధాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ భరత్‌రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డీన్ మల్లికార్జునాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్రెండ్‌షిప్‌డే వేడుకలు

సంకల్‌బాగ్‌లోని కేశవరెడ్డి పాఠశాలలో శనివారం ఫ్రెండ్‌షిప్‌డే నిర్వహించారు. విద్యార్థులు చేతులకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లను కట్టుకొని స్నేహబంధాన్ని చాటుకున్నారు. స్నేహబంధాన్ని మించిన బంధం లేదని విద్యాసంస్థల డైరెక్టర్ భరత్‌రెడ్డి అన్నారు. అనంతరం స్నేహబంధంపై విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని సిరిగిరి తబిత, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బచ్‌పన్, శ్రీసాయి కృష్ణలో..

కర్నూలు(ఎడ్యుకేషన్): రామచంద్ర నగర్‌లోని బచ్‌పన్, శ్రీ సాయి కృష్ణ విద్యానికేతన్‌లో శనివారం స్నేహ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వై.మీనా పాల్గొన్నారు.

ముగిసిన స్వచ్ఛ పక్వాడా

రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ పక్వాడా నిర్వహించారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, ల్యాబ్స్, గ్రంథాలయాలు, పచ్చికబయలు, రోడ్లను విద్యార్థినులుశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్‌కుమార్, వైస్ చైర్మన్ జి.వంశీధర్ ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ బృందం సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	99	31	248	157
బెంగళూరు	0	0	151	46
చెన్నై	0	22	61	08
విజయవాడ	0	0	248	145

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

● సైక్లోథాన్‌లో టీజీ భరత్

కర్నూలు(కార్పొరేషన్‌): పర్యావరణ పరిరక్షణ టీజీబీ యూత్‌ లక్ష్యమని యూత్‌ అధ్యక్షుడు టీజీ భరత్‌ అన్నారు. ఎస్టీబీసీ కళాశాల మైదానంలో టీజీబీ యూత్‌ శనివారం ఏర్పాటు చేసిన సైక్లోథాన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరాన్ని ప్రభుత్వం స్మార్ట్‌ సిటీగా ప్రకటించినందున సైక్లోథాన్‌ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. నెలలో ఒక రోజు తను టీజీవీ గ్రూప్‌ సంస్థల్లో పని చేసే ఉద్యోగులతో కలిసి సైకిళ్లపై వచ్చి విధులు నిర్వహించేలా చూస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మొదటి సారిగా నిర్వహిస్తున్న సైక్లోథాన్‌లో కర్నూలు ప్రజలు భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. సైక్లింగ్‌ పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యం పెంపొందించుకునేందుక ఎంతో ఉపయోగపడుతుందని భరత్‌ తెలిపారు. కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి వారంలో ఒక్కరోజైనా విధులకు సైకిల్‌పై వెళ్లాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు టీజీబీ యూత్‌ చేపట్టిన ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తినిస్తా యని సీఐలు డేగల ప్రభాకర్‌, క్రిష్ణయ్య ప్రశంసించారు. ఎస్టీబీసీ క్రీడామైదానం నుంచి ప్రారంభమైన సైక్లింగ్‌ అశోక్‌నగర్‌, మార్కెట్‌ యార్డు, రాజవిహార్‌, కలెక్టరేట్‌, బుధవారపేట, పాతబస్తీ, కొండారెడ్డి బురుజు, ఎస్వీ కాంప్లెక్సు మీదుగా ఎస్టీబీసీ మైదానానికి చేరుకుంది. పాల్గొన్న వారందరికి తమ రిజిస్ట్రేషన్లతో టీషర్టు, స్మార్ట్‌కార్డ్‌ అందుకున్నారు. జంబో ఏరోబిక్స్‌ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సైక్లోథాన్‌ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాసంఘం ప్రతినిధులు, సైక్లోథాన్‌ నిర్వాహకులు పాల్గొన్నారు.


సైక్లింగ్‌లో పాల్గొన్న టీజీ భరత్‌, యూత్‌ సభ్యులు

పీఎఫ్‌ లెక్కలు తేల్చండి

● ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్‌): జిల్లా పరిషత్‌ పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు నెల నెలా చెల్లించే ప్రావిడెంట్‌ ఫండ్‌ లెక్కలను తెల్చాలని ఆంధ్రప్రదేశ్‌ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌ జిల్లా అధ్యక్షుడు సురేష్‌కుమార్‌, ప్రధాన కార్యదర్శి డి.రామశేషయ్య డిమాండ్‌ చేశారు. ఈ మేరకు శనివారం జడ్పీ డిప్యూటీ సీఈఓ డి.ప్రతాప్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి నెలా 15 వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు రూ.3 కోట్లపైగా భవిష్యనిధికి జమచేస్తున్నారని సురేష్‌కుమార్‌ అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఖాతాలో ఎంతమొత్తం జమ అవుతోందో జిల్లా పరిషత్‌ కార్యాలయ అధికారులు చెప్పడం లేదని అన్నారు. ఈ నెల చివరికల్లా స్పందించకపోతే సెప్టెంబర్‌ 1న ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసి వారిలో నాయకులు భాస్కర్‌, రంగన్న, సురేష్‌కుమార్‌ ఉన్నారు.

'కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి'

కల్లూరు: 2011 భూసేకరణ చట్టం ప్రకారం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.కృష్ణ ఆధ్వర్యంలో పలువురు రైతులు తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. సంఘం డివిజన్‌ కార్యదర్శి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం పాణ్యం డివిజన్‌ కార్యదర్శి వెంకటరాముడు తదితరులు తహసీల్దారును శనివారం కలిశారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న గుర్తింపు కార్డులు అందజేయాలని కోరారు. వీఆర్‌వోల సర్వే, పొలం పంచనామా ఆధారంగా గుర్తింపు కార్డులివ్వాలని కోరారు. అలాగే స్కేల్‌ ఆఫ్‌ ఫైనాన్స్‌ ప్రకారం లక్ష వరకు వడ్డీలేని, పూచికత్తులేని రుణాలు ఇచ్చేందుకు అధికారులు చొరవ చూపాలని విన్నవించారు. కార్యక్రమంలో పుసులూరు వెంకటేశ్వర్లు, చిన్నయ్య, విష్ణు, గోవిందు పాల్గొన్నారు.

నేడు గేట్‌పై అవగాహన

కర్నూలు(ఎడ్యుకేషన్‌): శ్రీనగర్‌కాలనీలోని విజయదుర్గ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉదయం 10 గంటలకు గేట్‌-2018 పరీక్ష, ఉద్యోగ అవకాశాలపై ఉచిత అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఈశ్వరాస్‌ సంస్థ గౌరవ సలహాదారుడు ఈశ్వరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు గేట్‌లో 21వ ర్యాంకును సాధించి ఇస్రో సైంటిస్ట్‌గా పనిచేస్తున్న మహేష్‌బాబు, నిష్ణాతులైన అధ్యాపకుడు కుమార్‌ హాజరవుతున్నారని తెలిపారు. ఇంజినీరింగ్‌ ఈసీఈ విద్యార్థులు ఈ సదస్సుకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

నగరంలో స్నాచింగ్‌

కర్నూలు: మాధవీనగర్‌లో శనివారం చైన్‌ స్నాచింగ్‌ జరిగింది. అన్నపూర్ణమ్మ అనే మహిళ మెడలోనుంచి గుర్తుతెలియని వ్యక్తి గొలుసు తెంచుకొని ఉడాయించారు. అన్నపూర్ణమ్మ కిరాణం స్టోర్‌ నిర్వహిస్తున్నారు. ఓ ఆగంతకుడు వచ్చి ఉప్పారవ్వ కావాలని అడిగాడు. ఆమె తూకం వేసే పనిలో నిమగ్నమై ఉండగా గొలుసు తెంచుకువెళ్లాడు. అప్రమత్తమైన బాధితురాలు గొలుసును గట్టిగా పట్టుకోవడంతో సగం గొలుసు తెగింది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

14న విజయవాడలో డాక్‌ అదాలత్‌

కర్నూలు(న్యూసిటీ): తపాలా శాఖ ఫిర్యాదులను స్వీకరించే డాక్‌ అదాలత్‌ను ఈ నెల 14న విజయవాడలో నిర్వహిస్తామని కర్నూలు పోస్టల్‌ సూపరింటెండెంట్‌ కేవీ సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు విజయవాడలోని చీఫ్‌ పోస్టు మాస్టర్‌ జనరల్‌ కార్యాలయంలో డాక్‌ అదాలత్‌ ప్రారంభమవుతుందన్నారు. ప్రజలు తపాలా శాఖకు సంబంధించిన ఫిర్యాదులను కే.రమేష్‌, అసిస్టెంట్‌ డైరెక్టర్‌, చీఫ్‌ పోస్టుమాస్టర్‌ జనరల్‌ కార్యాలయం విజయవాడ-520 013 అనే చిరునామాకు ఈ నెల 7వ తేదీలోగా పంపించాలని కోరారు.

రోజావీధిలో దోమతెరల పంపిణీ

కర్నూలు(హాస్పిటల్‌): వర్షాకాలంలో దోమల బెడద వల్ల ప్రాణాంతకమైన వ్యాధులు సంభవిస్తాయని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్‌ డాక్టర్‌ శంకర్‌శర్మ తెలిపారు. నగరంలోని రోజావీధిలో ఆయన శనివారం ప్రజలకు దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సీజన్‌ల్లో దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ, మెదడువాపు వ్యాధులు సంభవిస్తాయన్నారు. ప్రజలు తమ చుట్టుపక్కన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గత ఏడాదికన్నా ఈ సారి దోమతెరలను అధికంగా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.


దోమతెరలు ఇస్తున్న డాక్టర్‌ శంకర్‌శర్మ

జగన్‌ వ్యాఖ్యలపై టీఎన్‌ఎస్‌ఎఫ్‌ నిరసన



టీఎన్‌ఎస్‌ఎఫ్‌ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కర్నూలు(ఎడ్యుకేషన్‌): నంద్యాల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రతిపక్ష నేత వైఎస్‌ జగన్‌ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా టీఎన్‌ఎస్‌ఎఫ్‌ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక జగన్‌ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని నగర నాయకుడు విజయచంద్ర ఆరోపించారు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి లబ్ధి పొందాలనుకుంటు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

బాహుబలి-2 శతదినోత్సవం

● కేక్‌ కట్‌చేసిన అభిమానులు



సంబరాలు జరుపుకుంటున్న ప్రభాస్‌ అభిమానులు

కర్నూలు(న్యూసిటీ): ప్రభాస్‌ నటించిన బాహుబలి - 2 చిత్రం శతదినోత్సవాలను అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభాస్‌ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు జాగీరప్ప ఆధ్వర్యంలో ఆనంద్‌ థియేటర్‌లో కేక్‌ కట్‌చేసి పంచిపెట్టారు. కనీవిని ఎరుగనిరీతిలో రికార్డులను బద్దలుకొట్టుకుంటూ తెలుగు సినీ చరిత్రలో నూతన అధ్యాయానికి ఈ చిత్రం నాంది పలికిందని అధ్యక్షుడు జాగీరప్ప హర్షం వ్యక్తం చేశారు. తమ అభిమాన హీరో ఈ ఘనత సాధించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్‌ అభిమానులు శాంతప్ప, రాజశేఖర్‌రెడ్డి, అబ్దుల్లా, ప్రసాద్‌, కిరణ్‌, లచ్చి, చోటు, హనుమంతు, జగన్‌, రమేష్‌, గౌస్‌, విజయ్‌ ప్రవీణ్‌కుమార్‌ పాల్గొన్నారు.


రకుల్‌ ప్రీత్‌ సందడి

బిగ్‌-సి షోరూం ప్రారంభోత్సవానికి హాజరు


రకుల్‌ ప్రీత్‌ సింగ్‌కు స్వాగతం పలుకుతున్న నిర్వాహకులు



కర్నూలు: సినీ నటి రకుల్‌ ప్రీత్‌ సింగ్‌ శనివారం నగరంలో సందడి చేశారు. నంద్యాల రోడ్డులో బిగ్‌ సి షోరూం ప్రారంభించేందుకు వచ్చిన ఆమెను చూసేందుకు అభిమానులు పోటెత్తారు. షోరూంలో అన్ని రకాల ఫోన్‌లు అందుబాటులో ఉన్నట్లు రకుల్‌ తెలిపారు. తమ షోరూంలో సెల్‌ఫోన్లు కొన్నవారికి రూ.వెయ్యి నుంచి రూ.5 వేల విలువైన బహుమతులు అందజేస్తున్నట్లు బిగ్‌ సి వ్యవస్థాపకుడు, సీఎండి ఎం బాలు చౌదరి తెలిపారు.



ప్రతిపాదనలకే పరిమితం

- లభించని ప్రభుత్వ అనుమతి
- పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలు
- బ్రిడ్జి నిర్మాణంలో తీవ్ర జాప్యం
- సీవోటీ అనుమతిపై అలసత్వం
- ప్రశ్నార్థకమైన లో లెవల్ కాజ్‌వే నిర్మాణం
- ఇబ్బందులు పడుతున్న జనం



కర్నూలు(రాజ్‌విహార్): నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తొలగించేందుకు జిల్లా అధికారులు ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు పదిలంగా ఉన్నాయి. కానీ ఆమోదం లభించడం లేదు. నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఆర్‌అండ్‌బీ అధికారుల ప్రత్యామ్నయ రహదారులు అవసరమని గుర్తించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆనంద్ థియేటర్ వద్ద లోలెవల్ కాజ్‌వే నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కాజ్‌వే నిర్మాణం ఆనంద్ థియేటర్ నుంచి స్విమ్మింగ్ పూల్‌వరకు వంతెన, అక్కడ నుంచి కిసాన్‌ఘాట్ మీదుగా మ్యూజియం వరకు అనుసంధాన రహదారిని నిర్మించేందుకు పంపిన ప్రతిపాదనలకు ఈఎన్‌సీ ఆమోదం లభించింది. అయితే టెండర్ల దశకు చేరిన తర్వాత సీవోటీ (కమిషనరేట్ ఆఫ్ టెండర్స్) ఆమోదం పొందాల్సి ఉంది. అయితే సీవోటీకి వెళ్లి 3 నెలలవుతున్నా మోక్షం లభించడం లేదు. దీనికి తోడు నంద్యాల ఉప ఎన్నికలతో ఎన్నికల కోడ్ వచ్చిపడింది.

కార్పొరేషన్ నిధులతో..

మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో రూ. 11 కోట్లతో డిపాజిట్ వర్క్ కింద ఆర్ అండ్ బీ శాఖ లోలెవల్ కాజ్‌వే, అనుసంధాన రహదారుల నిర్మాణం చేపడుతుంది. 12 మీటర్ల వెడల్పు, 175 మీటర్ల పొడవుతో హంద్రీ నదిలో పది అడుగుల ఎత్తులోకాజ్‌వే నిర్మాణానికి చర్యలు తీసుకుంటుంది.

లోలెవల్ కాజ్‌వేతో ట్రాపిక్ నియంత్రణ..

నగరంలోని రహదారుల్లో రోజుకు 60,000 నుంచి 70 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇందులో ఆటోలే అధికభాగం ఉండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా రాజ్‌విహార్ కూడలిలో ట్రాఫిక్ రద్దీ అంతా ఇంతాకాదు. ఈ నేపథ్యంలో బస్టాండ్ నుంచి వచ్చే వాహనాలను దారిని మళ్లించేందుకు ఆనంద్‌థియేటర్ దగ్గర హంద్రీపై వంతెన, అక్కడ నుంచి అనుసంధాన రహదారిని నిర్మించేందుకు మున్సిపల్ కార్పొషన్, ఆర్ అండ్ బీని కోరింది. వంతెన పూర్తయితే నంద్యాల చెక్‌పోస్టు, సి.క్యాంప్, ఆసుపత్రి, బిర్లాగేటు వెళ్లే వాహనాలు రాజ్ విహార్‌కు వెళ్లకుండా ఆనంద్‌థియేటర్ మీదుగా వెళ్లవచ్చు. దీనివల్ల 40 నుంచి 50 శాతం వాహనాలు దారి మళ్లుతాయి. ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది.

నిర్మాణం వెంటనే చేపట్టాలి



బ్రిడ్జి నిర్మిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. దూరం తగ్గుతుంది. సమయం కలిసొస్తుంది. ప్రమాదాలు తగ్గుతాయి. అసౌకర్యం పోతుంది.

\- రాఘువేంద్ర ప్రసాద్, ఉద్యోగి

9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



పోస్టర్ విడుదల చేస్తున్న ఎస్టీఎస్‌ఎఫ్ నాయకులు

కల్లూరు: ఈ నెల ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తామని ఎస్టీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు తెలిపారు. షెడ్యూల్డ్ ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఎస్టీఎస్‌ఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ హక్కులపై ఐక్యరాజ్యసమితి 2008లో తీర్మానాలను ఆమోదించిందన్నారు. సైన్స్ పరిచయం కాకముందే వృక్షాలపై నివాసాలు వారదులు నిర్మించిన సామాజిక ఇంజనీర్లు ఆదివాసులని కొనియాడారు. ప్రస్తుతం విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయంగా దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల వల్ల గిరిజనులు ఒకే తాటిపై రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవంలో గిరిజన విద్యార్థులు పెద్దఎత్తున హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ఆర్.అంజి, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలి'



సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర కో ఆర్డినేటర్ దుర్గాప్రసాద్

కల్లూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోవాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శనివారం చేనేత భవన్ సమావేశ భవనంలో జిల్లా అధ్యక్షులు వేల్పుల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమానలు అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వం చేపడుతున్న బీమా ద్వారా లబ్ధిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో దార్లకోటేశ్వరరావు, నాయకులు రంగన్న, అరుణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జిహ్వేశ్వర స్వామి జయంతి పూజలు



పూజల్లో భక్తులు

కర్నూలు (కల్చరల్): కర్నూలు స్వకుళ సాళి సమాజం ఆధ్వర్యంలో శనివారం భగవాన్ జిహ్వేశ్వర స్వామి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక బళ్లారి రోడ్డులోని స్పార్టాన్ స్కూల్ సమీపంలో స్వకుళసాళి సమాజ మూల పురుషుడైన జిహ్వేశ్వర స్వామికి పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 10.30 గంటలకు పూజలు ఆరంభించి, మధ్యాహ్నం 12 గంటలకు మంగళహారతి, ఒంటి గంటకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్వకుళ సాళి సమాజ్ సంస్థ అధ్యక్షుడు సోమసాళ్ కృష్ణ, ఉపాధ్యక్షుడు కిల్‌కిలే వెంకోబరావు, కార్యదర్శి జుజారే ఆనందరావు, ఉప కార్యదర్శి కమళ్ ఈరన్న, పాండే ఈరన్న, అంబిల్‌డాగే ఈరన్న, సభ్యులు వెంకటేశ్, రాము, రమేశ్, రాజేశ్, ఉరుకుందు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శనివారం పశుసంవర్ధక దినోత్సవం: జేడీ

కర్నూలు(అగ్రికల్చర్): పశుసవర్ధకశాఖలో రెండంకెల అభివృద్ధి సాధించందుకు ప్రతినెల మొదటి శనివారాన్ని పశుసంవర్ధక దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు జేడీ సుదర్శన్‌కుమార్ తెలిపారు. వెటర్నరీ డాక్టర్లు, వారి సిబ్బంది దత్తత గ్రామానికి వెళ్లి పశుగణ రంగంలో ఉన్న అత్యుత్తమ పద్ధతులను దత్తత గ్రామాల్లో అమలు చేసి పశువుల పెంపకం లాభసాటిగా ఉండేరీతిలో రైతులను చైతన్యవంతం చేస్తారని జేడీ తెలిపారు.

పశుసంవర్థక దినోత్సవంలో అమలు చేసే కార్యక్రమాలు

- పశువ్యాధి రహిత గ్రామంగా తీర్చిదిద్దడం.
- గొర్రెల్లో వ్యాధి నిర్మూలన ఏడాదికో దూడ.
- పాతరగడ్డి తయారీ ప్రోత్సాహం.
- ఉరూరా పశుగ్రాస క్షేత్రాల పెంపకం, నాణ్యమైన పాలుత్పత్తి.
- రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రోత్సాహం.
- గొర్రెల మందెలన్నింటికీ బీమా వర్తింపు.
- దూడల మరణాల రహిత గ్రామంగా తీర్చిదిద్దడం.
- విత్తనపు పొటేళ్లు అభివృద్ధి.
- ఉపాధి హామీపథకంలో పశుగ్రాస పెంపకం వంటిఇ కార్యక్రమాలను నిర్వహించి లక్ష్యాలను సాధిస్తామని జేడీ తెలిపారు.

మహిళల చట్టాలపై నేడు అవగాహన సదస్సు

కర్నూలు(హాస్పిటల్): మహిళల చట్టాలపై కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదిఆవరం సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ కార్యదర్శి పి.చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎ.క్యాంప్‌లోని హెల్త్‌క్లబ్‌లో జరిగే సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ డిస్టిక్, మరియు స్పెషల్ జడ్జి జి.అనుపమా చక్రవర్తి హాజరై చట్టాలపై మాట్లాడుతారని తెలిపారు.

'జాతీయ చేనేత దినోత్సవానికి హాజరుకండి'

కర్నూలు(సి.క్యాంప్): సోమవారం జరిగే జాతీయ చేనేత దినోత్సవానికి చేనేత కుల నాయకులందరూ హాజరు కావాలని జిల్లా చేనేతే కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు శింగం సంజీవ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. నగరంలోని వెంకటరమణ కాలనీలో ఆయూష్మాన్ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న చేనేత దినోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా కర్నూలు పార్లమెంట్ సభ్యురాలు బుట్టారేణుక హాజరవుతున్నట్లు తెలిపారు.

ఎన్నికల బరిలో నిలుస్తా: టీజీ భరత్



కేక్ కట్ చేస్తున్న టీజీ భరత్ చిత్రం ఆర్యవైశ్య సంఘం నాయకులు

కర్నూలు(కార్పొరేషన్): వచ్చే ఎన్నికల బరిలో పోటీ చేస్తానని టీజీ. భరత్ తెలిపారు. స్థానిక పాతబస్తీ గడియారం ఆసుపత్రి సమీపంలోని చౌక్‌బజార్‌లో శనివారం టీజీబీ యూత్ అండ్ టీజీవీ ట్రేడ్ యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించా రు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ నగరంలో 70 శాతం జనాభా పాతబస్తీలో ఉందని, అందుకే ఈ ప్రాంతంలో టీజీబీ యూత్ టీజీవీ ట్రేడ్ యూనియన్లు ప్రారంభించామన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే కర్నూలు నగరాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని ప్రకటించారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధిస్తాం

ఆర్యవైశ్యుల అభ్యు న్నతికి కార్పొరేషన్ సాధిస్తామని ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టీజీ భరత్ అన్నారు. శనివారం సమితి రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం చేయండి

పేదలకు అన్నదానం చేయాలని టీజీ భరత్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా వడ్డెగేరి రామాలయం సమీపంలోని టీజీ వెంకటేశ్ కల్యాణ మండపంలో శనివారం అన్నదాన చేశారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త సిద్దేశ్వర పీఠాధిపతి విశ్వనందస్వామి, సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇల్లూరి లక్ష్మయ్య, రాష్ట్ర కోశాధికారి తిరుపాలు బాబు, ఇల్లూరు సుధాకర్ పాల్గొన్నారు.

గాయత్రి గోశాల అభివృద్ధికి కృషిచేస్తా

కర్నూలు (కల్చరల్): నగర శివారులోని గాయత్రి గోశాల అభివృద్ధికి కృషి చేస్తానని టీజీ భరత్ తెలిపారు. కుటుంబ సమేతంగా శనివారం గోమాతకు పూజ చేశారు. అలాగే టీజీ వెంకటేశ్ సతీమణి రాజ్యలక్ష్మి గోమాతకు పూజ చేశారు.

గోశాలకు రూ.10లక్షల విరాళం

గాయత్రి గోశాల అభివృద్ధికి తన వంతుగా రూ.10 లక్షలు విరాళాన్ని టీజీ భరత్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గోశాల అభివృద్ధి కమిటీ సభ్యులు టీజీ భరత్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోశాల కమిటీ అధ్యక్షుడు జగదీశ్, కోశాధికారి హరిప్రసాద్, మీడియా కార్యదర్శి గూడూరు గోపాల్, సభ్యులు ఇల్లూరు రాజ్యలక్ష్మి, నాగరాజు, డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు ఆధార్, బ్యాంకు ఖాతా అందజేయాలి: ఏపీవో

సి.బెళగల్: ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు తమ ఆధార్ నెంబరు, బ్యాంకు ఖాతా వివరాలను అందజేయాలని ఏపీవో కేజేనాయక్ సూచించారు. మండల పరిధిలోని 12 గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేస్తున్న కూలీలు తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో ఆధార్ నెంబర్‌ను లింక్ చేసుకోవాలని తెలిపారు. బ్యాంకులో ఆధార్ లింక్ కాకపోవడంతో కూలి డబ్బులు జమ చేయడంలో జాప్యం జరుగుతోందన్నారు. ప్రతి ఉపాధి కూలీ టెక్నికల్ అసిస్టెంట్లకు ఈ వివరాలు అందజేయాలని కోరారు.

పైరవీకారులకే పంట రుణాలు

బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న రైతులు ● అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యక్తుల దగ్గర తప్పని అప్పులు

ఓర్వకల్లు: రైతు సంక్షేమానికే కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చెప్పుకునే మాటలు నీటిపై రాతలుగా మారాయి. ప్రకృతి విపత్తుల మధ్యనే రైతులు వ్యవసాయం చేస్తున్నారు.


ఖరీఫ్‌లో సాగు చేసేందుకు రైతుల వద్ద డబ్బులు లేక రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగినా ఫలితం లేక పోవడంతో అధిక వడ్డీకి వ్యాపారుల వద్ద అప్పులు చేయాల్సి వస్తోంది. ఓర్వకల్లు సిండికేట్ బ్యాంకు, హుసేనాపురం, నన్నూరు గ్రామాల్లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుల్లో భూస్వాములు, వ్యాపారులు, ఉద్యోగులు, రాజకీయ పైరవీలు సాగించే వ్యక్తులకు మాత్రమే లబ్ధి చేకూరుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులకు స్వల్ప వడ్డీరేట్లపై అందించే పంట రుణాలు సైతం ఈ మండలంలో పేదలకు అందడం లేదనే ఆరోపణలు న్నాయి. కలిగిన వారికే పంట రుణాలు లేని వారివైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదు. ఇదేమిటని ప్రశ్నిస్తే కొత్తవారికి క్రాప్ లోన్లు ఇచ్చే పరిస్థితులు లేవని తేల్చి బ్యాంకుల్లో చెబుతున్నారు. రుణాలు మంజూరు చేయాలంటే పాత బాకీలు వసూలు కావాలని నిబంధనల పేరిట కొత్త వారికి రుణాలు ఇవ్వడం లేదని సన్న, చిన్న కారు రైతులు ఆరోపిస్తున్నారు. పేద రైతుల పాలిట శాపమైంది. మండలంలోని వివిధ బ్యాంకుల్లో రైతులకు పాసుపుస్తకాలు ఉన్న ప్పటికీ రుణాలు ఇవ్వడం లేదు. బ్యాంకర్ల పెత్తనం వల్ల నిర్లక్ష్యరాస్య రైతులను ఆసరా చేసుకొని బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారు. బ్యాంకుల్లో పలుకుబడి ఉన్న రైతులకు ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురికి క్రాప్‌లోన్లు మంజూరు చేస్తున్నారు. ఒక వేళ పేద రైతులకు క్రాప్ లోన్లు మంజూరైనా ష్యూరిటీ లేనికారణంగా రుణాలు అందడం కష్టంగా మారిపోయింది. దీంతో అధిక వడ్డీకైనా సరే ప్రైవేటు వ్యాపారుల వద్దకు పోక తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు క్రాప్‌లోన్లు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

ప్రతి రైతుకు పంట రుణాలు ఇవ్వాలి: రామకృష్ణ, సీపీఎం పాణ్యం డివిజన్ కార్యదర్శి



భూస్వాములకు, పెట్టుబడిదారులకే కాకుండా సన్న, చిన్నకారు రైతులకు కూడా పంట రుణాలు ఇవ్వాలి. బ్యాంకులు సహకరించకపోవడంతో పేద రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నాం: మల్లిరెడ్డి, రైతు



బ్యాంకులు సకాలంలో పంట రుణాలు ఇవ్వక పోవడంతో పంటపై పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నాం. బ్యాంకు అధికారులు స్పందించి రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలి.

వికలాంగులకు పింఛన్ పంపిణీ

కల్లూరు: కల్లూరు ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ శ్రీచక్రమిషన్ సహకారంతో వికలాంగులకు పింఛన్ పంపిణీ చేశారు. శనివారం ఎస్‌కే బాషా అధ్యక్షతన నిర్వహించిన పింఛన్ కార్యక్రమానికి బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు ఉంటే సరికాదని, ఆ డబ్బును అవసరార్థులకు చేరినప్పుడే విలువ చేకూరుతుందని అన్నారు. సమయంతో పోటీపడుతూ తీరికలేని వారికి ఎస్‌కే బాషా వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. దాతలు ప్రేమ్‌కుమార్, పిరోజ్, క్యాతూర్‌మధు, చంద్రశేఖరప్ప, వెంకటేశ్‌బాబు, రంగ, శ్రీనివాసులు, తేజ, మధు, జయన్న, రాము తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

కోడుమూరు(రూరల్): మండలంలోని కొండాపురం ప్రాథమిక పాఠశాలను ఎంఈవో అనంతయ్యయాదవ్ శనివారం తనిఖీ చేశారు. ప్రార్థన సమయంలో హాజరైన ఎంఈవో అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పాఠశాలకు కాంపౌండ్‌వాల్ లేదని ఎంఈవో దృష్టికి తీసుకొచ్చారు. ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఎంఈవో సమాధానమిచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈవో సంతృప్తి వ్యక్తం చేశారు. పచ్చదనం బాగుందని కితాబునిచ్చారు.



ప్రార్థన కార్యక్రమంలో ఎంఈవో

వికలాంగులకు చట్టాలపై అవగాహన సదస్సు

కల్లూరు: వికలాంగులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ పీఎల్‌వీ సభ్యులు పేలాల ప్రేమ్‌కుమార్ తెలిపారు. శనివారం కల్లూరులోని ఆదిత్యా స్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వికలాంగులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మానసిక వికలాంగులకు ఈ చట్టాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రజలు, వికలాంగ విద్యార్థులు తప్పకుండా చట్టాలు తెలుసుకొని లబ్ధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో బాల్చన్‌బాబు, ఎస్‌కే బాషా, సూర్యనారాయణ, కరస్పాండెంట్ వాసుదేవయ్య, గురుస్వామి, వెంకటేశ్వర్లు, కేతూరు మధు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానా: ఎస్ఐ

కోడుమూరు(రూరల్): ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేశ్‌కుమార్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం పట్టణంలో వాహనదారుల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్, పరిమితికి మించిన వేగం, ఓవర్‌లోడ్, సీటుబెల్టు లేని కారణంగా పలువురికి జరిమానా విధించారు.



చలానా రాస్తున్న ఎస్ఐ మహేశ్‌కుమార్

'పాడిపశువుల్లో వ్యాధులను నివారించాలి'

సి.బెళగల్: పాడిపశువులకు అధికశాతం వర్షాకాలంలో కాలుచీలిక, జబ్బవాపు, మెడవాపు వ్యాధులు వస్తాయని, అందుకు ముందు జాగ్రత్తగా రైతులు టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి రవిప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మారందొడ్డి, గొల్లదొడ్డి, కంబదహాల్ గ్రామాల్లో ఉచితంగా టీకాలు వేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

'మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలి'

సి.బెళగల్: మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారంగా వడ్డించాలని మండల విద్యాధికారి జ్యోతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆయా పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలల్లో భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంట ఏజెన్సీలు విద్యార్థులకు అందజేయాల్సిన పండ్లు, గుడ్లు తప్పనిసరిగా అందజేయాలన్నారు. అలా లేని పక్షంలో బిల్లులు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు.

ఎన్టీఆర్ గృహనిర్మాణాలు పరిశీలించిన హౌసింగ్ డీఈ

సి.బెళగల్: ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ డీఈ బాల వెంకటరెడ్డి అన్నారు. శనివారం గూడూరు మండల పరిధిలోని జులకల్, నాగలాపురం, పెంచికలపాడు, గూడూరు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం గూడూరు నగర కమిషనర్ నయామ్ అహమ్మద్ మాట్లాడుతూ గూడూరు నగరంలో మంజూరయిన 1142 గృహాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గృహాలను ఇంటింటి సర్వే నిర్వహించాలని కమిషనర్‌కు తెలిపారు. డీఈ వెంట హౌసింగ్ ఏఈ ప్రకాశ్‌రావు, కరుణాకర్ రాజు, కౌన్సిలర్లు ఉన్నారు.

మీ ఇంటికి మీ భూమి అర్జీలపై దృష్టి సారించండి

తహసీల్దార్ వై. నరేంద్రనాథ్‌రెడ్డి



కల్లూరు: మండలంలోని వచ్చిన మీ ఇంటికి మీ భూమి అర్జీలపై రెవెన్యూ సిబ్బంది దృష్టి సారించాలని తహసీల్దార్ వై. నరేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిగ్రామంలో వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామన్నారు. మండలంలో మొత్తం 994 దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిలో సర్వే కోసం 214, అడంగల్ కరెక్షన్ కోసం 566 వచ్చాయని తెలిపారు. బొల్లవరం, పెద్దపాడు గ్రామాల్లో వచ్చిన దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలన్నారు. అన్ని గ్రామా ల్లో వచ్చిన అర్జీలకు పరిష్కారం ఇవ్వాలని ఆయన సర్వేయర్లు, వీఆర్‌వోలు, సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటి వరకు 143 అర్జీలను పరిష్కరించామని తహసీల్దార్ తెలిపారు.

ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు: వైద్యాధికారి

సి.బెళగల్: ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శివకుమార్‌గౌడ్ అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశావర్కర్లు, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నాగలాపురం, గుడిపాడు, జులకల్, మునుగాల, కొత్తకోట సెక్టార్ పరిధిలోని ఆయా సబ్‌సెంటర్లలో ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు. గర్భవతులు, బాలింతలు ప్రతి నెలా తప్పనిసరి వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, రాజశేఖర్, విజయలక్ష్మి, ఏఎన్ఎంలు ఉన్నారు.



ఆశావర్కర్లతో మాట్లాడుతున్న వైద్యాధికారులు

విద్యుత్ అధికారుల మెరుపుదాడులు

కోడుమూరు(రూరల్): మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం విద్యుత్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. డీఈ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆరుగురు ఏడీలు, 17 మంది ఏఈలు, 23 బృందాలుగా ఏర్పడి గోరంట్ల, లద్దగిరి, పులకుర్తి, ప్యాలకుర్తి, వర్కూరు గ్రామాల్లో విద్యుత్ చౌర్యం చేపట్టిన 43 మందిపై కేసు నమోదు చేసి రూ. 43,750 జరిమానా విధించినట్లు ఏఈ ప్రియాంక చెప్పారు. ఏడీలు విజయపార్థసారధి, రంగస్వామి, శేషాద్రి, ప్రసాద్, గురు దివాకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల పంపిణీ

సి.బెళగల్: గూడూరు నగర పంచాయతీ కార్యాలయంలో కొత్తగా మంజూరయిన 20 పింఛన్లను నగర కమిషనర్ నయామ్ అహమ్మద్, వైస్‌ఛైర్మన్ రామాంజనేయులు, కరుణాకర్ రాజు, కౌన్సిలర్ నరసింహులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నయామ్ అహమ్మద్ మాట్లాడుతూ నగర పంచాయతీలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు అందజేశామని తెలిపారు. ఆయా పింఛన్దారులు ఆధార్ నెంబరు, బ్యాంకు ఖాతాలు తప్పనిసరిగా అందజేయాలన్నారు. అలాగే నగర పంచాయతీలో పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న కమిషనర్

ఆలయ అభివృద్ధికి రూ. లక్ష విరాళం

కౌతాళం: ఉరుకుంద ఈరన్న ఆలయ అభివృద్ధికి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు చైర్మన్ రూ.లక్ష విరాళం అందించారు. శనివారం చెక్కును ఆ బ్యాంకు చైర్మన్ వెంకటరెడ్డి, ఆలయ పర్యవేక్షకుడు మల్లికార్జున, వెంకటేశ్వరరావులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి బ్యాంకు తరుపున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రీజనల్ మేనేజరు రామసుబ్బారావు, పాలక మండలి సభ్యులు కోట్రేష్‌గౌడ, మల్లికార్జున, స్థానిక బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఎండిపోతున్న పంటలు

- పెట్టుబడికూడా కష్టమే..?
- దిగాలు చెందుతుతున్న రైతు
- ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్


వాడిపోయిన పత్తి పంట

మంత్రాలయం రూరల్: ఈ ఖరీఫ్‌లో వర్షాలు లేక నియోజకవర్గంలోని పంటలు ఎండుముఖం పట్టాయి. జూన్ నెలలో కురిసిన వర్షం తిరిగి మొహం చాటేయటంతో ఇబ్బందులు రైతన్న నిరాశ చెందాడు. ఎన్నో ఆశలతో పత్తి, ఆముదం, వేరుశనగ లతో పాటు బోర్ల కింద ఉల్లి, మిరప వంటి పంటల ను సాగు చేశారు. అయితే దాదాపు మూడు నెలలు కావస్తున్నా వర్షాలు కురియకపోవడంతో రైతుకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. పత్తి, ఆముదం, వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకునేందుకు ఎకరాకు దాదాపు రూ. 20వేల వరకు రైతులు ఖర్చు చేశారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను చూస్తుంటే కనీసం పెట్టుబడికూడా వస్తాయో రాయోనని రైతులు దిగాలు చెందుతున్నారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో దాదాపు 25, 470హెక్టార్లలో పత్తి, 4,391 హెక్టార్లలో వేరుశనగ, 878 హెక్టార్లలో ఆముదం పంటలను సాగు చేశారు. ఇందులో సగానికి పైగానే పంటలు వాడుముఖం పట్టాయి. రెండు మూడు రోజుల్లో వర్షాలు కురియ కపోతే వేసిన పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

సాగు చేసిన పంటలు (హెక్టార్లలో)

మండలం	పత్తి	వేరుశనగ	ఆముదం
మంత్రాలయం	1057	125	28
కోసిగి	7600	2170	380
పెద్దకడుబూరు	6076	1288	190
కౌతాళం	10,737	808	280

15 ఎకరాల్లో పత్తి సాగుచేశాను



నేను కౌలుకు 15 ఎకరాల్లో పత్తి పంటను సాగుచేశాను. ఎకరాకు రూ.25వేల వరకు పెట్టుబడి పెట్టాను. వర్షాలు కురియక పంటలు వాడ ముఖం పట్టాయి. పెట్టుబడి వస్తుందో రాదో తెలియదు- **లక్ష్మి, మంత్రాలయం**

వేరుశనగను దున్నేయాలనుకుంటున్నా



రెండెకరాల్లో వేరుశనగ సాగు చేశాను. మొదట్లో వర్షాలు కురుస్తా యని ఆశించా. కాని జూలై వగడచినా అరకొ రగానే కురిశాయి. వేరుశనగ ఎండిపో యేలా ఉంది. రూ.25వేల వరకు ఖర్చు చేశాను. వేరుశనగను దున్నేయాలను కుంటున్నా- **వడ్ల తిమ్మప్ప, రైతు, చెట్నేపల్లి**

‘క్రమశిక్షణతో మెలిగితే భవిష్యత్’


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఐ రాము

మంత్రాలయం: యువత క్రమ శిక్షణతో మెలిగితే ఉజ్వల భవిష్యత్తును అందుకోవచ్చునని సీఐ రాము తెలిపారు. శనివారం భూ రమణ కల్యాణ మండపంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవహన సదస్సు నిర్వహిం చారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎదగాలంటే క్రమశిక్షణతో పాటు గురువులు, తల్లిదండ్రుల మాటలను గౌరవిం చాలన్నారు. ఎస్ఐ శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ విద్యార్థినుల పట్ల విద్యార్థులు సోదరి భావాన్ని కలిగి ఉండి చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు పేరు తీసుకోవాలన్నారు. ఏవో రాఘవా చారి, హెచ్ఎం రామన్న మాట్లాడినవారిలో ఉన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ఎన్ని అటుపోట్లు ఎదురైనా తమ లక్ష్యాలను సాధించే వరకు పోరాటమే తమ ధ్యేయమన్నారు. వీరేష్‌గౌడ్, భాస్కర్ యాదవ్, థామస్, రవీంద్ర, వెంకటేష్, రహీమాన్ బాష, వీరేష్, బాలు, రాఘవి, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

‘ఏపీజీబీ లావాదేవీలు రూ.22వేల కోట్లు’


మాట్లాడుతున్న ఏపీజీబీ బ్యాంకు చైర్మన్ వెంకటరెడ్డి

కౌతాళం: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.22వేల కోట్ల లావాదేవీలను జరిపిందని ఆ బ్యాంకు చైర్మన్ వెంకటరెడ్డి తెలిపారు. శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఉరుకుంద ఈరన్న స్వామిని ఆయన శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయన్ను శాలువా, పూలమాలలతో సత్కరించి ప్రసాదాన్ని అందించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 56గ్రామీణ బ్యాంకులు ఉండగా ఇందులో ఏపీజీబీ అగ్రస్థానంలో కొనసాగుతుందన్నారు. కర్నూలు రీజియన్ పరిధిలో 108బ్రాంచీలు పనిచేస్తున్నా య న్నారు. ఉరుకుందలో త్వరలో ఏటీఎం కేంద్రాన్ని ప్రారంభిస్తా మన్నారు. ఆర్ఎం రామసుబ్బారావు, స్థానిక బ్యాంకు మేనేజరు పాత్రో, పర్యవేక్షకుడు మల్లికార్జున, వెంకటేశ్వర్‌రావు, పాలక మండలి సభ్యులు కోట్రే ష్‌గౌడ, మల్లికార్జునలు పాల్గొన్నారు.

‘కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి’

కోసిగి: కార్మికులకు నెలకు కనీస వేతనం రూ. 20వేలు ఇవ్వాలని సీఐటీయు డివిజన్ నాయకుడు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కోసిగిలో జరుగుతున్న సీఐటీయు శిక్షణ తరగతులకు హాజరయ్యారు.

వైద్య శిబిరం ఏర్పాటు


మందులు అందజేస్తున్న దృశ్యం

మంత్రాలయం రూరల్: స్థానిక రాఘవేంద్రపురం కాలనీలో ఎంపీహెచ్ఈవో వెంకటేశ్వర్లు శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాలనీలో చెత్తా, చెదారం, ఇంటి ముందు అపరిశుభ్రంగా ఉంచుకోకూడదని కాలనీ వాసులకు సూచించారు. రాత్రి పూల దోమలు తెరవాడలని, కాచిన నీటిని తాగాలని వారు తెలిపారు. దాదాపు 50మంది కాలనీ వాసులకు రక్తపరీక్షలు నిర్వహించి ఇంజక్షన్లు వేశారు. ఎంపీహెచ్ఎస్ రాజశేఖర్, కోటేశ్వ రమ్మ, హెల్త్ అసిస్టెంట్ నాగలక్ష్మీ, ఆశావర్కర్ సుజాత, తదితరులు ఉన్నారు.

‘ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు’



బోరుకు మరమ్మతులు చేయిస్తున్న డీఎం ప్రసాద్

మంత్రాలయం: స్థానిక బస్టాండ్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మిగనూరు ఆర్టీసీ డీఎం ప్రసాద్ తెలిపారు. శనివారం ఆంధ్రజ్యోతిలో ‘మంత్రాలయంలో బస్టాండ్‌లో సమస్య తిష్ట’ కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎమ్మిగనూరు డీఎం ప్రసాద్ రూ. 40వేలతో బోరుకు మరమ్మతులు చేయించారు. మూతపడిన మరుగు దొడ్లను తెరిపించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకోచ్చారు. బస్టాండ్‌లో ప్రయాణీలు ఉన్న సమయంలో ఫ్యాన్లు తిరిగేలా చర్యలు తీసుకోవాలని కంట్రోలర్ వెంకటేశ్వర్లుకు ఆదేశాలకు జారీ చేశారు.

ప్రధానోపాధ్యాయుల సమావేశం

మంత్రాలయం రూరల్: ఆర్సీఎన్ ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎంల సమావేశం శనివారం ఎంఈవో ఈరన్న అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యాబోధన చేయాలని, సమయపాలన పాటించాలని, మధ్యాహ్న భోజనంలో నెలకు మూడు సార్లు కోడిగుడ్లను ఖచ్చితంగా ఇవ్వాలని సూచించారు.

విద్యుత్ దీపాలంకరణలో శ్రీమఠం



రాఘవేంద్రస్వామి మఠం విద్యుత్ దీపాలతో ముస్తాబైంది. రాఘవేంద్రస్వామి 346వ సప్త ఆరాధనోత్సవాల్లో భాగంగా ప్రాకారాలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. శంకు చక్ర దీపాలతో పాటు అత్యా ధునికంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు విశేషంగా అకట్టుకుంటున్నాయి. రాఘవేంద్ర సర్కిల్ నుంచి బస్టాండ్ వరకు విద్యుత్ దీపాలు వేశారు. ముఖద్వారం వద్ద రాఘవేంద్ర స్వామి ఊహ చిత్రాలను ఏర్పాటు చేశారు. **- మంత్రాలయం**

కన్నుల పండువగా ఖాదరలింగస్వామి ఉరుసు

- అశేషంగా తరలివచ్చిన భక్తులు
- ఆకట్టుకున్న పకీర్‌సాబ్ విన్యాసాలు


స్వామి సన్నిధానానికి పూజలు చేస్తున్న దృశ్యం

కౌతాళం: హిందూ ముస్లింల మత సామర స్యానికి ప్రతీకగా మండల కేంద్రమైన కౌతాళంలో వెలిసిన జగద్గురు ఖాదరలింగస్వామి 313వ ఉరుసు శనివారం భక్తుల సమక్షంలో కన్నుల పండువగా జరిగాయి. ధర్మకర్త సయ్యద్ సాహెబ్ పీర్ చిస్తీ ఆధ్వర్యంలో తెల్లవారుజా మున దర్గా వంశస్తులు గంధాన్ని ఇంటి నుంచి మేళతాళాలతో దర్గాకు తీసుకోని వచ్చి స్వామి సన్నిధానానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెండా ఆవిష్కరించి ఉరుసును ప్రారంభించారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రల్లోని వివిధ ప్రాంతాల నుంచి వందలాదిగా భక్తులు తరలిరావడంతో దర్గాలో భక్తజన సందోహం నెలకొంది. కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ఖాదరలింగ స్వామి పేరు గాంచడంతో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకోని మొక్కుబడులు తీర్చుకున్నారు. పకీర్‌సాబ్‌ల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. స్వామి సన్నిధానాన్ని పుష్పాలతో ప్రత్యేకంగా ఆలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కవాలీ పోటీలు పలువు రిని అకట్టుకున్నాయి. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సుబ్రమణ్యంరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తుల కోసం ఆదోని, కర్ణాటక ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు.

'గురుకులంలో ఇంటర్ ఖాళీల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ'

జూపాడుబంగ్లా: జూపాడుబంగ్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ హేమచంద్ర తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో ఎస్సీ-8, ఎస్టీ-1, ఓసీ-1, బైపీసీలో ఎస్సీ-1, ఎస్టీ-2 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పదో తరగతిలో 7.5 జీపీఏ మార్కులు వచ్చిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 7వ తేదీ దరఖాస్తులు తీసుకుని గురుకుల పాఠశాలలో సంప్రదించి సీట్లు పొందవచ్చని ఆయన తెలిపారు.

బిల్లుల కోసం ప్రదక్షిణలు


లక్ష్మాపురంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

నెలలు గడుస్తున్నా అందని వేతనాలు
ఇబ్బందులు పడుతున్న ఉపాధి కూలీలు

పగిడ్యాల: వలసలు వెళ్లకుండా కూలీలకు ఉన్నచోటే పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఉపాధి పథకం కింద పనులు చేసిన కూలీలకు నెలలు గడుస్తున్నా వేతనాలు చెల్లించకపోవడంతో కార్యాలయాల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని పగిడ్యాల, సంకిరేణిపల్లె, నెహ్రూనగర్, లక్ష్మాపురం, కొత్త, పాతముచ్చుమర్రి గ్రామాల్లో సుమారు 12,535మంది జాబ్‌కార్డు కలిగిన కుటుంబాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో ఈ ఏడాది 26,005మంది కూలీలు పనులకు హాజరైనట్లు సంబంధితాధికారులు తెలిపారు. వీరిలో సుమారు 4,454మందికి రూ.27.49లక్షల కూలి డబ్బులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. సుమారు 6వారాలకు పైగా పనులు చేసినప్పటికీ ఒక వారం బిల్లు కింద ఖాతాలో పడకపోవడంతో ఆందోళనకు గురి కావాల్సి వస్తోంది. వేతనాలు జమ కాని కూలీలు ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు ఖాతా నెంబర్లను అనుసంధానం చేయించుకోకపోవడం వల్లే బిల్లులు జమ కావడం లేదని అధికారులు తెలిపారు. దీంతో బిల్లులు రాని కూలీలు తమ వివరాలను తీసుకొని మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయించినప్పటికీ బిల్లులు రావడం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురవక, గ్రామాల్లో వ్యవసాయ పనులు లేకపోవడం, మరో పక్క చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని కూలీలు వాపోతున్నారు. బిల్లుల కోసం మూడు, నాలుగుసార్లు కార్యాలయాల్లో ఆధార్, రేషన్‌కార్డు ఖాతా వివరాలను అందజేసినప్పటికీ బ్యాంకు, ఉపాధి సిబ్బంది ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం తప్ప సమస్యను పరిష్కరించడం లేదని మండిపడుతున్నారు. ఈ విషయంపై ఏపీవో జయంతిని వివరణ కోరగా కూలీల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుకాకపోవడం వల్లే కూలి డబ్బు లు అందడం లేదన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలను ఏర్పాటు చేసి ఆధార్‌కార్డు అనుసంధానం చేస్తున్నామని, త్వరలోనే కూలీలకు బిల్లులు అందేలా చూస్తామన్నారు.

పనులు చేసినా బిల్లులు అందడం లేదు



ఉపాధి పథకం కింద నాలుగు నెలల క్రితం 5వారాలు పనులకు వెళ్లాం. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో మూడుసార్లు ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకుఖాతాలను తీసుకుని వెళ్లి ఆన్‌లైన్‌లో నమోదు చేయించాం. అయినప్పటికీ బిల్లులు రాకపోవడంతో బ్యాంకు, ఉపాధి అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అధికారులు చర్యలు తీసుకుని పెండింగ్‌లో ఉన్న బిల్లులు అందేలా చూడాలి.

- కాంతమ్మ, ఉపాధి కూలీ

జూడో పోటీలకు క్రీడాకారుల ఎంపిక


జూడో జట్టుకు పోటీ పడుతున్న క్రీడాకారులు

నందికొట్కూరు టౌన్: పట్టణంలోని నవనంది పాఠశాల క్రీడా మైదానంలో శనివారం జూడో పోటీలకు సబ్‌జూనియర్ బాలబాలికల క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ ఎంపికకు జిల్లాలోని 150మంది క్రీడాకారులు హాజరైనట్లు జూడో జిల్లా సెక్రటరీ శ్రీధర్ తెలిపారు. ఈ ఎంపిక పోటీలను ఆత్మకూరు తహసీల్దార్ రాజశేఖర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు 19నుంచి 21వ తేదీ వరకు విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు బ్యాంకు రవి, వీరన్న, పీతాంబరరెడ్డి తెలిపారు.

ఘనంగా రక్షాబంధన్


రాఖీలు కట్టుకున్న విద్యార్థులు

నందికొట్కూరు టౌన్: పట్టణంలోని స్కాలర్ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాఖీలు కట్టుకుని సంబరాల ను చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి మాట్లాడుతూ రక్షాబంధన్ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అన్నారు. భారత సైన్యానికి రాఖీలను పంపిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ శివప్రసాద్, ఏఈ ఈశ్వర్, ఉపాధ్యాయులు కృష్ణ, మధుబాబు పాల్గొన్నారు.

'పుట్టిన బిడ్డకు ముర్రుపాలే శ్రేయస్కరం'


అల్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నందికొట్కూరు రూరల్: పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడం ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంత తెలిపారు. మండల పరిధిలోని అల్లూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తాయన్నారు. డబ్బా పాల కన్న తల్లిపాలు ఎంతో మిన్న అని పేర్కొన్నారు. పిల్లలకు తల్లి పాలు తాపించడం వల్ల జీర్ణశక్తి బాగా అవుతుందని, తెలివితేటలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాధాదేవి, గ్రామకార్యదర్శి రవీంద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు మహేశ్వరమ్మ, పార్వతమ్మ, సరస్వతమ్మ పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు


ఎద్దుల బండ్లతో పూజలు చేసేందుకు వెళ్లుతున్న రైతులు

జూపాడుబంగ్లా: మండలంలోని మండ్లెం గ్రామంలో శనివారం రైతులు వర్షం కోసం ఆలయ ధర్మకర్త కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎద్దుల బండ్లపై ఊరేగింపుగా బంగారమ్మ బావి వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు. పొలాల్లో ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి వర్షం కురిసి పంటలు పండాలని, చెరువులు నిండాలని పూజలు చేశారు. గ్రామస్థులంతా అక్కడే సహపంక్తి భోజనాలు చేశారు. అంజనేయ స్వామి చిత్రపటాన్ని ఎద్దుల బండ్లపై ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకుని వచ్చారు. గ్రామసమీపంలోని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం ఛైర్మన్ మోహన్‌రెడ్డి, బ్రాహ్మానందరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, భరత్‌రెడ్డి, జయరామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

'స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలి'

నందికొట్కూరు రూరల్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిపులు, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆనంద్ డిమాండ్ చేశారు. సీఐటీయూ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, విద్యార్థుల ఫీజులను రద్దు చేయాలని, స్కాలర్‌షిపులు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక వసతులు మెరుగు పరచాలని కోరారు. సమావేశంలో నాయకులు మర్రిస్వామి, రంగస్వామి, విజయ్, నాగరాజు పాల్గొన్నారు.

'విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి'

విద్యారంగ సమస్యలపై విద్యార్థిసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల్లో కనీస సదుపాయాలు మెరుగు పరచాలని, హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో ఫీజులను నియంత్రించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పవన్‌కుమార్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహనిర్మాణాల పరిశీలన

పగిడ్యాల: మండల పరిధిలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, పగిడ్యాల గ్రామాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణాలను హౌసింగ్ డీఈ ప్రభాకర్ శనివారం పరిశీలించారు. లబ్ధిదారులు పనులు చేసినప్పటికీ బిల్లులు మంజూరు కావడం లేదని ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. నిర్మాణాలు చేపట్టినప్పటికీ బిల్లుల మంజూరులో ఎందుకు జాప్యం చోటు చేసుకుంటుందని ఏఈ పురుషోత్తంను అడిగి తెలుసుకున్నారు. పనులు చేపట్టిన లబ్ధిదారుల ఆధార్, రేషన్‌కార్డుల వివరాలు సక్రమంగా లేకపోవడం వల్లే బ్యాంకుల్లో బిల్లులు అందడం లేదని ఆయన తెలిపారు. దీంతో డీఈ ప్రభాకర్ ఆయా బ్యాంకుల అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించి లబ్ధిదారులకు బిల్లులు అందేలా చూడాలని కోరారు. అధికారులు నిర్ణయించిన కొలతల మేరకు నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా బిల్లులు అందజేస్తామన్నారు.

'మురుగు సమస్యలు రాకుండా చర్యలు'


కేజీరోడ్డులో ఎక్స్‌కవేటర్‌తో పనులు చేయిస్తున్న దృశ్యం

నందికొట్కూరు టౌన్: వర్షాలు కురిసినప్పుడు కేజీ రోడ్డులోని ప్రధాన డ్రైనేజీలో మురుగు సమస్య రాకుండా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి తెలిపారు. శనివారం కేజీ రోడ్డులోని ప్రధాన డ్రైనేజీలో మురుగును ఎక్స్‌కవేటర్‌తో తొలగించారు. అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ నిర్మాణంలో వర్షపునీరు వచ్చి చేరడంతో దుకాణాలయజమానులు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు అందడంతో పనులు చేయిస్తున్నామన్నారు. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వర్షపు నీరు డ్రైనేజీలో నిల్వ ఉండకుండా ప్రధాన డ్రైనేజీలో పూడిక తీయించామన్నారు.

'అధికార పక్షానికి మాదిగల దెబ్బ చూపిస్తాం'

నంద్యాల (ఎడ్యుకేషన్): ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాదిగలను నమ్మించి మోసం చేసిన అధికార పక్షానికి నంద్యాల ఉప ఎన్నికల్లో మాదిగల దెబ్బ చూపిస్తామని ఎమ్మార్పీఎస్ అభ్యర్థి బి.నరసింహులు మాదిగ అన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ అభ్యర్థి నరసింహులు నామినేషన్ ర్యాలీ అట్టహాసంగా జరిగింది. స్థానిక దళితపేట నుంచి గాంధీచౌక్, కల్పనా సెంటర్, శ్రీనివాససెంటర్, సాయిబాబానగర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మాదిగలను వంచించిన చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకే పోటీలో నిలబడినట్లు అభ్యర్థి నరసింహులు చెప్పారు. ఈ నామినేషన్ ర్యాలీలో నాయకులు బ్రహ్మయ్యమాదిగ, గుండాల ఈశ్వరయ్య, ఈశ్వనాధమ్, సొట్ట నరేంద్ర, తాటికొండ రమణ, కళ్యాణ్, బెనర్జీ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

నిరక్షరాస్యత రూపుమాపేందుకు కృషి

పి.నడిపెన్న, మండల కో-ఆర్డినేటర్, సాక్షర భారత్, బండిఆత్మకూరు



బండిఆత్మకూరు: మండలంలోని 19 గ్రామాల్లో నిరక్షరాస్యతను రూపు మాపేందుకు కృషి చేస్తామని సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ పి.నడిపెన్న తెలిపారు. నిరక్షరాస్యులు స్వచ్ఛందంగా గ్రామాల్లోని విద్యాభ్యాస కేంద్రాలకు రావాలని ఆయన కోరారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని అక్షర కేంద్రాలు పని చేస్తున్నాయి.

జవాబు: 19 గ్రామాల్లో 38 కేంద్రాలు ఉన్నాయి. 37 మంది విలేజ్ కో-ఆర్డినేటర్లు పని చేస్తున్నారు.

ప్ర: ఎంత మందికి అక్షరాభ్యాసం చేస్తున్నారు.

జ: మండలంలో 1300 మందికిపైగా కేంద్రాలకు నిరక్షరాస్యులు వస్తున్నారు.

ప్ర: ఏ సమయంలో విద్యనందిస్తారు.

జ: నిరక్షరాస్యులు ఎప్పుడు కేంద్రానికి వస్తే అప్పుడే విద్యను బోధిస్తున్నాం.

ప్ర: నిరక్షరాస్యులకు ఏయే సామగ్రి ఇస్తున్నారు.

జ: పుస్తకాలు ఇచ్చి, వాటిల్లో ఉన్న అక్షరాలను చూసి అక్షరాలు రాయిస్తాం. ఇందుకు కావాల్సిన పెన్ను, పెన్సిల్, రబ్బర్, నోట్ పుస్తకాలన్నీ ఉచితంగా అందించి, అక్షరాభ్యాసం చేయిస్తున్నాం.

రేపు ఆశ్రమంలో పౌర్ణమి వేడుకలు

నంద్యాల (కల్చరల్): నంద్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల అచల పరిపూర్ణానంద యోగాశ్రమంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా విశ్వశాంతి హోమాలు నిర్వహిస్తున్నట్లు యోగాచార్యులు పాములేటి స్వామి తెలిపారు. ఈ పౌర్ణమిని జింద్యాల పౌర్ణమి అని, రాఖీ పౌర్ణమి అని కూడా పిలుస్తారని, ఈ పౌర్ణమి ఎంతో విశిష్టమైనదని అన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

సమాచారం

బండిఆత్మకూరు మండల అధికారుల ఫోన్ నంబర్లు

గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్	7093931284
పంచాయతీ రాజ్ ఇంజనీర్	8886111487
ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్	9642641846
మండల వ్యవసాయాధికారి	8886613103
ఎస్ఐ	9440795532 , 08514- 232433
వెలుగు ఏపీఎం	9177101437
బీసీ వసతి గృహ అధికారి	9908747425
తహసీల్దార్	8333988977
ఏఈ ట్రాన్స్‌కో	9440813402
పశువైద్యాధికారి	8790997527
ఈవోపీఆర్డీ	9866288704
ఏపీవో	7702074787
అటవీ రేంజ్ ఆఫీసర్	7093008664
కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్	9493548637
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9966467780
మండల అభివృద్ధి అధికారి	9704234590
ఓంకారం క్షేత్ర ఈవో	9440323285
వైద్యాధికారి (నారాయణపురం)	9493353539
వైద్యాధికారి (బండిఆత్మకూరు)	7702299949
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం	08514- 252840

అభివృద్ధికి పట్టం కట్టండి

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. ఎన్నికల్లో టీడీపీ చేస్తున్న అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని ఓటు వేసి అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, బోడే ప్రసాద్, కొత్తపల్లి సుబ్బరాయుడు, ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమాన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న రాజ్యం జగన్‌తోనే సాధ్యం: శిల్పా

గోస్పాడు: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగి, పాడిపంటలతో సమృద్ధిగా ఉన్న రాజన్న పాలన రావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలని నంద్యాల వైసీపీ ఉప ఎన్నిక అభ్యర్థి, మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మార్క్‌ఫెడ్ ఉపాధ్యక్షుడు పీపీ నాగిరెడ్డితో కలిసి పసురపాడు, ఒంటివెలగల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల డ్రామా మొదలు పెట్టిందని, నంద్యాలను అభివృద్ధి చేస్తున్నామని అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తోందన్నారు. 3 సంవత్సరాలుగా ఒకపైసా నిధులు మంజూరు చేయకపోగా నిధులు అడిగితే రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉంది అని చెప్పిన సీఎం చంద్రబాబునాయుడు ఇప్పుడు దొంగ జీవోలతో వందల కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రజలకు భ్రమ కల్పిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలను గాలికి వదిలి రాజధాని పేరుతో రైతుల భూములు ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ లక్షల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జూపల్లె రాకేష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వైసీపీ నాయకులు ప్రహ్లాదరెడ్డి, భక్తవత్సలరెడ్డి, ప్రసాద్, మహేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ యాసం రామసుబ్బారెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

పాణ్యంలో భారీ వర్షం

నీట మునిగిన వేలాది ఎకరాల పంటలు

పాణ్యం: పాణ్యం మండలంలో శనివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి వేలాది ఎకరాల పంటలు నీటమునిగాయి. మండలంలో 32.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఎంఏవో ఉషారాణి తెలిపారు. పత్తి, వరి, జొన్న పంటలు వర్షానికి నీట మునిగాయి. కౌలూరు, పాణ్యం, కొనిదేడు, ఆలమూరు, కొండజూటూరు, బలపనూరు గ్రామాల పరిధిలోని పంటలు నీట మునిగాయి. విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురు చూస్తున్న సమయంలో కురిసిన ఈ వర్షం రైతుల్లో సంతోషాన్నిచ్చినట్లు రైతులు పేర్కొంటున్నారు. కందికాయపల్లె, పిన్నాపురం, తమ్మరాజుపల్లె గ్రామాల పంట పొలాలకు ఈ వర్షం ఎంతో ఊరట నిచ్చినట్లు రైతులు పేర్కొంటున్నారు.



పంట పొలంలో నిలిచిన వర్షపు నీరు

'85 మందిపై బైండోవర్ కేసులు'

నంద్యాల (నూనెపల్లె): నంద్యాల నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 85 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు శనివారం తెలిపారు. తాలూకా స్టేషన్ పరిధిలోని పాండురంగాపురం, పోలూరు, గుంతనాల, పొన్నాపురం కాలనీ, భీమవరం, కానాల గ్రామాలకు చెందిన నేరచరిత ఉన్న 85 మందిని బైండోవర్ చేసి పూచీకత్తుపై రిలీజ్ చేశామన్నారు. ఎన్నికల నేపథ్యంలో అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తాలూకా సీఐ రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. త్రీటౌన్ పరిధిలో 9 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ మల్లిఖార్జున తెలిపారు.

ఎస్‌బీఐ రుణమేళాకు భారీ స్పందన



రుణమేళా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏజీఎం

నంద్యాల (కల్చరల్): నంద్యాల స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచి ఆవరణలో భారీ రుణమేళా కార్యక్రమాన్ని స్టేట్ బ్యాంక్ ఏజీఎం బాబు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గృహ, వాహన, వ్యక్తిగత, వ్యాపార, వ్యవసాయ తదితర విభాగాలకు సంబంధించి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురురాఘవేంద్ర కోచింగ్ సెంటర్ చైర్మన్ దస్తగిరిరెడ్డి, నంది ఆటోమోటివ్స్ షోరూమ్ అధినేత నాగేశ్వరరెడ్డి, కాటన్ మర్చెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాఘం రవి, డాక్టర్ రవికృష్ణ, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొని రుణ విభాగాల కౌంటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రీజియన్ పరిధిలోని స్టేట్ బ్యాంక్ అధికారులు, చీఫ్ మేనేజర్ సురేష్‌బాబు, లోన్స్ మేనేజర్ శ్యామ్‌సుందర్, సిబ్బంది, యూనియన్ నాయకులు పూర్ణ చంద్రరావు, కిరణ్‌కుమార్, మద్దిలేటి పాల్గొన్నారు. ఈ రుణమేళా కార్యక్రమం ఆదివారం కూడా కొనసాగుతుందని చీఫ్ మేనేజర్ తెలిపారు.

రేపు మహానంది దేవాలయం మూసివేత

నంద్యాల టౌన్: సోమవారం కేతుగ్రస్త చంద్ర గ్రహణం సందర్భంగా మహానంది దేవాలయం తలుపులు మూసి వేస్తున్నట్లు ఏవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు మూసివేస్తామని, తిరిగి మంగళవారం ఉదయం 6.30 గంటలకు దర్శనాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. వేదపండితుడు రవిశంకరశర్మ మాట్లాడుతూ గ్రహణం శ్రావణ నక్షత్రంలో జరుగుతుందని మకరరాశి వారంతా విధిగా శాంతి చేసుకోవాలని సూచించారు. గ్రహణ శాంతి కోసం బింబదానం, మంత్రస్నానం, ఓషదీస్నానాల్లో ఏదో ఒకటి చేయించుకోవాలన్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు గ్రహణం ప్రారంభం అవుతుందన్నారు. వృద్ధులు, రోగులు, గర్భిణులు, పిల్లలకు సాయంత్రం 4 గంటల 5 నిమిషాలకు మితాహారం తీసుకోవాలన్నారు. గ్రహణ మోక్షానంతరం రాత్రి 12.50 గంటలకు మోక్ష స్నానం చేయాలన్నారు. చంద్ర గ్రహణం సోమవారం నాడు కావడం వలన దీనిని చూడామణి గ్రహణం అని అంటారన్నారు. ఈ గ్రహణంలో చేసే స్నాన దాన జప హోమాల వలన కోటి రెట్లు ఫలితం వస్తుందన్నారు.

పులికొండ రంగనాథుడికి విశేష పూజలు

పత్తికొండటౌన్: మండలంలోని పులికొండ గ్రామంలో వెలసిన పులికొండ రంగనాథస్వామికి శనివారం అశేషభక్త జనం మధ్య విశేష పూజలు జరిగాయి. శ్రావణమాసం రెండో శనివారాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రంతో కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం చైర్మన్ వరదరాజులనాయుడు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న జగన్

● ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి ● జగన్‌పై మండిపడ్డ టీడీపీ నాయకులు



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

పత్తికొండటౌన్: ప్రతిపక్ష నేత జగన్ రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని, ఎన్నికల సంఘం వెంటనే చర్యలు తీసుకోవాలని జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మనోహర్‌చౌదరి డిమాండ్ చేశారు. టీడీపీ కార్యాలయంలో వారు విలేఖర్లతో మాట్లాడారు. రాజకీయ అనుభవం లేని జగన్ ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ ఆరోపణలు చేయడం తగదన్నారు. చంద్రబాబును కాల్చి చంపాలంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై వారు మండిపడ్డారు. రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం ఫ్యాక్షన్ నిజ స్వరూపం బట్టబయలు అయిందన్నారు. విభజనతో ఎన్నో ఆర్థిక కష్టాలు రాష్ట్రానికి ఉన్నప్పటికీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న చంద్రబాబు అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షనేత జగన్ ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు క్షమించబోరన్నారు. యజ్ఞాలు చేస్తే సీఎం పదవి రాదని, జనం ఓట్లతోనే ముఖ్యమంత్రి అవుతారన్న విషయాన్ని జగన్ గ్రహించాలని సూచించారు. కార్యక్రమంలో పత్తికొండ, తుగ్గలి మండల పార్టీ కన్వీనర్లు చెన్నంనాయుడు, తిమ్మయ్యచౌదరి, నాయకులు వెంకటపతి, మాజీ ఎంపీపీ రాజునాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులు, రాంపల్లి సుబోష్, చందోలి రంగప్ప, శ్రీనివాసులుగౌడ్, లక్ష్మణ స్వామి, సింగం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మద్దికెరలో..

జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని జిల్లా తెలుగు యువత సహాయ కార్యదర్శి చంద్రమోహన్, బీసీ సెల్ జిల్లా నాయకుడు గుడిగోపాల్ అన్నారు. శనివారం మద్దికెరలో వారు విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎ వైఎస్ జగన్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, వెంటనే పిచ్చాస్పత్రిలో చేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు హరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతోనే విజయం: మెజిస్ట్రేట్



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న మెజిస్ట్రేట్

పత్తికొండ: ఆత్మవిశ్వాసమే విజయాన్నందిస్తుందని మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పత్తికొండ అభ్యుదయమహిళా కళాశాలలో విద్యార్థినులకు శనివారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ విద్యార్థులకు చట్టాల గురించి వివరించారు.సినిమాల్లో చూపిన విధంగా పోలీసులు ఎలాపడితే అలా కేసులు నమోదు చేసేందుకు అవకాశం ఉండదని, అన్ని కోణాలలో దర్యాప్తు, సాక్షుల ఆధారంగా కేసులు నమోదు చేస్తారని అన్నారు. నిత్యం కరువు కటకాలు ఉండే ఈ ప్రాంతంలో భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని అన్నారు. అయితే చిన్నచిన్న మానసిక ఆందోళనలకు గురై ఆతహత్యలకు పాల్పడుతూ వారికి కడుపు కోత మిగిలిస్తున్నారని, ఏదైన సమస్యను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఐ విక్రమ్‌సింహ, కళాశాల కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ విశ్వనాథ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సోమప్ప, సీనియర్ న్యాయవాది ఫైరాముడులతో పాటు పలువురు న్యాయవాదులు సదస్సులో విద్యార్థినులకు సూచనలను అందించారు.

లోక్‌అదాలత్‌లో ఒక కేసు పరిష్కారం: పత్తికొండ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణంలో శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో న్యాయమూర్తి మహమ్మద్‌అబ్దుల్‌జలీల్ సివిల్ కేసును పరిష్కరించినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు.

'అనాథలకు చేయూతనివ్వాలి'



వృద్ధులకు దుస్తుల పంపిణీ

మద్దికెర: అనాథలకు చేయూతనివ్వాలని ఫ్రెండ్స్‌విద్యానికేతన్ నిర్వాహకులు, పంచాయతీ సభ్యుడు రామాంజనేయులు అన్నారు. రిటైర్డ్ డ్రిల్ మాస్టర్ రాజ్‌గోపాల్‌గౌడ్ 85వ జయంతిని పురస్కరించుకుని శనివారం మద్దికెరలోని వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తల్లిదండ్రులను వదిలేయడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశరు. సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ విద్యానికేతన్ నిర్వాహకులు పెద్దకోట్లరమేష్, గోవింద్, శ్రీనివాసులు, రఘు పాల్గొన్నారు.

'ఛలో విజయవాడను జయప్రదం చేయండి'

పత్తికొండటౌన్: లంబాడీ హక్కుల సమస్యలపై ఈనెల 13న తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలి లంబాడీ హక్కుల పోరాటా సమితి నాయకులు సోమ్లానాయక్, రామచంద్రనాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు. పట్టణంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వం తీరును ఎండగట్టేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని లంబాడీ హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో 13, 14 తేదీల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. లంబాడీల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. హక్కుల సాధనకు లంబాడీలో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. లంబాడీలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో లంబాడీహక్కుల పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లయ్యానాయక్, రాష్ట్ర అధ్యక్షుడు కైలాస్‌నాయక్ పాల్గొంటున్నారని తెలిపారు.

'చైనా వస్తువులను బహిష్కరించండి'

మద్దికెర: చైనా వస్తువులను బహిష్కరించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ, విద్యసాయి కళాశాలల్లో చైనా వస్తువులు ఉపయోగించవద్దు అంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. దీంతో పాటు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా వస్తువులను కొంటే మనపైనే మనం యుద్ధాన్ని ప్రకటించుకున్నట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి చంద్రశేఖర్‌యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు నరసింహులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

విదేశీ వస్తువులు వాడొద్దని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగాగౌడ్, ఆర్ఎస్ఎస్ కార్యకర్త నరసింహులు శనివారం సూచించారు. మండల కేంద్రంలోని ఏఎస్ కళాశాలలో వారు మాట్లాడుతూ విదేశీ వస్తువుల వినియోగం తగ్గించి స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వినోద్, నరేష్, బాబ్జీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'రెవెన్యూ కోర్టుతో సమస్యలు పరిష్కారం'

మద్దికెర: మండలంలో ప్రతి శనివారం రెవెన్యూ కోర్టు ఏర్పాటు చేయడం వల్ల రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ నరసింహులు అన్నారు. మద్దికెర, బురుజుల గ్రామాల్లో శనివారం రెవెన్యూ కోర్టు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు భూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. రెవెన్యూ కోర్టు ప్రతి శనివారం ఆయా గ్రామాల్లో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు రామాంజినేయులు, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

డీఎన్‌టీ హాస్టల్ తనిఖీ

దేవనకొండ: స్థానిక డీఎన్‌టీ హాస్టల్‌ను అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి చలమయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికతో పాటు విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న నోట్ పుస్తకాలు, దుస్తులను సక్రమంగా విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గతంలో తనిఖీకి వచ్చినప్పుడు వాచ్‌మన్, కమాటి విధులకు గైర్హాజరు అయ్యారని, ఇప్పుడు కూడా వారు విధులకు గైర్హాజరయ్యరని తెలిపారు. దంతో విధులకు సక్రమంగా హాజరు కాకపోవడమే వారిపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ ఆనంద్ పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యుడు రావూస్

దేవనకొండ: మండలంలోని తెర్నేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ చికిత్సపై డాక్టర్ రావూస్ పదో తరగతి విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు, అస్వస్థతకు గురైనప్పుడు వారికి చేయవలసిన ప్రథమ చికిత్స గురించి ప్రదర్శన రూపకంగా విద్యార్థులకు వివరించారు. ఈ రోజుల్లో ఎక్కువగా జరుగుతున్న గుండెకు సంబంధించిన సమస్యలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన, చేయవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉచ్చూరప్ప, ఉపాధ్యాయులు రాజశేఖర్, రామన్న, ఎలాంజీల్‌రాణి, ప్రభాకర్, అస్లాంబాషా, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గిడ్డాంజనేయస్వామికి పూజలు



పూజలు చేస్తున్న అర్చకుడు

మద్దికెర: మండల కేంద్రంలోని గిడ్డయ్య వీధిలో వెలసిన గిడ్డాంజనేయస్వామి ఆలయంలో శనంగా వైభవంగా పూజలు నిర్వహించారు. శ్రావణమాసం రెండోవారాన్ని పురస్కరించుకొని గిడ్డాంజనేయ స్వామి వ్యవసాయ పొలంలోని చెట్టుకు వేదపండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం నిండుకడవతో గ్రామానికి చేరుకుని గ్రామపురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది శ్రావణ మాసం రెండోవారంలో గిడ్డాంజనేయస్వామికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
పత్తికొండ
13
కర్నూలు । ఆదివారం 6 ఆగస్టు 2017
పత్తికొండ । దేవనకొండ । మద్దికెర । తుగ్గలి

పులికొండ రంగనాథుడికి విశేష పూజలు

పత్తికొండటౌన్: మండలంలోని పులికొండ గ్రామంలో వెలసిన పులికొండ రంగనాథస్వామికి శనివారం అశేషభక్త జనం మధ్య విశేష పూజలు జరిగాయి. శ్రావణమాసం రెండో శనివారాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రంతో కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం చైర్మన్ వరదరాజులనాయుడు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

రెచ్చగొట్టేలా మాట్లాడుతున్న జగన్

● ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి ● జగన్‌పై మండిపడ్డ టీడీపీ నాయకులు

పత్తికొండటౌన్: ప్రతిపక్ష నేత జగన్ రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని, ఎన్నికల సంఘం వెంటనే చర్యలు తీసుకోవాలని జడ్పీ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మనోహర్‌చౌదరి డిమాండ్ చేశారు. టీడీపీ కార్యాలయంలో వారు విలేఖర్లతో మాట్లాడారు. రాజకీయ అనుభవం లేని జగన్ ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ ఆరోపణలు చేయడం తగదన్నారు. చంద్రబాబును కాల్చి చంపాలంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై వారు మండిపడ్డారు. రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం ఫ్యాక్షన్ నిజ స్వరూపం బట్టబయలు అయిందన్నారు. విభజనతో ఎన్నో ఆర్థిక కష్టాలు రాష్ట్రానికి ఉన్నప్పటికీ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న చంద్రబాబు అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షనేత జగన్ ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు క్షమించబోరన్నారు. యజ్ఞాలు చేస్తే సీఎం పదవి రాదని, జనం ఓట్లతోనే ముఖ్యమంత్రి అవుతారన్న విషయాన్ని జగన్ గ్రహించాలని సూచించారు. కార్యక్రమంలో పత్తికొండ, తుగ్గలి మండల పార్టీ కన్వీనర్లు చెన్నంనాయుడు, తిమ్మయ్యచౌదరి, నాయకులు వెంకటపతి, మాజీ ఎంపీపీ రాజునాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులు, రాంపల్లి సుబోష్, చందోలి రంగప్ప, శ్రీనివాసులుగౌడ్, లక్ష్మణ స్వామి, సింగం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

మద్దికెరలో..

జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని జిల్లా తెలుగు యువత సహాయ కార్యదర్శి చంద్రమోహన్, బీసీ సెల్ జిల్లా నాయకుడు గుడిగోపాల్ అన్నారు. శనివారం మద్దికెరలో వారు విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎ వైఎస్ జగన్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, వెంటనే పిచ్చాస్పత్రిలో చేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు హరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

‘అనాథలకు చేయూతనివ్వాలి’


వృద్ధులకు దుస్తుల పంపిణీ

మద్దికెర: అనాథలకు చేయూతనివ్వాలని ఫ్రెండ్స్‌విద్యానికేతన్ నిర్వాహకులు, పంచాయతీ సభ్యుడు రామాంజనేయులు అన్నారు. రిటైర్డ్ డ్రిల్ మాస్టర్ రాజ్‌గోపాల్‌గౌడ్ 85వ జయంతిని పురస్కరించుకుని శనివారం మద్దికెరలోని వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తల్లిదండ్రులను వదిలేయడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశరు. సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ విద్యానికేతన్ నిర్వాహకులు పెద్దకోట్లరమేష్, గోవింద్, శ్రీనివాసులు, రఘు పాల్గొన్నారు.

‘రెవెన్యూ కోర్టుతో సమస్యలు పరిష్కారం’

మద్దికెర: మండలంలో ప్రతి శనివారం రెవెన్యూ కోర్టు ఏర్పాటు చేయడం వల్ల రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ నరసింహులు అన్నారు. మద్దికెర, బురుజుల గ్రామాల్లో శనివారం రెవెన్యూ కోర్టు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు భూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. రెవెన్యూ కోర్టు ప్రతి శనివారం ఆయా గ్రామాల్లో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు రామాంజినేయులు, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సపై విద్యార్థులకు అవగాహన

దేవనకొండ: మండలంలోని తెర్నేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ చికిత్సపై డాక్టర్ రావూస్ పదో తరగతి విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు, అస్వస్థతకు గురైనప్పుడు వారికి చేయవలసిన ప్రథమ చికిత్స గురించి ప్రదర్శన రూపకంగా విద్యార్థులకు వివరించారు. ఈ రోజుల్లో ఎక్కువగా జరుగుతున్న గుండెకు సంబంధించిన సమస్యలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన, చేయవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉచ్చీరప్ప, ఉపాధ్యాయులు రాజశేఖర్, రామన్న, ఎలాంజీల్‌రాణి, ప్రభాకర్, అస్లాంబాషా, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న వైద్యుడు రావూస్

‘ఛలో విజయవాడను జయప్రదం చేయండి’

పత్తికొండటౌన్: లంబాడీ హక్కుల సమస్యలపై ఈనెల 13న తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలి లంబాడీ హక్కుల పోరాటా సమితి నాయకులు సోమ్లానాయక్, రామచంద్రనాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు. పట్టణంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వం తీరును ఎండగట్టేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని లంబాడీ హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో 13, 14 తేదీల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. లంబాడీల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. హక్కుల సాధనకు లంబాడీలు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. లంబాడీలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో లంబాడీహక్కుల పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లయ్యానాయక్, రాష్ట్ర అధ్యక్షుడు కైలాస్‌నాయక్ పాల్గొంటున్నారని తెలిపారు.

డీఎన్‌టీ హాస్టల్ తనిఖీ

దేవనకొండ: స్థానిక డీఎన్‌టీ హాస్టల్‌ను అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి చలమయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికతో పాటు విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న నోట్ పుస్తకాలు, దుస్తులను సక్రమంగా విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గతంలో తనిఖీకి వచ్చినప్పుడు వాచ్‌మన్, కమాటి విధులకు గైర్హాజరు అయ్యారని, ఇప్పుడు కూడా వారు విధులకు గైర్హాజరయ్యారని తెలిపారు. దంతో విధులకు సక్రమంగా హాజరు కాకపోవడమే వారిపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ ఆనంద్ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతోనే విజయం: మెజిస్ట్రేట్

పత్తికొండ: ఆత్మవిశ్వాసమే విజయాన్నందిస్తుందని మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పత్తికొండ అభ్యుదయమహిళా కళాశాలలో విద్యార్థినులకు శనివారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ విద్యార్థులకు చట్టాల గురించి వివరించారు.సినిమాల్లో చూపిన విధంగా పోలీసులు ఎలాపడితే అలా కేసులు నమోదు చేసేందుకు అవకాశం ఉండదని, అన్ని కోణాలలో దర్యాప్తు, సాక్షుల ఆధారంగా కేసులు నమోదు చేస్తారని అన్నారు. నిత్యం కరువు కటకాలు ఉండే ఈ ప్రాంతంలో భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని అన్నారు. అయితే చిన్నచిన్న మానసిక ఆందోళనలకు గురై ఆతహత్యలకు పాల్పడుతూ వారికి కడుపుకోత మిగిలిస్తున్నారని, ఏదైన సమస్యను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఐ విక్రమ్‌సింహ, కళాశాల కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ విశ్వనాథ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సోమప్ప, సీనియర్ న్యాయవాది మైరాముడులతో పాటు పలువురు న్యాయవాదులు సదస్సులో విద్యార్థినులకు సూచనలను అందించారు.



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్

లోక్‌అదాలత్‌లో ఒక కేసు పరిష్కారం: పత్తికొండ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణంలో శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో న్యాయమూర్తి మహమ్మద్‌అబ్దుల్‌జలీల్ సివిల్ కేసును పరిష్కరించినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు.

‘చైనా వస్తువులను బహిష్కరించండి’

మద్దికెర: చైనా వస్తువులను బహిష్కరించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ, విద్యసాయి కళాశాలల్లో చైనా వస్తువులు ఉపయోగించవద్దు అంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. దీంతో పాటు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా వస్తువులను కొంటే మనపైనే మనం యుద్ధాన్ని ప్రకటించుకున్నట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి చంద్రశేఖర్‌యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు నరసింహులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

విదేశీ వస్తువులు వాడొద్దని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగాగౌడ్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త నరసింహులు శనివారం సూచించారు. మండల కేంద్రంలోని ఏఎస్ కళాశాలలో వారు మాట్లాడుతూ విదేశీ వస్తువుల వినియోగం తగ్గించి స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వినోద్, నరేష్, బాబ్జీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గిడ్డాంజనేయస్వామికి పూజలు

మద్దికెర: మండల కేంద్రంలోని గిడ్డయ్య వీధిలో వెలసిన గిడ్డాంజనేయస్వామి ఆలయంలో శనంగా వైభవంగా పూజలు నిర్వహించారు. శ్రావణమాసం రెండోవారాన్ని పురస్కరించుకొని గిడ్డాంజనేయ స్వామి వ్యవసాయ పొలంలోని చెట్టుకు వేదపండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం నిండుకడవతో గ్రామానికి చేరుకుని గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది శ్రావణ మాసం రెండోవారంలో గిడ్డాంజనేయస్వామికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు.


పూజలు చేస్తున్న అర్చకుడు

'పశువులకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

ఎమ్మిగనూరు రూరల్: రైతులు పశువులకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి ఆచారి పేర్కొన్నారు. శనివారం మహాత్మాగాంధీ ఎనిమల్ వెల్ఫేర్‌ట్రస్టు ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వర్షాకాలంలో పశువులకు సోకే వ్యాధులపై అగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మంజుల, వెల్ఫేర్ సభ్యులు సురేష్‌బాబు, నాగరాజు లు పాల్గొన్నారు.

ప్రయాణికులకు షెల్టర్ ఏదీ..?

● గోనెగండ్లలో శిథిలావస్థకు చేరిన షెల్టర్
● ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

గోనెగండ్ల: స్థానిక ఆర్టీసి బస్ షెల్టర్ శిథిలావస్థకు చేరి అసౌకర్యాలకు నిలయంగా మారింది. నిర్మించిన అనంతరం పట్టించుకోక పోవటంతో ఇలా తయారైనట్లు ప్రయాణికులు, స్థానికులు తెలుపుతున్నారు. ప్రాంగణంలో ప్రయాణికులు కూర్చునేందుకు సౌకర్యాలు లేకపోవడంతో దుకాణాలను చెట్లను ఆశ్రయిస్తున్నారు. మండల ప్రజలు ఆర్టీసి అధికారులకు తెలిపినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాంగణంలో తాగేందుకు నీరుకూడా లేకపోవడంతో హోటళ్లను ఆశ్రయిస్తున్నారు. ఎమ్మిగనూరు, కర్నూలు, బళ్లారి, ఆదోని, హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికులకు ఇది ప్రధాన రహదారి. దాదాపు 15 గ్రామాల ప్రజలు ఇక్కడి నుంచే ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. ఎండాకాలం, వర్షాకాలంలో


శిథిలావస్థకు చేరిన బస్సు షెల్టర్

ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికావలసి వస్తోంది. రాత్రివేళల్లో ప్రయాణికుల అవస్థలు వర్ణణాతీతం.

స్థలం లభించక నిధులు వెనక్కి..

బస్ షెల్టర్ నిర్మాణానికి ఆర్టీసీ అధికారులు నిధులు మంజూరు చేసినా, స్థలం లభించక నిధులు వెనక్కివెళ్లిపోయాయి. ప్రస్తుతం బస్సు షెల్టర్ పూర్తిగా మోటారు సైకిళ్ల స్టాండ్‌గా మారిపోయి అపరిశుభ్రంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన బస్సు షెల్టర్‌ను నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చాపకింద నీరులా మానవ అక్రమ రవాణ

ఎమ్మిగనూరు: నేటి సమాజంలో మానవ అక్రమ రవాణా చాపకింద నీరులా విస్తరిస్తోందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జిల్లా సభ్యుడు వెంకట రమణయ్య తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవ అక్రమ రవాణ నిషేద చట్టం 1956పై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ లూర్దయ్య, ఈగల శ్రీనివాసులు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

జీడీపీ సంద్శన

గోనెగండ్ల: మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్టు(జీడీపీ)ను జిల్లా బీజెపీ నాయకులు శనివారం సందర్శించారు. ప్రాజెక్టులో ప్రస్తుతం ఎన్ని క్యూసెక్కుల నీరు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. హరీష్‌బాబు, రమేష్ బాబు, మల్లేష్, సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జీడీపీ కింద ప్రతి ఏడాది రబీ సీజన్‌లో ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతుంది, రెండు సంవత్సరాల రబీ సీజన్‌లో సాగునీరందిందా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురియకపోవడం, కోడుమూరు, కర్నూలు, బండగట్టు, డోన్, కిష్టిగిరి తాగునీటి పథకాలకు గాజులదిన్నె ప్రాజెక్టు నీటిని అందించడంతో ప్రాజెక్టులో నీరు మొత్తం ఖాళీ అయ్యిందని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. ప్రాజెక్టుకు హంద్రీనీవా నుండి నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతులతో పాటు తాగునీటి పథకాలకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భీమనాయుడు, విస్తారక్ ప్రధాన కార్యదర్శి శివనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులు ఆర్థిక స్వావలంభన దిశగా పయనించాలి

ఎమ్మిగనూరు: దళితులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు డిక్కి దేశవ్యాప్తంగా కృషి చేస్తోందని దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ జిల్లా కో ఆర్డినేటర్ రాజా మహేంద్రనాథ్ అన్నారు. శనివారం పట్టణంలోని రాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో డిక్కి సీనియర్ మెంబర్ మల్లేష్ ఆధ్వర్యంలో దళిత వ్యాపారవేత్తల అవగాహన సదస్సు నిర్వహించారు. రాజామహేంద్రనాథ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో పలు పారిశ్రామిక కమిటీల్లో డిక్కి సభ్యులుగా ఉన్నారన్నారు. ఎప్పటికప్పుడు ఎస్సీ, ఎస్టీల్లో వ్యాపార ధృక్పథంను పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదికలు ఇస్తున్నామన్నార. సభ్యులు దిలీప్‌కుమార్, సునీల్‌కుమార్, అడ్వకేట్ చార్లెస్, దళితు వ్యాపారులు పాల్గొన్నారు.

అల్వాలకు ట్యాంకర్లతో నీటి సరఫరా


ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

గోనెగండ్ల: మండలంలోని అల్వాల గ్రామంలో రెండు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చడంతో సర్పంచ్, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నారు. సర్పంచ్ మార్తమ్మ, కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్ఎస్ ట్యాంకులో నీళ్లు పూర్తిగా అడుగంటిపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమైందన్నారు. రోజుకు పది నుంచి 12ట్యాంకర్ల ద్వారా గ్రామానికి నీటి సరఫరా అందజేస్తున్నామన్నారు. అల్వాల ఎస్ఎస్ ట్యాంకు నుండి అల్వాల, చిన్నమర్రివీడు, పెద్దమర్రివీడు, గుల్లమరుసు, దైవందిన్నె, ఏనుగుబాల, పెసలదిన్నె, పొనకలదిన్నె గ్రామాలతో పాటు మరో రెండు గ్రామాలకు ఈ నీటిని సరఫరా చేయాల్సి ఉందన్నారు.

ఆర్థిక సాయం

ఎమ్మిగనూరు: పట్టణంలోని లక్ష్మీపేటలో ఉప్పర వీరేష్ శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఉప్పర సగర ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పర అంజినేయులు శనివారం మృతుని గృహానికి వెళ్లి వీరేష్ మృతదేహానికి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 2వేల నగదు అందజేశారు. భగీరథ కమిటీ అధ్యక్షుడు నాగేశ్వరావు, రంగారెడ్డి, లక్ష్మన్న, ఈరన్న, బండల వెంకటేశ్ పాల్గొన్నారు.

వానలు కురవాలి దేవుడా..

● ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరంలో పూజలు

ఎమ్మిగనూరు రూరల్ / ఎమ్మిగనూరు టౌన్/ గోనెగండ్ల/నందవరం: ఎమ్మిగనూరు మండల పరిధిలోని సిరాలదొడ్డి గ్రామంలో వర్షం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు యువకులు దేవతామూర్తులతో పాటు బొడ్రాయికి 101 బిందెలతో జలాభిషేకాన్ని నిర్వహించారు. గోనెగండ్ల మండలంలోని అయ్యకొండ గ్రామానికి కాలినడకతో వెళ్లి అక్కడి జలాన్ని గ్రామానికి తీసుకువచ్చి గ్రామంలోని దేవతామూర్తులకు అభిషేకం నిర్వహించారు.

ఎమ్మిగనూరు టౌన్..

మండల పరిధిలోని బోడబండ గ్రామంలో వర్షం కోసం యువకులు పాదయాత్ర చేశారు. వానలు కురియాలి.. వానదేవుడా అంటూ గ్రామం నుంచి తుంగభద్ర జలాలను తెచ్చారు. ఆంజనేయస్వామి, ఈశ్వర, చెన్నకేశవ స్వామి, మారెమ్మ అవ్వ, సుంకలమ్మ అవ్వ దేవతామూర్తులను నది జలాలతో అభిషేకించారు. లక్ష్మన్న అనే వ్యక్తి బొడ్రాయికి


పాదయాత్రగా నదీ జలాలను తీసుకొస్తున్న యువకులు

చెందిన 101 బిందెలతో జలాభిషేకం చేశారు.

గోనెగండ్ల.

మండలంలోని అల్వాల గ్రామంలో వర్షం కోసం చెన్నకేశవస్వామి దేవాలయంలో ఏడు రోజుల పాటు భక్తులు ఉపవాస దీక్షలు స్వీకరించి వర్షం కోసం సప్త భజనలు చేపట్టారు. శనివారం ఏడు రోజులు పూర్తి కావడంతో చెన్నకేశవస్వామి దేవాలయంలో స్వామిని ప్రత్యేక పూలతో ఆలంకరించి ఆకు పూజ, మహా మంగళహారతి చేశారు. .

నందవరంలో..

ముగతి గ్రామంలో వర్షం కోసం గ్రామస్తులు తుంగభద్ర నదికి భక్తులు పాదయాత్రతతో బయలేర్ది మరుసటి రోజు గ్రామానికి చేరుకోని గ్రామంలోని ఈశ్వరస్వామి, అంజనేయ, అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి నది జలాలతో జలాభిషేకం చేశారు. అనంతరం ఈశ్వరస్వామి దేవాయలంలో మహా రుద్రాభిషేకం చేపట్టారు. గ్రామ బొడ్రాయికి 101నీటి బందెలతో .జలాభిషేకం చేపట్టి పూజలు నిర్వహించారు.

సహాయ చర్యలు చేపట్టాలి: సీపీఎం



మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు ఓబులు

ఎమ్మిగనూరు: తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాయలసీమలో ఎన్నడూ లేని విధంగా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, సహాయ చర్యలు చేపట్టాలని సీపీఎం రాయలసీమ సబ్ కమిటీ కన్వీనర్ ఓబులు డిమాండ్ చేశారు. శనివారం గోనెగండ్ల మండలంలోని ఆగ్రహారం, బైలుప్పల గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. అనంతరం సీపీఎం కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ వర్షాలు లేక బోర్లలో 20 మీటర్ల భూగర్భజలాలు తగ్గిపోయాయని తెలిపారు. ఆగ్రహారం గ్రామంలో 2,500ల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారని, వర్షం లేకపోవడంతో పంట ఎండిపోతుం దన్నారు. అధికారులు, ప్రజాప్రతినిథులు గ్రామాల వైపు తొంగి చూడటం లేదని విమర్శించారు. ప్రభుత్వానికి అమరావతి తప్ప మరేమీ కనిపించడం లేదన్నారు. నంద్యాల ఎన్నికల్లో గెలుపుపై ఉన్న శ్రద్ధ కరువు రైతులను అదుకోవడంలో లేదన్నారు. లక్ష్మినరసయ్య, దేవపుత్ర, నరసింహులు, అంబేద్కర్, సురేష్ పాల్గొన్నారు.

బనవాసికి పదోస్థానం: సీఈవో

ఎమ్మిగనూరు రూరల్: బనవాసి ఘనీవృత వీర్య ఆబోతు కేంద్రం దేశంలోనే పదోస్థానంలో ఉందని సీఈఓ తెలిపారు. శనివారం ఆయన కేంద్రాన్ని పరిశీలించారు. పశువులను, వాటికి పెట్టే దాన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ఎక్కడాలేని విధంగా ఈ కేంద్రంలోని ఆబోతుల వీర్యానికి ఎక్కువ డిమాండ్ ఉందని, అమూల్య సంస్థ వారు బనవాసి ఆబోతుల వీర్యాన్ని తీసుకునేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఆబోతుల వీర్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, అసిస్టెంట్ డైరెక్టర్ రంగయ్య, ఇన్‌చార్జి డీవో ప్రమీళా రాణి ఉన్నారు.


సీఈవో కొండలరావు

'కళాశాలలపై కేసు నమోదు చేయాలి'


వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను స్వాహా చేసిన ప్రైవేట్ కళాశాలలపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్‌యాదవ్, ఉసేని డిమాండ్ చేశారు. శనివారం డీటీ లక్ష్మన్‌దాస్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇవ్వకుండా ధ్రువీకరణపత్రాలు తీసుకోని స్వాహా చేశారని ఆరోపించారు. భాస్కర్, మనోజ్‌నాయుడు, సోము పాల్గొన్నారు.

'రవీంద్రభారతిలో రక్షాబంధన్'

ఎమ్మిగనూరు టౌన్: రవీంద్రభారతిలో శనివారం రక్షాబంధన్ జరుపుకున్నారు. విద్యార్థినులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జోనల్ ఇన్‌చార్జ్ పవన్, ప్రిన్సిపాల్ అల్తాఫ్ పాల్గొన్నారు.


రాఖీ కడుతున్న విద్యార్థినులు

'పశువులకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

ఎమ్మిగనూరు రూరల్: రైతులు పశువులకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి ఆచారి పేర్కొన్నారు. శనివారం మహాత్మాగాంధీ ఎనిమల్ వెల్ఫేర్‌ట్రస్టు ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వర్షాకాలంలో పశువులకు సోకే వ్యాధులపై అగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మంజుల, వెల్ఫేర్ సభ్యులు సురేష్‌బాబు, నాగరాజు లు పాల్గొన్నారు.

ప్రయాణికులకు షెల్టర్ ఏదీ..?

- గోనెగండ్లలో శిథిలావస్థకు చేరిన షెల్టర్
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

గోనెగండ్ల: స్థానిక ఆర్టీసి బస్ షెల్టర్ శిథిలావస్థకు చేరి అసౌకర్యాలకు నిలయంగా మారింది. నిర్మించిన అనంతరం పట్టించుకోక పోవటంతో ఇలా తయారైనట్లు ప్రయాణికులు, స్థానికులు తెలుపుతున్నారు. ప్రాంగణంలో ప్రయాణికులు కూర్చునేందుకు సౌకర్యాలు లేకపోవడంతో దుకాణాలను చెట్లను ఆశ్రయిస్తున్నారు. మండల ప్రజలు ఆర్టీసి అధికారులకు తెలిపినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాంగణంలో తాగేందుకు నీరుకూడా లేకపోవడంతో హోటళ్లను ఆశ్రయిస్తున్నారు. ఎమ్మిగనూరు, కర్నూలు, బళ్లారి, ఆదోని, హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికులకు ఇది ప్రధాన రహదారి. దాదాపు 15 గ్రామాల ప్రజలు ఇక్కడి నుంచే ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. ఎండాకాలం, వర్షాకాలంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికావలసి వస్తోంది. రాత్రివేళల్లో ప్రయాణికుల అవస్థలు వర్ణణాతీతం.


శిథిలావస్థకు చేరిన బస్సు షెల్టర్

స్థలం లభించక నిధులు వెనక్కి..

బస్ షెల్టర్ నిర్మాణానికి ఆర్టీసీ అధికారులు నిధులు మంజూరు చేసినా, స్థలం లభించక నిధులు వెనక్కివెళ్లిపోయాయి. ప్రస్తుతం బస్సు షెల్టర్ పూర్తిగా మోటారు సైకిళ్ల స్టాండ్‌గా మారిపోయి అపరిశుభ్రంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన బస్సు షెల్టర్‌ను నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చాపకింద నీరులా మానవ అక్రమ రవాణ

ఎమ్మిగనూరు: నేటి సమాజంలో మానవ అక్రమ రవాణా చాపకింద నీరులా విస్తరిస్తోందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జిల్లా సభ్యుడు వెంకట రమణయ్య తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవ అక్రమ రవాణ నిషేద చట్టం 1956పై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ లూర్దయ్య, ఈగల శ్రీనివాసులు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

జీడీపీ సంద్శన

గోనెగండ్ల: మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్టు(జీడీపీ)ను జిల్లా బీజెపీ నాయకులు శనివారం సందర్శించారు. ప్రాజెక్టులో ప్రస్తుతం ఎన్ని క్యూసెక్కుల నీరు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. హారీష్‌బాబు, రమేష్ బాబు, మల్లేష్, సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జీడీపీ కింద ప్రతి ఏడాది రబీ సీజన్‌లో ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతుంది, రెండు సంవత్సరాల రబీ సీజన్‌లో సాగునీరందిందా.. లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురియకపోవడం, కోడుమూరు, కర్నూలు, బండగట్టు, డోన్, కిష్టిగిరి తాగునీటి పథకాలకు గాజులదిన్నె ప్రాజెక్టు నీటిని అందించడంతో ప్రాజెక్టులో నీరు మొత్తం ఖాళీ అయ్యిందని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. ప్రాజెక్టుకు హంద్రీనీవా నుండి నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతులతో పాటు తాగునీటి పథకాలకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భీమనాయుడు, విస్తారక్ ప్రధాన కార్యదర్శి శివనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులు ఆర్థిక స్వావలంభన దిశగా పయనించాలి

ఎమ్మిగనూరు: దళితులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు డిక్కి దేశవ్యాప్తంగా కృషి చేస్తోందని దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ జిల్లా కో ఆర్డినేటర్ రాజా మహేంద్రనాథ్ అన్నారు. శనివారం పట్టణంలోని రాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో డిక్కి సినీయర్ మెంబర్ మల్లేష్ ఆధ్వర్యంలో దళిత వ్యాపారవేత్తల అవగాహన సదస్సు నిర్వహించారు. రాజామహేంద్రనాథ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో పలు పారిశ్రామిక కమిటీల్లో డిక్కి సభ్యులుగా ఉన్నారన్నారు. ఎప్పటికప్పుడు ఎస్సీ, ఎస్టీల్లో వ్యాపార ధృక్పథంను పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదికలు ఇస్తున్నామన్నార. సభ్యులు దిలీప్‌కుమార్, సునీల్‌కుమార్, అడ్వకేట్ చార్లెస్, దళితు వ్యాపారులు పాల్గొన్నారు.

అల్వాలకు ట్యాంకర్లతో నీటి సరఫరా


ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

గోనెగండ్ల: మండలంలోని అల్వాల గ్రామంలో రెండు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చడంతో సర్పంచ్, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నారు. సర్పంచ్ మార్తమ్మ, కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్ఎస్ ట్యాంకులో నీళ్లు పూర్తిగా అడుగంటిపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమైందన్నారు. రోజుకు పది నుంచి 12ట్యాంకర్ల ద్వారా గ్రామానికి నీటి సరఫరా అందజేస్తున్నామన్నారు. అల్వాల ఎస్ఎస్ ట్యాంకు నుండి అల్వాల, చిన్నమర్రివీడు, పెద్దమర్రివీడు, గుల్లమరుసు, దైవందిన్నె, ఏనుగుబాల, పెసలదిన్నె, పొనకలదిన్నె గ్రామాలతో పాటు మరో రెండు గ్రామాలకు ఈ నీటిని సరఫరా చేయాల్సి ఉందన్నారు.

ఆర్థిక సాయం

ఎమ్మిగనూరు: పట్టణంలోని లక్ష్మీపేటలో ఉప్పర వీరేష్ శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఉప్పర సగర ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పర అంజినేయులు శనివారం మృతుని గృహానికి వెళ్లి వీరేష్ మృతదేహానికి నివాళులర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 2వేల నగదు అందజేశారు. భగీరథ కమిటీ అధ్యక్షుడు నాగేశ్వరావు, రంగారెడ్డి, లక్ష్మన్న, ఈరన్న, బండల వెంకటేశ్ పాల్గొన్నారు.

వానలు కురవాలి దేవుడా..

- ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరంలో పూజలు

ఎమ్మిగనూరు రూరల్ / ఎమ్మిగనూరు టౌన్/ గోనెగండ్ల/నందవరం: ఎమ్మిగనూరు మండల పరిధిలోని సిరాలదొడ్డి గ్రామంలో వర్షం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు యువకులు దేవతామూర్తులతో పాటు బొడ్రాయికి 101 బిందెలతో జలాభిషేకాన్ని నిర్వహించారు. గోనెగండ్ల మండలంలోని అయ్యకొండ గ్రామానికి కాలినడకతో వెళ్లి అక్కడి జలాన్ని గ్రామానికి తీసుకువచ్చి గ్రామంలోని దేవతామూర్తులకు అభిషేకం నిర్వహించారు.

ఎమ్మిగనూరు టౌన్..

మండల పరిధిలోని బోడబండ గ్రామంలో వర్షం కోసం యువకులు పాదయాత్ర చేశారు. వానలు కురియాలి.. వానదేవుడా అంటూ గ్రామం నుంచి తుంగభద్ర జలాలను తెచ్చారు. ఆంజనేయస్వామి, ఈశ్వర, చెన్నకేశవ స్వామి, మారెమ్మ అవ్వ, సుంకలమ్మ అవ్వ దేవతామూర్తులను నది జలాలతో అభిషేకించారు. లక్ష్మన్న అనే వ్యక్తి బొడ్రాయికి చెందిన 101 బిందెలతో జలాభిషేకం చేశారు.


పాదయాత్రగా నదీ జలాలను తీసుకొస్తున్న యువకులు

గోనెగండ్ల.

మండలంలోని అల్వాల గ్రామంలో వర్షం కోసం చెన్నకేశవస్వామి దేవాలయంలో ఏడు రోజుల పాటు భక్తులు ఉపవాస దీక్షలు స్వీకరించి వర్షం కోసం సప్త భజనలు చేపట్టారు. శనివారం ఏడు రోజులు పూర్తికావడంతో చెన్నకేశవస్వామి దేవాలయంలో స్వామిని ప్రత్యేక పూలతో ఆలంకరించి ఆకు పూజ, మహా మంగళహారతి చేశారు. .

నందవరంలో..

ముగతి గ్రామంలో వర్షం కోసం గ్రామస్తులు తుంగభద్ర నదికి భక్తులు పాదయాత్రతతో బయలేర్ది మరుసటి రోజు గ్రామానికి చేరుకొని గ్రామంలోని ఈశ్వరస్వామి, అంజనేయ, అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి నది జలాలతో జలాభిషేకం చేశారు. అనంతరం ఈశ్వరస్వామి దేవాయలంలో మహా రుద్రాభిషేకం చేపట్టారు. గ్రామ బొడ్రాయికి 101నీటి బందెలతో .జలాభిషేకం చేపట్టి పూజలు నిర్వహించారు.

సహాయ చర్యలు చేపట్టాలి: సీపీఎం



మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు ఓబులు

ఎమ్మిగనూరు: తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాయలసీమలో ఎన్నడూ లేని విధంగా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, సహాయ చర్యలు చేపట్టాలని సీపీఎం రాయలసీమ సబ్ కమిటీ కన్వీనర్ ఓబులు డిమాండ్ చేశారు. శనివారం గోనెగండ్ల మండలంలోని ఆగ్రహారం, బైలుప్పల గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు. అనంతరం సీపీఎం కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ వర్షాలు లేక బోర్లలో 20 మీటర్ల భూగర్భజలాలు తగ్గిపోయాయని తెలిపారు. ఆగ్రహారం గ్రామంలో 2,500ల ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారని, వర్షం లేకపోవడంతో పంట ఎండిపోతుం దన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల వైపు తొంగి చూడటం లేదని విమర్శించారు. ప్రభుత్వానికి అమరావతి తప్ప మరేమీ కనిపించడం లేదన్నారు. నంద్యాల ఎన్నికల్లో గెలుపుపై ఉన్న శ్రద్ధ కరువు రైతులను అదుకోవడంలో లేదన్నారు. లక్ష్మినరసయ్య, దేవపుత్ర, నరసింహులు, అంబేద్కర్, సురేష్ పాల్గొన్నారు.

బనవాసికి పదోస్థానం: సీఈవో

ఎమ్మిగనూరు రూరల్: బనవాసి ఘనీవృత వీర్య ఆబోతు కేంద్రం దేశంలోనే పదోస్థానంలో ఉందని సీఈఓ తెలిపారు. శనివారం ఆయన కేంద్రాన్ని పరిశీలించారు. పశువులను, వాటికి పెట్టే దాన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ ఎక్కడాలేని విధంగా ఈ కేంద్రంలోని ఆబోతుల వీర్యానికి ఎక్కువ డిమాండ్ ఉందని, అమూల్య సంస్థ వారు బనవాసి ఆబోతుల వీర్యాన్ని తీసుకునేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఆబోతుల వీర్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, అసిస్టెంట్ డైరెక్టర్ రంగయ్య, ఇన్‌చార్జి డీవో ప్రమీళా రాణి ఉన్నారు.


సీఈవో కొండలరావు

'కళాశాలలపై కేసు నమోదు చేయాలి'


వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను స్వాహా చేసిన ప్రైవేట్ కళాశాలలపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్‌యాదవ్, ఉసేని డిమాండ్ చేశారు. శనివారం డీటీ లక్ష్మన్‌దాస్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇవ్వకుండా ధ్రువీకరణపత్రాలు తీసుకోని స్వాహా చేశారని ఆరోపించారు. భాస్కర్, మనోజ్‌నాయుడు, సోము పాల్గొన్నారు.

'రవీంద్రభారతిలో రక్షాబంధన్'

ఎమ్మిగనూరు టౌన్: రవీంద్రభారతిలో శనివారం రక్షాబంధన్ జరుపుకున్నారు. విద్యార్థినులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జోనల్ ఇన్‌చార్జీ పవన్, ప్రిన్సిపాల్ అల్తాఫ్ పాల్గొన్నారు.


రాఖీ కడుతున్న విద్యార్థినులు